అవతారిక:—"పుగళు నల్లొరువన్" అను తిరువాయిమొళిలో నాళ్వార్లు భగవంతు ననుభవించి అందువలన గలిగిన సామ్య ప్రకటనము చే గర్వించిరి. "మొయ్మ్మాంబూంబొళిల్" అను తిరువాయ్మొళిలో భగవదనుభవ విహీనులను నిందించి తదనుభవము గలవారిని శ్లాఘించిరి. "మున్నీర్ ఞాలమ్" అను దానియందుపశ్రికృతిసంబంధమును మితిరివిషయ ప్రావణ్యము ననుసంధించి వీరు పొందిన శోకము కొందరి బుద్ధుల కవిషయమై యున్నది. ఈ తిరువాయిమొళియందు భగవదనుభవముచే సంతసిల్లిన వీరి హర్షాతిశయము కొందరికి గోచర మగుచున్నది. వీరు భగవదనుభవము నొందుచున్నారు - మనముకూడ భగవంతుని యందు భక్తి గలవార మైయున్నాముగదా - వీరి కిట్లుండుట యేమి - మనకు వీరివలె నుండకపోవుటయేమి ? కంటితో జూచినయెడల బట్టుకొనునేమో యని భయపడదగినవియు, శాస్త్రములచే నిషేధింపబడినవియు, దుర్లభములైనవియు లభించినను స్థైర్యము లేనివియు, దేహా

విగమ్మానంతరము నరక ప్రదములైనవియు నసహ్యాస్వాదకములైనవియు నగు నితర విషయముల లాభాలాభములవలన గలుగు హర్షశోకములచే మన కార్యార్థసిద్ధి లభించలేదు - వీతరాగులు సాత్త్వికాగ్రేసరులును నగు యీ యాళ్వార్లకు శాస్త్రనిషిద్ధమయిన హర్షశోకము లెట్లు సంభవించినవి ? వీరి హర్షశోకములు శాస్త్రముచే నిషేధింపబడినవి గావు - సమస్త కళ్యాణ గుణాత్మకుడగు సర్వేశ్వరు ననుభవించుట వలన గలిగిన ప్రీతిచే వీరి హర్షము ఇట్లు ప్రాప్తవిషయమైన సర్వేశ్వరుని చిరకాలము పొందక యితర విషయ ప్రావణ్యము గలిగి చెడిపోతినను చింతచే శోకము. కామముమంచిదికాదని శాస్త్రముచే నిషేధింపబడియున్నను "శ్రోతవ్యో మంతవ్యో నిదిధ్యాసితవ్యః" ఇత్యాది శ్రుతులచే భగవద్విషయక కామము విధింప బడుచున్నది. ముక్తులుకూడ భగవదనుభవముచే "అహమన్న మహమన్న మహమన్నమ్" అనిగర్వించెదరు "సర్వసంశయ నిర్ముక్తో నారద స్సర్వధర్మవిత్" అని చెప్పబడిన నారదాదులు సైతము భగవత్సన్నిధికి గానా నాట పాటలాలంభింతురు. విరక్తాగ్రేసరుడైన తిరువడికూడ నమ్మవారిని జూచినపుడు గలిగిన యానందముచే వానరవృద్ధులను జూచి మీరు మధువనమును పాడుచేసి భుజింపుడు" "అహమావారయిష్యామి యుష్మాకం పరిపంథినః" (మిమ్ముల నడ్డినవారిని నేను దండింతును.) అని మధువన పాలకులైన దధిముఖాదులను మీదగ్గరికి రానియ్యనని పలికెను. అంత దధిముఖాదులు సుగ్రీవునికడకు బోయి సీతను వెదుకబోయిన వారు లందరు గూడి నీతోటను పాడుచేసి నారని చెప్పగా "నైషా సుకృతకృత్యానాం మీదృశ స్స్యాద్వ్యతిక్రమః" (పిరాట్టిని చూడని వా రిట్టిపని చేయరు) అని సుగ్రీవు డమితానందమును పొంది తనతోకను ఋశ్యమూకపర్వతమువరకు పెంచెను. "ఊళ్ళెల్లాందాగ్గ గముపరాయ్। అముదిలు మా త్తవినియనాయ్। ఎనక్కే తన్నై త్తందకణ్ణన మెన్నముదన్" అన్నట్లు తామే భోజ్యముగా నీ యమృతమును పానముచేసిన వీరికి హర్షము కలుగుచున్నదని చెప్పనేల ?

మొదటినుండి భగవద్విషయమందు జ్ఞానము లేనివారిని, జ్ఞానమున్నను అన్యపరులై యుండువారిని, శిష్టాభిమానము గలవారై అనుష్ఠాన సమయములయందు స్వామి తిరునాళ్ల సేవింపగూడ దనువారిని, తా మాస్తికులమని యభిమానము గలవారై యుండి యా యాస్తిక్యమును పైగా వినియోగపర్చువారిని, రజస్తమోగుణములకనురూపమైన క్షుద్రఫలములను గోరువారిని, అట్టి ఫలమ్ముల కొఱకు తామస దేవతల నాశ్రయించువారిని పేర్కొని వారికి సకల యోగ్యతలున్నను భగవద్గుణానుసంధాన

ముచే శరీరమందు పులకలు, ఆనందాశ్రువులు మొదలగు వికారములు లేకున్నను వారవస్తువులని నిందించి జన్మస్మృతి జ్ఞానములు లేనివారని ధిగిచ్చి దానుభవ పరులై వికృతులగు వారికి నేను దాసుడనని శ్లాఘించి ప్రీతులగుచున్నారు. "అమరర్ తొழప్పడువార్కు" అనునది ఉయిర్ప్పాట్టు.

1. మొయ్మ్మామ్పూంబొழிల్.

శ్లో॥ నీరంధ్రామ్రవణాప్రతాచ్ఛ సరసీ కుంభీ సమాస్కందన
త్రస్యత్కుంభి విపద్విమోచన పటుం నీలాంబుదాభం హరిమ్।
భక్త్యుద్రేకవశాత్ప్రకీర్త్య సుచిరం గాయంతి ఉన్మత్తగ్రహా
నర్తిత్వోత్థాయ ససంభ్రమం భువి న యే నృత్యంతి తైః కిం ఫలమ్॥

మ. రమణీయక్షితిజాత జాత విహితా ♦ రణ్యస్థలాంతః పత
ద్విమలాంభస్సరసీచర స్మకర సం ♦ భీత ద్విపేంద్రావన
క్షము నవజలదాభు గృష్ణుని నవి ♦ శ్రాంతంబుగా బాడుచున్
క్షమపై దొర్లుచు నాడుచుండని జనుల్ ♦ జన్మింపనేల క్షితిన్.

2. తణ్కాడల్వట్టత్తుళ్ళాన్.

శ్లో॥ అంభోరాశి పరీత విశ్వజగతీ భూస్పృక్ స్వముజ్ఞాసన
క్రోర్వ్యాత్మంభరి సాంయుగీన దితిజ వ్రాతాబ్జినీ కుంజరమ్।
శ్రీశం గీతిభి రుత్కటాభి రనిశం సంకీర్తయంతో న యే
హర్షావేశతయా భజంతి వృజిన క్లిష్టాం జనిం యాంతి తే॥

చ. జలధిపరీత ధాత్రియయి ♦ సాధుజనంబుల నెల్లభంగులన్
చలమున హింసచేసెడు స్వ ♦ శరీరుల దానవుల న్వధించు శ్రీ
నిలయునిపైని గీర్తనల ♦ నేర్పున బాడుచు నాడుచుం గుతూ
హలమును బొందలేని కుజ ♦ నావళి జన్మము దేలొకో భువిన్.

3. మలైయ్యైయెడుత్తు,

శ్లో॥ శైలం క్షిప్ర ముదస్య యేన మత్కుచీ సంపీడితో గోగణా
స్త్రాత స్తస్య హితైషిణో యదుపతే ర్నామాని సంకీర్త్య యో।

నృత్యంతో ఽన్యగుణాంస్తువంతిసచ తేమ్యాధాః కృతాంతస్యతాం
కాలీచీ మధిశయ్యా ఘోరనరకే పచ్యంతి పవానిశమ్॥

ఉ. శైలము నెత్తి వాసవుని ♦ చండశిలామయ వృష్టినుండి గో
పాలకి గోగణంబుల గృ ♦ పన్వడి గాచిన కృష్ణు నెప్డు వా
చాలత భక్తినిఘ్నులయి ♦ సన్నుతిసేయుచు శీర్షమిద్ధరన్
సోలగ నాడకుండు మను ♦ జుల్ నరకంబున దుఃఖభాజనుల్.

4. వ ప్బ వి ల కో ద్దై సా రు ట్టా.

శ్లో॥ సౌగంధ్యోత్కట మాలభారి కబరీ సంశోభితాయాః కృతే
దుర్దాంతోగ్రమహోక్షసందమయితుర్గోపాధరోష్ఠద్యుతేః
శ్రీరంగాంకతే గుణానువర్ణన రతాన వృత్యాప్రినుం యే నరీ
నృత్యంతే కిముసాధితం భవతి తైర్వ్యర్థ్యై సతాంజన్మనా॥

చ. సురభిళసూన మాల్యపరి ♦ శోభిత నీళంవరించ గోరి శా
క్వరముల దీక్ష్ణశృంగమ్ముల ♦ భగ్నముసేసినవాడు మాధవుం
డరుణ రదచ్ఛదంపు నగు ♦ నబ్జదళాక్షుని కీర్తి బాడుచున్
సరభసులై ప్రణామతతి ♦ సల్పుచు సొక్కకు నృత్యమాడుచున్
దిరుగని వారిజన్మమది ♦ నేరదు సాధుజనాళి లోపలన్.

5. సా ధు శ న త్తై న లి యు మ్.

శ్లో॥ సద్బాధాచరణోత్సుకం ప్రమథితుం కంసం స్వధామ్నః పరం
జ్యోతీరూప మనాద్యనంత మజహద్యోవావతీర్ణో భువి।
తం వేదప్రతిపాద్య మబ్జనయనం గీత్వా ప్రతోళీముఖే
యే నోత్ప్లుత్య చరంతితాన్నవిదుషో వ్యజ్ఞాన్నృవేమానవాన్॥

ఉ. సాధుజనోపమర్దకుడన ♦ సాధుచరిత్రుని గంసు జంపగా
దీధితి దుర్నిరీక్ష్యముగు ♦ దివ్యశరీరము దాచి మాయ ని
బాధముగా వికుంఠమును ♦ బాసి వసుంధర బుట్టినట్టికా

యాధవగత్యధమ స్రోతిచ ◆ యప్రతిపాద్యని కాడియాంనిమస
విధుల స్తృత్యమూల్పులయ ◆ వేడుక బూనసినాగు ధన్యులే.

6. మనిశేఘంబుం మున్నూం ము త్తు మూయ్.

శ్లో॥ తిర్యక్త్వేవ మనుష్య జాతిష్వ సదా జాతోఽపి నాస్త్యన్వయం
పారావారజలే నిమగ్నమనసః భాగ్యం ఫలేష్వప్యనివత్ ।
పీయూషద్రవ మిశ్ర సారస్య మహాపీనం సుమం మధ్యే ముదా
యేనూంయాంచిహితా స్తవనం సుమం తే స్త్రోస్తు వై జ్ఞానినాం॥

సీ. మనుజుల విబుధుల ◆ మూలకి తిర్యక్కు పక్షుల్వది ;
జీవసంఘంబుల ◆ జేయువాని
భవ్య గుణాధార ◆ దివ్యలీలాశయు ;
నవతార శతముల ◆ కాదియైనవాని
చలమూర్తి పాదార్థ ◆ జలశాయి పరమాత్మ ;
ఫలరసస్య నమృత ప్ర ◆ వాహమునుని
మాధ్వీక రసనమ్ము ◆ జ్యోతిమర్యధుర్యుని ;
పుంజీభూత సారవ ◆ ద్భోగ్యతముని
జనిపదాంభోజాత ◆ నిపుంగ చిత్తతిగోల్పు ;
సద్గుణుల శ్రేష్ఠమ ◆ య్యైనవాని
తే. గీ. కృష్ణు మాహాత్మ్యముడిగి సం ◆ కీర్తనంబు
సలిపి సద్భక్తి పారవ ◆ శ్యమున నృత్య
మాచరించెడు వారలీ ◆ యవనియందు
సకల శాస్త్రార్థవిదులని ◆ సరసులంద్రు.

7. నిర్వైర్యయిల్ సూత్రవర్ణ్యము.

శ్లో॥ సాక్షీర్జిత ధార్తరాష్ట్రశతమ ప్యాజౌ నిహంతుం పురా
పంచానాం విరచయ్య సాహ్యమతులం పృధ్వీభరం యోఽహరత్ ।
స్మృత్వా తం శిథిలాంగకా స్సఫులకాః సానంద బాష్పోద్గమా
యే నస్యుః కిము మాంసలేన వపుషా తే సాధయేయుః సతాం॥

చ. ఖలులగు ధార్తరాష్ట్రుల వి ◆ కర్తనసూను పురీనివాసమున్
దలవడఁ జేసి పాండునృపు ◆ నాత్మజాలఁ దయఁ గాచి భూభరం
బలఘువు దీర్చినట్టి జల ◆ జాయతలోచను సంస్మరించి ని
గ్గళిత దృగంబుపూర పుల ◆ కప్రకరాంకిత గాత్రులై హృదా
విలతను బాడి యాడని యా ◆ విజ్ఞులు దేహము గ్రొవ్వఁ బెంచగా
నిలపయి సజ్జనావళికి ◆ నేమి ఫలం బొనగూర్చు జెప్పుడీ.

౮. వా ర్ప న లం ద ణ గు వి.

శ్లో॥ ధారోద్గార ధ్వనిముఖరితే శేషశైలే వతీర్ణం
దేవం భక్త్యా వినతహృదయాః కీర్తయన్తః క్రమేణ।
ఉన్మత్తా ఇత్యవమతిపరై స్సత్యకిమ్రతో గీతకాని
ప్రోద్గాయంతః ప్రణతిపతితాః పాత్ర మాదిత్యకోటిః॥

మ. జలధారాద్రిభుజంగభూధర నివా ◆ సశ్రీశు చా దేవుని
ర్మల నామంబులు దగ్గురౌఘము నవి ◆ శ్రాంతిన్ప్రలాపించి వెం
గలులంచు న్పరవారలెంచ నిజన ◆ గ్రామంబులన్ బొచ్చి లో
కులు పిరింగని కేళిసేయగ నసే ◆ కుల్లాడి యుక్కుమ్మడిన్
దలలాడించుచు నృత్యముల్ సలుపునా ◆ ధన్యుల్ సురేంద్రాద్యముల్.

౯. అ మ ర ర్ తోం ఊ ప్ప డు వా నై.

శ్లో॥ లోకానీకపతిం విరించి శివ సుత్రామాది సంసేవితం
యోగాభ్యాస వినిర్మలేన మనసా జ్ఞాత్వా త్మసామ్యే రతాన్
త్యక్త్వా కేవలిన స్తదన్యమనుజై స్సర్వై ర్ముర్మారాతే గుణా
న్గాయద్భి ర్భవితవ్య ముద్ధతతరం నృత్యద్భి రాహ్లాదిభిః॥

శా. కైవల్యం బెదగోరి యోగనిరతిన్ ◆ గష్టంబులం బొందువా
రేవంకన్ హరిగొల్వ రట్టి నరులన్ ◆ హేయంబుగా జూడుడీ
దేవస్తుత్యుని సర్వలోకవిభునిన్ ◆ దివ్యాత్మజోజ్ఞాసకున్
యావజ్జీవము సంస్మరింపుడు పరి ◆ త్యక్తాన్య కర్తవ్యులై.

10. క రు ణా ము ం క రు ణా ప ల ను గ.

శ్లో॥ రక్తాక్షం హరినీలకాంతి వపుషం వాత్సల్య వారాంనిధిం
దేవేశం ఫలకర్మణాం ప్రేరితవచ స్వంచోదితానాం పతిమ్ ।
చిత్తే సన్న్యపరే నివేశ్య తదనుధ్యానా ద్విలీనా న్తరా
నిర్లజ్జా విరహాంఘ్రియాః ప్రణికలం హాల్లీసకా న్నృత్యత॥

సీ. పుణ్యపాపాత్మకా ♦ గణ్యకర్మంబుల ;
నియమించు శక్తిచే ♦ నెగడువాని
కర్మసు ల్పలుపు న ♦ ల్పకర్మంబులందు నహా ;
ఫలముల నొసగెడు ♦ భవ్యగుణుని
కారణంబగువాని ♦ కమనీయసురనాథ ;
మునిపేచకచ్ఛవి ♦ మహింతతనుని
వాత్సల్యసూచక ♦ వనరుహాయతనేత్రు ;
నమరాధినాథార్చి ♦ తాంఘ్రియుగళు

తే, గీ. మిమానంబుల విడికొని ♦ మేలుకలుగ
దురభిమానంబు లజ్జయు ♦ బరిహరించి
నృత్యమనస్కృత నృత్యము ♦ ధ్రువముగాను
జేసినుతియింపు డెవుడు మీ ♦ జిహ్వాలలర.

11. తి ర స్క ర డీ య స ర్వ త మైత్రి.

శ్లో॥ భక్తేభ్యః ప్రవితీర్య బోధ మమలం తాన్ యోజయంతంస్వకే
కర్మణ్యాచ్యుత మస్మదీశ మమరాధీశం నౌమి సాదరాత్ ।
సన్న్యాస్యం కరణోపశల్య కురుకాధీశ స్వహాసం ముని
ర్లజ్జగంధ దశాపి తత్ర పతతాం కుర్యాదఘం భస్మసాత్॥

మ. స్వపదాబ్జాత నివిష్టచిత్తులగున ♦ ద్భక్తావళిన్ దిద్దిత
ద్విపులీభూత సపర్యలం గొను యశో ♦ విస్తారు నంఘ్రిద్వయిన్

పావలుండైన వేదాంత సూర్యుని సహస్ర ప్రబంధ సంఘంబులో
విపులార్థగణముల నీపదించి జనులన్ ♦ విధ్వస్తమగు పాపముల్.
శ్రీ సు వే ద ర క్షో పా ధ్యా య సు ము ః.

శ్రీమతే రామానుజాయ నమః.

తృతీయ శతకము – ఆరవ దశకము.

[శెయ్యతామరై.]

అవతారిక:— సర్వేశ్వరుఁడు నైరంతర్యముచిగల చేతనుల కైంకర్యమును ప్రసాదించుటకు సమస్తమైన యోగ్యతగా నానావిధ సౌలభ్యమైన దగుటచే చేతనుల కుద్దేశ్యమైయుండఁగా కొందరు చేతనులు లక్ష్మీసహాయునిఁగని దిగువతిరువాయ్మొళిలో నాళ్వార్లు నిందించియున్నారు - భగవద్విషయము దప్పించినవారని చూచుకొని భగవద్విముఖుల నుపేక్షించినారు. ఆచేతనులు ప్రాకృతమనుండియు జ్ఞానశూన్యులగుటచే విషయప్రవృత్తులై యున్నారు గాని యిట్టివారని విడువఁగూడదనియు, వీరికి హితము నుపదేశించి మరలించవలెనని యాలోచించి యాళ్వార్లు చేతనులను హితోపదేశము సేయుచున్నారు - రావణుడు అమ్మవారి లోకమాతయను భావము లేనివాఁడై యామెతో నెన్నియో యసంబద్ధప్రలాపముల నాడఁగాఁ జూచి అమ్మవారు అయ్యయో ఏమి వీనిస్వభావము ఇచట నెవ్వఁడైన వీనికి హితముపదేశించి మరలింపఁగా యని తలంచి మొదట "త్వం నీచ శశవత్స్మృతః" అని నిందించినను తరువాత వానికే "మిత్ర మౌపయికం కర్తుం రామ స్థానం పరీప్సతా" అని హిత ముపదేశించిన ట్లాళ్వార్లును భగవద్విముఖులని మొదట తాను నిందించిన చేతనులకే హిత ముపదేశించిరి. భగవద్విషయమందు దమతో (ఆళ్వార్లతో) దుల్యమైన ప్రాప్తిగలవారై యుండఁగా నీచేతను లిట్లు అమార్గమందు సంచరించుటకు గారణ మేమని విచారించి సర్వేశ్వరుని గుణజ్ఞానము సౌలభ్యజ్ఞానము వీరికి లేకపోవుటయే వీరి యమార్గప్రవృత్తికి ముఖ్యకారణ మని నిశ్చయించి వీరు - "ఈశ్వరుఁడు పెద్దవాఁడు అతని మనమెట్లు పొందఁగలము" అని సంసారిచేతనులు విడువఁగా నీయాళ్వార్లు సర్వేశ్వరుని సౌలభ్యమును వీరి కుపపాదించి చూతమని యాలోచించి "చేతనులారా! సర్వేశ్వరుఁడు దుర్లభుఁడని మీర లెడఁబాయవలదు. అతఁడాశ్రితులకు సులభుఁడు-అతని నాశ్రయించుఁడని సాధించినారు. ఇందులో "తంజమాగియతందై తాయొడు" అనునది యీయిరాఁపాట్టు (ముఖ్యగాథ.)

1. శేయ్యా తామరై.

శ్లో॥ కస్యాసామలపుండరీకనయనం పూర్వాం స్వసత్యేచ్ఛయా।
ద్బ్రహ్మాండం మహదాదిభూతకరణగ్రామాత్మసంఘూంచితం।
తత్సృష్ట్వా తదనుప్రవిశ్యచ ముహు ర్నామాని రూపాణిచ
వ్యాకుర్వాణ ముమేశపద్మభవయోః ప్రష్టం స్తవీ మ్యన్వహమ్॥

సీ. కాశ్యపి నుపరిలో ♦ కంబుల మనుజుల ;
దేవగణంబుల ♦ స్థావరముల
వసుమతీజలవహ్ని ♦ వాయునభంబుల ;
మహదహంకారత ♦ న్మాత్రములను
సంకల్పమునన తా ♦ సరగున సృజియించి ;
వాని కంతర్యామి ♦ గైనవాఁడు
అతిభాస్కరానల ♦ వితతప్రభావ్యాప్త ;
వైకుంఠనగరని ♦ వాసరతుఁడు
తే. గీ. భర్గపాకారిపద్మభూ ♦ ప్రభృతులకును
పరుఁడు కప్యాసపుండరీ ♦ కరమణీయ
లోచనయుగుండు మున్నెల్ల ♦ లోకములను
కడుపులో నిడి కాచిన ♦ ఘనుఁడు సూవే.

2. మూవరాగియ మూర్తియై.

శ్లో॥ త్రిమూర్తీనా మాద్యం పరమపురుషం యోగిజనహృ
త్సరోజాతభ్రమ్నం జలధిసదనం దేవమనఘమ్।
విరించోత్తారం శంభో ర్ద్రుహిణగదితం శాపవేచనం
పయోజాక్షం లంకాహననవిపుణం నౌమి సతతమ్॥

ఉ॥ ముప్పురికిం బ్రధానుఁడయి ♦ ముప్వురికిం జని కారణంబునై
నెవ్వలు భక్తులొండ గడు ♦ నెప్పరియై తొలగించు వాడునై

క్రొవ్విన పంక్తికంధరుని ♦ కోటను గూల్చిన బల్లిదుండునౌ
శవ్వడినేస్తకాని గల ♦ కాలము సన్నుతి సల్పుచుండుడీ.

౩. ప ర వి వా న వ రే త్త.

శ్లో॥ గీర్వాణ స్తుతిజాల పాత్ర మమరాధీశోపలాభం పరం
రాసారంభసముత్సుకం నతజన వ్రాతార్తి నిర్వాపణం।
పారావార జలౌఘ సంస్థిత మహాభోగీంద్ర శయ్యాతలే
నిద్రాణం హరిమేవ కీర్తయతు వో జిహ్వాపి నక్తం దివమ్॥

మ. సురబృంద స్తవనీయ శీలుని పరం ♦ జ్యోతిస్స్వరూపు న్పరా
త్పరునిన్ రాసవినోదు నింద్రమణి శో ♦ భా విస్ఫురద్దేహు ని
ర్భరుడై వార్ధి భుజంగ తల్పమున ని ♦ ద్రంజెందు యోగీశ్వరే
శ్వరుని న్సంతతము న్భజింపుడు జనుల్ ♦ సంత్యక్త దుస్సంగులై.

4. వై మ్మి ను మ్మ న త్తు.

శ్లో॥ యుష్మత్స్వాంతే నిధత్త ప్రవరగుణగణా స్స్వామినః కేశవస్య
త్యస్మాద్యుష్మానవోక్తిర్న జనయతిపరంప్రాప్యయంవ స్తదాస్తామ్।
సుత్రామా పద్మయోని ర్హిమనగతనయావల్లభ శ్చేతి దేవా
నిత్యం తత్పాదపద్మం శిరసి నిదధతః పూజయంత స్స్తువంతి॥

మ. గరుడాంకు న్సకలాద్భుతాలయ గుణగ్రామున్ భవధ్వాంతమం
దిరఘాంధ న్నెలకొల్పుడీ యనుచు నే ♦ నేలా వచింపంగ జం
భరిపుండున్ కమలాసనుండు నగజా ♦ ప్రాణేశుడు న్నిత్యమున్
స్థిరభక్తి ప్రయతాత్ములై గొలువరే ♦ చ్ఛ్రీశాంఘ్రిపంకేజమున్.

౫. తి రి యుం కా త్రో డు.

శ్లో॥ పృథ్వీనీరాగ్నివాయుద్యుమణిశశివియద్వ్యాధిర్ దేవాన్మనుష్యాం
స్తిర్యగ్వ్రాతంచకృత్స్నంతదితరమపియస్సృష్టవాన్భూతజాతమ్।
ఏత త్సర్వం వినీల ద్యుతికలిత తనోస్సూరిహృద్ధ్యేయ మూర్తే
శ్శోణాబ్జాక్షస్య శౌరే ర్మణిమకుట లసచ్ఛర్మకస్యావతారాః॥

మ. జలదశ్యాముఁడు నిత్యసూరి పరిష ♦ త్సంసేవ్య పాదాంబుజుం
డరుణాబ్జాక్షుఁడు రాళకేశ లసితుం ♦ డస్మత్పరేశుండు ని
శ్చలధాత్రీమరుదంబరానల వియ ♦ చ్చంద్రార్క కంధి ద్రుమా
దుల నిర్మించి తదంతరాత్ముఁడగుచున్ ♦ దోచున్ దదస్పృష్టుఁడై.

6. తోత్తక్కెడనై యిల్లవన్.

శ్లో॥ ఉత్పత్తి క్షయ వర్జిత త్రిజగతాం నాథో నృహరీంద్రతో
న్మిశ్రం దేహ ముపేత్య హేమకశిపుం భిత్వా తదీయం సుతం।
ప్రహ్లాదం నిజపాదపద్మయుగళీ భక్తం రరక్షాదరా
ద్యస్తం దేవపతిం వినేతర మహం నైవాశ్రయే రక్షకమ్॥

శా. ఆవిర్భావ తిరోధిశూన్యుఁడు స్వభ ♦ క్తానీకము న్గావగా
న్నావిర్భావము నొందువాఁడు నరసిం ♦ హాఖ్యల రూపంబునన్
దేవద్వేషి వధించి హేమకశిపున్ ♦ ధీమంతు దత్పుత్రు స
ద్భావంబొప్పఁగ గాచినట్టి దివిష ♦ త్పాలున్ హరిం దక్క నే
సేవింప న్మరి యన్యదైవతములన్ ♦ సిద్ధంబు నా జన్మమున్.

7. ఎఱుమైక్కెమనదావిక్కు.

శ్లో॥ సర్వం కాలం మమహృది సుధాసారవ ద్భోగ్యభూతం
నీలాశ్మాభం ఘటలసన సత్కౌశలావానభూమిమ్ ।
యోగిప్రష్ట త్రిదశ మునిసంఘుష్యమాణానుభావం
శుద్ధస్వాంతా భజత యది వశ్శోషయే ద్దుఃఖవార్ధిమ్॥

చ. అమృతముమాఁడ్కి భోగ్యునిమ ♦ దాత్మకు నేడుభవంబులందుదా
నమర మదాత్మతో గలిసి ♦ యప్రతిమద్యుతిమైనవాని నీ
లమణి మనోహరాంగు ఘట ♦ లానకు సన్మునిదేవతాళి మో
దమున భుజించు వాఁడు నిర ♦ తంబు భజింపుఁడు దుఃఖనాశమా.

8. తుయరమేతరు.

శ్లో॥ స్వీయత్రీకృత పుణ్యపాప ఫలకో ౽నశ్నన్ఫలం కర్మణో
యః పారే తమసః క్షయన్ లయవిధా వక్షీణ లోకావళిః।

తం భక్తార్తిద కాలకింకర హిమప్రద్యోతనం రాఘవం
త్యక్త్వా దాశరథిం నమేస్తి శరణం మర్త్యే ష్వమర్త్యేషువా॥

ఉ. ఆపదబెట్టు పుణ్యావృజి ♦ నాత్మక కర్మలకు న్విభుండు ని
ష్పాపుడు దివ్యతేజమున ♦ భాసిలు దేహము గల్గువాడు శో
కాపనుదుండు లోకతతి ♦ నాత్మ పిచండములోన బూని సం
గోపన తత్పరుండగుచు ♦ గూరిమి వానిని వెల్వడించువా
డోపిన కాలకింకరుల ♦ నుక్కడగించెడు కాలకూటమా
శ్రీపతి రాముడే మనకు ♦ సేమమొనర్చెడు దైవతం బిలన్.

9. తం జ మా గి య తం డై తా యు డు.

శ్లో॥ మాతేవ ప్రీతికారీ హితకృదనుకలం తాతవ ద్బంధుతామే
యస్సూరిశోఽగ్రగణ్య స్త్రిషుతమిహజనాస్సేవితుంవోయదీచ్ఛా
సర్వేశోఽనంతరూపః పరిమిత విభవస్స్యాత్కథంకారమచ్ఛా
రూపీత్యాశంకయాలం ప్రాదిభజతహియంస్యోత్సవాబ్ధివర్ణః॥

సీ. తల్లిదండ్రులకంటె ♦ దద్దవాత్సల్యంబు ;
దీపింప నాపదల్ ♦ దేల్చువాని
సంకోచరహితులై ♦ సర్వకాలంబును ;
నుతియించు వారికి ♦ మతివిధాయి
సురనాథ పద్మభూ ♦ గిరిశాది దేవతా ;
త్రయపరిధ్యేయ పా ♦ దాబ్జయుగుని
జగముల బంధువై ♦ సాకెడువానిని ;
నిత్యసూరివ్రజ ♦ నేతనతడు

తే, గీ. ఇతడటంచును మీరెవ్వ ♦ రెంచవలదు
ఎద్దియో రూపమొకదాని ♦ నేర్పరించి
కొలువ నద్దియె తనద్రూపు ♦ గొనుచతండు
దయను బొడకట్టి వాంఛిత ♦ దాయి యగును.

10. కడల్వణ్ణన్వణ్ణన్.

శ్లో॥ యః కాయద్యుతి నిర్జితాంబుదరుచి ర్గ్రావాబ్ధిపూరః పురే
ట్పర్యంక ప్రవగాశ్రితః ప్రవిమల జ్యోతి స్స్ఫురద్విగ్రహః ।
తం పార్థస్య గవ సైన్య మార్గణవిధా వంగీకృతేందాశ్రిత్రభూ
సారథ్యం వినివేశ్య లోచనయుగం విద్వాణ స్స్వచ్ఛేత్కదా॥

సీ. నీరధివర్ణుఁ డని ♦ నిత్యసూరిస్తుభావ్య ;
నిస్తోత్రనజృంభాది ♦ నీలతనువు
పోషక ధారక ♦ భోగ్యుండు నగువాని ;
నహిరాజ శయ్యపై ♦ నమరువాని
పరమరోచిష్ణురూ ♦ పము గల్గువానిని ;
యుద్ధదుర్గ్మాన డు ♦ ర్యోధనాది
ఖలుల సైన్యంబుల ♦ ఖండించి కృపతోడ ;
పాండుభూపతి ♦ సుతు నంచరించు

తే, గీ. గావ విజయుని రథమున ♦ గడపినట్టి
పరమ కారుణికోత్తము ♦ బద్మనాభు
బద్మనేత్రుని బద్మసం ♦ భవనుతాంఘ్రి
గన్నులారంగ నెన్నడు ♦ గాంతునో కో.

11. కణ్గళ్ కాండఱ్కరియనాయ్.

శ్లో॥ అగ్రాహ్యం చక్షురాద్యై ర్రతివిమలమనోజ్ఞానగమ్యం త్రిలోకీ
రక్షాదీక్షం సురేశ ద్రుహిణ హర ముఖాదిత్యసంసేవితాంఘ్రిమ్।
శ్రీశం స్తుత్వా శఠారి ర్వ్యరచయదనఘం యత్సహస్రం సువాచాం
తత్రైతత్పద్యజాతం పఠిత మపనయేద్భక్తి మద్భ్యః పాదే॥

చ. కనులకుఁ గాంచ దుర్లభు న ♦ కల్మష మానస వేద్యు విశ్వచే
తనులను బ్రోచువాని విబు ♦ ధప్రకరేశు నుతించి భక్తితో

ఘనుడు శఠారి కూర్చిన సుగాథలు వేయిటిలోన నీ పదిన్
మననము సేయువారికిని ♦ మాధవభక్తి ఫలించు జూడుడీ.

శ్రీ మ తే శ ఠ కో పా య న మః.

శ్రీమతే రామానుజాయ నమః.

తృతీయ శతకము – సప్తమ దశకము.

[ప యి లుం శు డ రొ ళి.]

అ వ తా రి క :— [illegible] సర్వేశ్వరుని అర్చావతార సౌలభ్యమును ప్రతిపాదించినను మనస్సునందు సాధించుకొనక విషయ ప్రవణులై యున్న సంసారి చేతనుల స్వభావము ననుసంధించినారు. "తేక్కమనియ పెరుమాన్ కణ్ణైకళల్ కాణ్బదెన్నుగొల్ కణ్గళ్" అని గోరవలసిన వీరికి నీడవలెను పాదరేఖ వలె నున్న శ్రీవైష్ణవులను గనపర్చగా సుపదేశ నిరపేక్షముగా భగవద్విషయమం దతి ప్రావణ్యము గలిగి యుండెడు శ్రీవైష్ణవులను చూచిరి. వారియందు తమ మనస్సు లగ్నముకాగా ఆహా – ఈకాలమందు దీనిగూర్చి నిట్టివా గుండుట ఆశ్చర్యమని యెంచి వారిని శ్లాఘించి "నేను సర్వేశ్వరునికి దాసుడను గాను – శ్రీవైష్ణవులకే దాసుడను – శ్రీవైష్ణవులకు గూడ దాసుడుగా నవసరము లేదు – వీరితో సంబంధము గలవారితో సంబంధమున్న వారికి దాసుడైన చాలునని భాగవత శేషత్వముద్దేశ్యమై యా భాగవతుల నాదరించుచున్నారు – "ఎనక్కే యాగ వెనైక్కొళ్ళు మీదే" అని ఎమ్మాన్ పట్టులో ప్రాప్య నిష్కర్షమును జేసియున్నారు – ఇందులో భాగవత శేషత్వ ముద్దేశ్యమని చెప్పియున్నారు. ఇందువలన ప్రాప్య మొకటియా రెండా అని సంశయము గలగవచ్చును గాని ప్రాప్య మొక్కటియే – ఎట్లనగా; ఈ భాగవత శేషత్వము "తనక్కేయాగ వెనైక్కొళ్ళుమీదే" అను దానిలో నంతర్భావించుచున్నది. భగవచ్ఛేషత్వముయొక్క అవధి భాగవత శేషత్వమువరకు వ్యాపించును. తిరుమంత్రమం దన్ని జ్ఞాతవ్యాంశములు చెప్పబడియున్నవి. వాని నెఱింగినతిరుమంగై యాళ్వార్లు "నిన్ తిరువెట్టెళుత్తుం కత్తు నానుత్తదు మున్నడియార్క్కడిమై" అనిదాని కర్థముగా సాయించినారు – భగవదనన్యార్హ శేషత్వ ప్రతిపాదనమే తిరుమంత్రమునకు ముఖ్య తాత్పర్యము. అనగా తాను భాగవతులకు క్రయవిక్రయార్హుడై

య్యుండుట "తద్భక్తి నిఘ్న మనసాం క్రయవిక్రయార్హాః" అన్నట్లు భాగవతుల చేతను అమ్ముటకును కొనుటకును దగినవారు. [illegible] శ్లోకము [illegible] పుత్రునికి క్రయవిక్రయార్హత్వము యుండును. [illegible] సాత్త్వికుమారునికి కొలుత వచ్చును. "[illegible] అమృతో" పమే। కదాచి [illegible] అను [illegible] "నా" అను దానికి [illegible] దని ఎంబెరుమానారు సాధించియున్నారు. [illegible] త్వము; చరమార్థ భాగవతు [illegible] "[illegible]" అను తిరువాయిమొళి [illegible] ఆచరించి లోకమునకు గనపర్చిరని ఎంబెరుమానారు సాధించియున్నారు. [illegible] మునకు మూలము తిరుమంత్రము. "[illegible]" అనునది యుం దులో నుయిర్పాట్టు.

1. వయిలుంసొడరోళి.

శ్లో॥ వర్ధిష్ణు ద్యుతి శోభమాన వపుషం తం పుండరీకేక్షణం
భక్తానాం పరిరక్షణార్థ ముదధేః పోషస్సు నిద్రాం గతం।
ధ్యాత్వా యేఽనుభవంతి తేతు గుణతో జాత్యా నికృష్టా అపి
స్యుర్మజ్జన్మపరంపరాసు పరమా నాథా మదీయాస్సతతం॥

చ. నిరవధికేద్ధదీధితి వి ♦ స్ఫురితను న్నవకంజలోచనున్
నిరత నిషేవణాంచిత ♦ నిస్తుల భాగ్య బయః పయోధి ని
భరశయితున్ పరాత్పరుని ♦ భక్తిభజించెడు వారు జన్మవ
త్తరహితులైన మజ్జనికి ♦ తంబుల నేలెడువారు సత్కృపన్.

2. ఆఖింపరమనై.

శ్లో॥ అస్మద్రక్షా ప్రతిజ్ఞాగరిమ్ధియ మమరనుతం శంఖచక్రాసి శార్ఙ్గ-
ద్యస్త్రగ్రామాతిభీష్మద్విగుణయుగభుజాదండమింద్రాక్ష్మశోభం।
యేభూమౌసంప్రపశ్యార్థ్యస్వతను మవయానై దండపాతంనమేయు
స్తేఽస్మిన్ జన్మప్రవాహే మదవనవరమా శ్శేషిణస్సంప్రకీర్త్యాః॥

ఉ. పాలకుడై నవాని పశు ♦ పాలకు గృష్ణుని జక్రిమండితున్
నాలుగు బాహువుల్గలుగు ♦ నాథుని నీలమణి ప్రభాధరున్
నేలను కాలుసేతులను ♦ నేర్పున జాచి నమస్కరించు స
చ్ఛీల విభాసితుల్ మనకు ♦ సేవ్యులు జన్మములందు నెల్లెడన్.

3. నా ద నై జా ల ము ం.

శ్లో॥ నాథం ద్యావాపృథివ్యో ర్నవతులసిదళ స్రగ్విభూషం ప్రదీప్త
జ్వాలా విద్యోతితాశాంతర రథచరణాలంకృతం మచ్ఛరణ్యమ్।
యేఽనన్యాశ్చింతయన్తి ప్రపదన నిరతా స్తేషు యే భక్తినమ్రా
స్తేఽస్మత్సంసార చక్ర భ్రమిషు నిగదితాస్త్రార కాశ్శాసితారః॥

ఉ. నాకము భూమియుం బొగడు ♦ నాథుడు సత్తులసీయుతుండు స
శ్రీక సుదర్శనుండు కృప ♦ జేకొనిప్రోచు మహోపకారియా
శ్రీకమలేశు పాదములు ♦ చిత్తమునం దలపోయుచుండు సు
శ్లోకుల సేవకుల్మనకు ♦ లోకమునందు ప్రభుల్ తలంపగన్.

4. ఉ ద్దై యా గ్ ం ద నా థై కు న్.

శ్లో॥ కాంచీ పీతదుకూల రంజితకటే గ్రైవేయక ప్రస్ఫుర
త్ప్రాలంబోజ్జ్వల కంబుకంఠ మహసో వైకుణ్ఠ స్రగ్భుషః।
కోటీరద్యుతి స్పృష్ట శక్రధనుషో నానావిభూషారుచి
శ్రీగాత్రస్య పదే విలగ్నమనసాం భృత్యస్య భృత్యా వయమ్॥

చ. నడుమున పీతచేలమును ♦ నవ్య కటీగత హేమసూత్రమున్
బెడగులనీను జన్నిదము ♦ పేచ్యమణిద్యుతి భాసిమాలియున్
గడమ విభూషణంబుల న ♦ గణ్యముగా గలవాడునైన యా
కడలీ బరుండువాని పద ♦ కంజముం గొల్చెడు దాసకోటి కిం
పడరగ దాసులైన జను ♦ లస్మ దధీశులు జన్మసంతతిన్.

5. పె ద్ద ము క్క ళు ల్ల వ ర ద మ్.

శ్లో॥ నిత్యానా మధిపస్య శేషవితతిం నిర్మథ్య మంభోనిధే
రుద్ధృత్యామృత మత్ర పాయితవతః పంచాంగ గుప్తాకృతేః।

[illegible] కీర్తన [illegible] గుణా [illegible] శ్రేయాంసి [illegible]
తేషాం సచ్చరితస్య కీర్తనరతా [illegible] ఇహా ముక్తిసు॥

చ. అధిపతి నిత్యసూరులకు ◆ [illegible] దేవతాళికిన్
సుధ భుజియింపజేసిన వి ◆ శుద్ధ [illegible] సంస్తవమున్ సుధా
విధి నరయించు వారి గుణ ◆ [illegible]
ద్బుధులు [illegible] ◆ [illegible].

6. అళిసింగప్పెరుమాళ్.

శ్లో॥ చక్రాబ్జాంకిత హస్త ముజ్జ్వలయశం లోకావనోద్యద్ధియం
చ్యోతన్నవ్య మరందబిందు తులసీ భూషాంకితోరస్స్థలమ్।
సుత్రామాశ్మ పనీల సుందరతను తేజోనిధిం [illegible]
ధ్యాయంత్యస్య రుచింవిహా [illegible] స్తవ [illegible]॥

ఉ. రక్షణసేయు తండ్రి వ్రజ ◆ రాజముఖాంబుజ భాస్కరాం
దక్షయతేజ ఉద్ధగుణ ◆ హారి సుదర్శన శోభితుండు న
ర్వేక్షితమైన కేశవుని ◆ పాదము [illegible] చూడుడీ
రక్షకులైనవారు జని ◆ రాజిని మాకిక సన్నిభంగులన్.

7. శఠశత్రు [illegible].

శ్లో॥ భక్తానాం భవవాహినీ మవిరతాం సంశోష్య తేభ్యః పరం
దత్వా ధామ నివేశయే న్నిజపద ద్వంద్వాంచనే యో ఘృణీ।
తస్యైకస్య గుణాంబుధేగుణగణా న్వక్తుం త్వహం
తేషా మంఘ్రినిషేవణోత్సుకధియా సస్తారయేయం భవాత్॥

చ. భవఝరి నింకజేసి తన ◆ భక్తులకున్ పదభక్తి సంపదన్
దవులగ జేసి వారి నిజ ◆ ధామముఁ జేర్చు దయాళుఁడైన మా
ధవుని గుణాపరిశంస సత ◆ తం బొనరించెడు పుణ్యమూర్తులన్
నవనము సేయువారు మన ◆ నాథులు తారకులంచు నమ్ముడీ.

8. న మ్మా నై ఘా లం ప డై త్త వ నై.

శ్లో॥ లోకానీక స్సృజం దివౌకసతతే దుర్జ్ఞేయ మబ్జాలయా
శ్లిష్టోరస్క మశేష భక్తజనతా జీవాతు మభ్రత్విషమ్ ।
కుంభీపాక గతా అపి ప్రతికలం భక్త్యా స్తువంతో హ్యాది
ధ్యాయంతః ప్రణమన్తి చేత్తదిహ న స్సేవ్యా భవస్రోతసి॥

ఉ. విశ్వసనీయరక్షకుని ♦ విశ్వము నెల్ల సృజించు కర్మఠున్
శాశ్వతు నిందిరారమణు ♦ శర్వ పయోజభవా ద్యగమ్యునిన్
భాస్వర విగ్రహు న్సతము ♦ బాడెడు నారకులైన నేమి మా
నశ్వరజన్మసంతతి న ♦ నారతము న్మదుపాస్యులే కదా.

9. కు ల న్తా ఙ్గు శా ద గ ళ్.

శ్లో॥ మూఢోఽపి హీనతరజాతిరపి శ్వపాకో
ప్యారూఢ భక్తి విభవో యది చక్రపాణౌ ।
తద్దాస దాస్యనిరతా భువి యే నరాస్స్య
స్తేఽమీ మదీయ కులనాథ పదాభిషిక్తాః॥

శా. చాతుర్వర్ణ్యములో నిహీనతమమౌ ♦ జాతిన్ జనిం బొంది నే
జాతిన్ హీనుడ నన్న తెల్వి లవమున్ ♦ స్వాంతంబునన్ లేని దు
శ్చేతస్కుండగు పుల్కసుండయిన మా ♦ శ్రీనాథుఁజింతింపగా
బూతాత్ముండు తదీయ దాసులు మము♦న్నొప్పించువారిమ్మ్రొకున్.

10. అ డి యా ర్ ం ద వై య మ్.

శ్లో॥ కల్పాంత ఏతదఖిలం వినివేశ్య కుక్షౌ
భూత్వా శిశు ర్వటపలాశ మధిష్ఠితో యః ।
తస్యాంఘ్రిదాస్య రసలంపట సూరిపాద
దాస్య ప్రగాఢమనసాం చరణం శ్రితా స్స్మః॥

చ. భువనముల న్గ్రసించి వట ♦ భూజ దళంబున నిద్రఁజెందు బా
లవపువు దాల్చినట్టి విభు ♦ లాతిని వీడి భజించు దాసులన్

దవిలి భజించువారలకు ♦ దాసుల దాసులై నవో
భవజలధిం దరింపఁగల ♦ వారలు నిక్కము నేను బల్కెదన్.

11. అ డి యా ర్గు నూ త్త వ క్.

శ్లో॥ యః పాండుక్షితిభృత్తనూజనికరత్రాయ జన్యానతే
తచ్ఛత్రూన్నఖిలాన్విధాయ సమిధస్స్వీయాంగ కృపాంవవ్రే
తస్యాంఘ్రి ప్రవణాత్మనాం శఠజితా సంద్బ్బష్ట సాహస్రికే
గాథానాం దశకం త్విదం భవహరం భక్తానుభావాస్పదమ్॥

ఉ. మేదిని సుప్రతిష్ఠితులు ♦ మేటిమగండు ప్రసు యోధనాదులన్
మోది నిజాంఘ్రిసంశ్రితుల ♦ మోదముమీఱఁగ బ్రోచినట్టి దా
మోదరునిన్ శఠారి ముని ♦ ముఖ్యుడు సన్నుతిసేసి భక్తిన
త్యాదరమొప్పఁగూర్చిన స ♦ హస్ర సుగాథలలోన జక్రిభృ
త్పాదమునమ్మి భక్తులకు ♦ గొల్పడు నీ పది పద్యరత్నముల్
స్వాదువులంచు బాడగల ♦ వారలు జన్మము నెత్త రీ భువిన్.

శ్రీ మ తే శ ఠ కో పా య న మః.

శ్రీమతే రామానుజాయనమః.

తృతీయ శతకము – ఎనిమిదవ దశకము.

[ము డి యా నే.]

అ వ తా రి క :—“శెయ్యతామరైక్కణ్ణ” అనుతిరువాయిమొళ్ళియందు “తేర్కడవియ పెరుమాన్కనైకళల్ కాణ్బదెన్నుకొల్ కణ్గళే” (పాణ్డవుని రథము గడపిన కృష్ణుని పాదములను నా కన్నులెప్పుడు చూచునో), అని యీ యాళ్వార్లు తమకన్నులాసర్వేశ్వరుని చూచుటకు సతృష్ణములై యున్నవని సూచించినారు. భగ వంతునికి నీడవలె నున్న భాగవతులను గనబర్చగా వారితోగలిసి తాము “బోధయన్తః పరస్పరం” అన్నట్లుండుటకు ఉపయోగింపక యది భగవద్గుణములకు స్మారకమై క్రింద చెప్పబడినట్లు పుట్టిన తృషనువృద్ధి నొందించెను. భాగవతుల స్వరూపమును నిరూపించు

నపుడు భగవంతుని గూడ బ్రీతిపొందించి యున్నారు. సులభుఁడగుటచే నేను వచ్చి ప్రవేశిం
చినను తన్ను విడిచి యున్నట్లుగా నూనక స్వనిర్బంధించినది భగవద్విషయము. అందుచే వీరియభి
నివేశ ముత్కళికాకలితమై "నాకన్నులు స్వామి నెన్నఁడు సేవించునో" అను అత్యాశ
కన్నులకే కాక యితరేంద్రియములను భగవద్విషయానుభవ సమానతృష్ణగలవై
యొక యింద్రియవృత్తిని తక్కిన యింద్రియము లాశించి, యితరేంద్రియ వృత్తుల నిత
రేంద్రియ వృత్తులాశించి, సర్వేంద్రియ వృత్తులను నా నాశించి, తమకంతట నింద్రియ
ములు సతృష్ణములై, యింద్రియములకంటె తాము సతృష్ణులై బహుముఖముగ గలవాఁడు
క్షామకాలమందు తన ఆకలికి తానోర్వలేక పిల్లల ఆకలి కోర్వలేక, నా నోటిలోని
యన్నమును తాను దీసికొని తననోటిలో నన్నమును వాండ్రు తీసికొని, నా ఆకలి
కేమి చేయుదునని మొఱబెట్టినట్లు తమకు తమ కరణగ్రామము ఆర్తినొంది మొఱలిడు
చున్నారు. "యథా తం పురుషవ్యాఘ్రం గాత్రైః శోకాభికర్శితైః । సంస్పృశే
యం సకామాహం తథా కురు దయాం మయి" అన్నట్లుగా దేహము పసుపడియుండఁగా
గొందఱు భుజించిన శ్రీశరీరముతో స్వామిని కౌఁగిలించుకొనవలెనని యాశపడి అయ్యాశ
తీరకుండ మృతినొంది శరీరాంతరమును పరిగ్రహించి యాయన ననుభవింపకుండ నాశప
డిన యీ కరణములతోనే అనుభవించునట్లు ననుగ్రహింపుఁడని అమ్మవారు కూడ
నాంజనేయులతో బలికి యున్నారు. ఆ యమ్మవారివలెనే వీరును ఆర్తినొంది దివ్యా
యుధములను, దివ్యాభరణములను, నీనికాశ్రయమైన దివ్యమంగళవిగ్రహమును, గుణ
ములను, చేష్టితములను గల సర్వేశ్వరుని సేవింపవలెనని ఆశపడి పిన్నవారు నీరయిపో
వునట్లు పెద్ద కంఠధ్వనితో మొఱబెట్టుచున్నారు. "అనియే యూనముదే" అనునది
యిందులో ఉయిర్పాట్టు (ముఖ్యగాథ).

1. ముడియానే.

శ్లో॥ త్రైలోక్యస్తూయమాన ప్రవరపదయుగం మౌళిరాజచ్ఛిరస్కం
పక్షీంద్రాధ్యాసితోరు ధ్వజమమరగురుం సాంబువార్వాహనీలం।
సంక్షుబ్ధ క్షీరవారాంనిధి మఖిలసుర ప్రార్థనాభి స్సుధామై
దేవం దాధ్యాత్యజస్రం మమహృదఘభిదం మాధవం లోకనాథమ్॥

శా. త్రైలోక్యాధిపతిత్వ సూచక మణి ♦ వ్రాతోజ్జ్వలన్మౌళి లో
కాళీసన్నుత పాదపంకజయుగా ♦ యణోఽబ్ధి నిద్రారతా

వ్యాళారిధ్వజ నీలనీరదనిభా ♦ బ్రహ్మాదిదేవాధిపా
శ్రీలోలా యని నాదుచిత్తము నినుఁ ♦ జింతించు నెల్లప్పుడున్

2. నష్టమనీణగరాగ.

శ్లో॥ మన్మానసాభిధపురీ మధితిష్ఠమానం
లంకాధిపత్య సుమరుద్గ్రసనోరగేంద్రం ।
మాయావటుత్వ కుహనా సముపాత్త లోకం
సంకీర్తయ త్యహరహ ర్మమ వాఙ్ముకుందమ్॥

మ. నృపధామీకృత మన్మనః పురవరో ♦ న్నిద్ర స్థితీ యాగఘ
గిరిపులంకాదహనానలీకృతశరా ♦ గీర్వాణ బృందస్తుతా
విపులాదానవటుత్వ వంచితబలీ ♦ విశ్వేశ్వరా శ్రీహరీ
లపనాదశీతలోక యంచును మదా ♦ లాపంబునిన్ జెప్పెడున్.

3. స్వాశగమైత్రి.

శ్లో॥ కారుణ్యాత్తవ కీర్తనాయ యశసో వాచాం సముద్బోధక
స్వర్గివ్రాత కిరీటరత్న రుగభివ్యాప్తాంఘ్రి పంకేరుహ ।
గోపీభి ర్నిహితం గృహేషు రహసి క్షీరాజ్య దధ్యాదికం
హృత్వాస్మేరముఖాబ్జ మే కరయుగం త్వాంస్పృష్టుముత్కంఠతే॥

తే, గీ. నిన్ను నాపల్కు లెప్పుడు ♦ సన్నుతింపఁ
జేయు సూరుల మొకిమీఁద ♦ శ్రీరమేశ
గోపగృహ గవ్యభక్షణ ♦ కోవిదుండ
వల్లవుల కెల్ల తాయిబో ♦ ల్వత్సలుండ
యనుచు దడవును నాచేతు ♦ లన వరతము.

4. కైగళాలారత్తొఱుదు.

శ్లో॥ నత్వా భవంత మురగేంద్రశయాన మీశం
నిత్యం మదీయ కరయుగ్మ మభూచ్చ ధన్యమ్ ।

భక్తాత్మజీవన మనంత భవత్స్వరూపం
సాక్షాత్ప్రదర్శయ సఫలీకురు లోచనం మే॥

తే, గీ. పరపు పడగల గూడిన ♦ పాపఱేని
బవ్వళించిన పరమ నా ♦ బాహుయుగము
కౌఁగలింపగ నిన్ను నా ♦ కన్నుదోయి
యాశపడుచుండుఁ జూడఁ బ్ర ♦ త్యక్షముగను.

5. క ర్ణా ళా ల్కా ణ.

శ్లో॥ మహ్యం ప్రదర్శయితు మీశ భవత్స్వరూప
మాగచ్ఛత స్తవ విహంగమవాహనస్య।
పక్షధ్వనిం హృది విభావ్య చిరం తమేవ
శ్రోతుం చ వాంఛతి మమ శ్రుతియుగ్మ మీశ॥

తే, గీ. కనులఁ జూడంగ వత్తువో ♦ కరుణమీఱ
ననుచు నీ వెక్క హ్రాష్టుఁడై ♦ యతిజవమున
బరచు గరుడుని పక్షని ♦ స్వనము దలఁచి
యవహితములౌను నాచెవు ♦ లనవరతము.

6. శి వి గ ళా లా ర.

శ్లో॥ ఆస్వాద్య త్వద్గుణౌఘం శ్రుతిపుటచషకై ర్వర్ణితం సత్కవీంద్రై
ర్గానై స్సంయోజ్య గీతం పులకితతనుభి ర్భక్తసంఘైః ప్రమోదాత్
జ్వాలామాలావధూత ద్యుమణి రుచిలస చ్చక్రరాజ త్కరాబ్జం
త్వామా ప్తుం మానసం మే ముహు రభిలషతి ప్రాప్య తేతత్కదాను॥

తే, గీ. వీనులలరంగ నీ కీర్తి ♦ వెలువరించు
మధుర కవితల గానము ♦ న్మధువు గలిపి
పూర్ణముగ గ్రోలి దరచక్ర ♦ భూషలమరు
నిన్నె నా ప్రాణ మాశించు ♦ నెన్నటికిని.

7. అ వి గ్నే యా ర ము దే.

శ్లో॥ భక్తానీకామృతాబ్ధిం భుజగరిపులసత్కేతనం దీప్రచక్రం
సద్భిర్నిత్యాది శబ్దైర్నిగదిత మనఘం వేదమౌళిప్రపంచే।
ఆత్మీభూయాఖిలస్య స్థితినియమనకృ ద్విశ్వ మాపాలయంతం
త్వాంవిక్రోశ్యాపిలబ్ధుం ననుశక మిహాతే లౌకికంరూప మీశ॥

తే, గీ. అమృతభోగ్యుఁడ నన్నేలు ♦ నధిక తేజ
పాణిమా చక్రమండిత ♦ పతగవాహ
యనుచుఁ బలుమారు బిలిచిన ♦ నాకతోఁడ
గానకుంటిని నీశుభ ♦ కాయ మెపుడు.

8. కో ల మే.

శ్లో॥ కదా ద్రక్ష్యే దేవం దరదళిత పంకేరుహాదృశం
వపుస్సౌందర్యాతి బలమథననీలోపమతనుమ్ ।
మదంత స్సంవాసా న్నిజవిమల సౌశీల్య గుణతః
పరం వ్యామోహం మే దదత మతులం కాలవపుషమ్॥

తే, గీ. పరమసుందర పంకజ ♦ పత్రనేత్ర
అంజనశ్యామ తనువిభా ♦ పుంజకలిత
పాణిమారక నచ్ఛల ♦ పద్మనాభ
త్రివిధ కాలాపరిచ్ఛిన్న ♦ దివ్యరూప
నిన్ను నేనెప్డు కాంతునో ♦ నీరజాక్ష.

9. కౌ శ్వ నా న్మా వ ళి.

శ్లో॥ పాదత్రయీపరిమితాం భువమేవ దేహీ
త్యాయాచ్య యస్త్రిజగతీం బలితో జహార ।
తం బాణబాహువన కృంతన బద్ధదీక్షం
కంసాంతకం సముపయామి కదేతి దూయే॥

మ. బలి మూఁడంజల నిమ్ము నేలనని యు ♦ ప్రార్థోక్తి గర్భంబుతోఁ
వలుకల్పల్కి జగత్త్రయంబు హరియిం ♦ పన్ జాలు మాయాపరా
ఖలకంసాంతక బాణదానవ భుజా ♦ కాంతార సంప్లోషణో
జ్జ్వలదర్చిఃపటలాతిభీషణహలుతా ♦ శచ్చక్ర పద్మావతీ
కలుషధ్వంసక నీ పదం బెపుడు నే ♦ గన్నారఁగాఁ గాంతునో.

10. పొ రు ం ది య మా ను రు ది.

శ్లో॥ సంశ్లిష్టార్జున భూజభంజన హరే కారుణ్యసింధో భవ
త్పాదాంభోరుహమాప్తుముత్కహృదయో ప్యప్రాప్యమత్కాంక్షితమ్।
విక్రోశామి కియచ్చిరం తవ పురో వాగ్గుంఫనై రద్య మాం
త్వత్కారుణ్య సుధారసై ర్భవదవప్లుష్టం నిషించ ద్రుతమ్॥

తే, గీ. జంటమద్దుల గూల్చిన ♦ జాణ తావ
కాంఘ్రిపద్మము సేవించు ♦ నాశ గవన
మాల్యములఁ బూని యెన్నాళ్లు ♦ మాంద్యముగను.
మొఱ్ఱబెట్టుచు నుంటినో ♦ కఱ్ఱివేల్ప.

11. పు లం బు శీ ర్.

శ్లో॥ త్రైవిక్రమక్రమణ సాధిత సప్తలోకం
నారాయణం శఠరిపు ర్హృది సన్నిధాయ।
జగ్రంథయ ద్విమల పద్మసహస్ర మస్మి
న్నేతాస్తుతీః పరికథయ స్సముపైతి నాథమ్॥

ఉ. నవ్యయశోవిశాలు నళి ♦ నప్రతిమాక్షు మితాబ్జజాండునిన్
భవ్యమతి న్నుతించి శఠ ♦ వైరి మునిప్రవరుండు భక్తి న
త్కావ్యముగా రచించిన సు ♦ గాథల వేయిటిలోన నీపదిన్
శ్రావ్యముగాఁ బఠింప హరి ♦ సన్నిధి గల్గెడు నెట్టివారికిన్.

శ్రీ మ తే శ ఠ కో పా య న మః.

శ్రీమతే రామానుజాయ నమః.

తృతీయ శతకము - నవమ దశకము.

[సొన్నాల్.]

అవతారిక :—తమను బ్రతిపాదించిన కష్టములను మున్ను పెట్టుట మాని సంసా
రిచేతనుల కష్టములకు మున్ను పెట్టుచున్నారు. కిందటి తిరువాయిమొళిలో కాలుష్యము
నొందిన కరణసమూహము గలవారై కష్టములను నెద్ది ప్రతిదినమును మున్ను పెట్టిరి.
"పరుకికళిత్తేనే" అని సర్వేశ్వరుని అనుభవించి గడించిన తిరువాయిమొళి బోధకు
"అడియార్గళ్ కుళాంగళై ఉడన్కూడువదెన్రుకొలో" అని నిత్యసూరి సంఘ
మందు బ్రవేశించుట కభిలషించినట్లు వీరు తమకు గలిగిన కష్టమును గురించి మున్ను పె
ట్టిన తరువాత నీ కష్టమునకు తోడ్పాటుని విచారించి సంసారుల వైపు చూచిరి. వీరు
పురుషార్థలాభమునకు తోడుగా నుండక కష్టమునందుకూడ దమకు తోడుగాని స్థితిలో
నున్నట్లు చూచిరి. "అరియారికు శిరియనాట్ పత్తర్గట్ । శిరియార్ శివప్పట్టార్"
అన్నట్లే సంసారులు దేవతాంతర ప్రావణ్యము, విషయ ప్రావణ్యము, శబ్దాదివిషయ
ప్రావణ్యము గలవారై యుండిరి. ఇట్టి సంసారులను జూడగా, తాను ఇట్టి బాధపడు
చున్నవాడు; దొంగలచే దెబ్బలుతిని మున్ను పెట్టుచున్న వానిని చూడగానే తన బాధ మఱ
చిపోయినట్లు వీరును తమ కష్టమును మఱచిపోయిరి. ఈయాళ్వారు పరుల అనర్థ
మును చూచి సహింపలేనివారు. తమ బాధను వెనుకకు ద్రోసి ముందు పరుల బాధను
నివారించు స్వభావము గలవారు. వీరియనర్థమును బరిహరించి వీరిని గూడ దమతో
గూర్చుకొనవలెనని యాలోచించి వీరికి పరమ హితమగు విషయము నుపదేశింపగా
వీరు దానిని వినక తమ మామూలు స్థితిలోనే యుండగా జూచి వీరిని విడిచి వీరికంటె
దమ వైలక్షణ్యమును బ్రతిపాదించుచున్నారు. శ్రియఃపతి సమస్త కల్యాణగుణా
త్మకుడు, అత్యంత సుందరుడు నగుటచే నసాధ్యాదను లేకుండ నెట్లు కవనము చెప్పి
నను దానికంతకు పాత్రుడై వీరు చెప్పిన కవనమును వినిపింపగా శ్లాఘించుటకు దగిన,
"కేట్టారా వానవర్గళ్" అనియు, "తొండర్క్కు ముదల్వన్ చెన్నాత్తిరైకళ్" అనియు
జెప్పదగిన పరిజనము గలవాడై, తనపై గవిత్వము చెప్పినవారికి "వేండిత్తేవర్ తరుం
కోతిల్ వళ్ళల్" అన్నట్లు అభిలషిత సకల పురుషార్థముల నొసంగుటకు పరమోదా
రుడై, వారి కిచ్చుట కుద్యుక్తమగు భూతైశ్వర్యము గలవాడై, చెప్పిన కవనమును వినిపిం
చుటకు వాడున్నచోటు వెదకుచుబోవ నవసరము లేకుండ "ఎంగుముళన్ కణ్ణన్"

అన్నట్లు సర్వత్ర సన్నిహితుఁడై, సులభుఁడై, కవిత్వము చెప్పినవారికి భోగమోక్షాది సకలపురుషార్థప్రదుఁడై యున్న సర్వేశ్వరుని విడిచి కవిత్వము చెప్పి వర్ణించుటకు దగిన యోగ్యత లేశమును లేని వానిని వర్ణించుచు, తలపై వెండ్రుకలు లేనివానిని ప్రశస్తకేశపాశుఁడనియు, విరూపాక్షుని పుండరీకాక్షుఁడనియు స్తుతించి పైఁగవిత్వములు చెప్పి తిరుగుచున్న వారిని జూచి, సర్వాత్మ యీశ్వరునికి శేషభూతమయి యుండఁగా నన్యార్హములైన వికారగణములచే బరులను స్తుతింపఁగూడదని హితముపదేశించినను విభీషణాదులు చెప్పిన హితమును రావణుఁడు విననట్లు వీరి హితమును వారు విన లేదు. అంత నీయాళ్వార్లు ఇట్టి మూర్ఖులమధ్య నీదేహముతో నున్న నేను భగవదర్హకరణుఁడనైతినని సంతోషించి నాకింతటి దయకుగల న్యాయస్వామిని జెప్పి తమకుగలిగిన లాభము ననుసంధించి ప్రీతితో దీనిని ముగించుచున్నారు. దీనిలో "వేయుంబోదై పుగళెల్లైయిలానై" అనునది ఈయిర్పాట్టు (ముఖ్యగాథ).

1. శోన్నాల్వారోదమ్.

శ్లో॥ కించిద్భ్రూయాం కవీంద్రాః శ్రుణుత మమవచో నిష్ఠురం వః ప్రతీయా
న్మద్వాణీ స్వాదిమాధః కృతమధులహరీ స్తౌతి నాన్యం కదాపి।
భృంగ ప్రోద్గీయమాన ద్రుమతతి లసదారామ శేషావనీధ్ర
ప్రాసాదాగ్ర ప్రదీపే జ్వలతి చ జగతాం స్వామిని శ్రీనివాసే॥

ఉ. చెప్పిన మీకు గొంచ మిది ♦ చేడ్పఁగఁ దోఁచును గాని మానకే
జెప్పెద నాలకింపు డిక ♦ శేషమహీధర వాసుఁడైన మా
యప్ప గురుండు సర్వనిగ ♦ మార్త్త వచోనిచయేద్య వైభవుం
డెప్పటికి న్వెలుంగ మధు ♦ రేక్షు సితాఘయ దుగ్ధరుచ్యమై
యొప్పెడు నాకవిత్వమును ♦ నోగుల కియ్యఁగఁబోను చూడుఁడీ.

2. ఉళనాగవేయెణ్ణి.

శ్లో॥ మత్వాఽఽత్మాన మసత్సమం జడమతే స్సంతం స్వసమ్పల్లవం
దీర్ఘస్థాయుక మధ్యవస్య జలద చ్ఛాయానుకారిస్థితిం।
దృష్ట్వాత్వం కవయః ఖలక్షితిపతిం సంస్తుత్య కిం లభ్యతే
త్యక్త్వా పంకజవాసినీ పరిబృఢం భక్తాఘ కల్పద్రుమమ్॥

శా. శాలేయంబులు [illegible] ♦ స్వర్గోహము [illegible]
శ్రీలం బైన కుమారు [illegible] ము ♦ శ్రీనాథు వర్ణించి ము
క్తిలుం దానొసగు [illegible] ♦ [illegible] తెన్నంపవన్
మేలంచున్ స్థిరముంచు [illegible] ♦ మీకేల వర్ణింపగన్.

3. [illegible]

శ్లో॥ కల్పా [illegible] తిభ్య
[illegible] త్రిం॥
[illegible]
[illegible] బ్రూంతి [illegible] దా॥

శా. కల్పస్థాయ్యసమస్త ముచ్చి నిజభ ♦ క్తిశ్రీని రక్షించు నా
కల్పంభోతిభుజంగ [illegible] ♦ [illegible] వర్ణించి మీ
రత్యైశ్వర్య మాదృశులు [illegible] ♦ [illegible] లన్
బాల్పార న్నతిసేయు [illegible] ♦ [illegible].

4. [illegible]

శ్లో॥ ముకుందా నారాధ్య స్తుతిభి రనిశం ప్రీతి వసు యు
క్తియుక్తం కాలం తత్ప్రీభవతి భవ త్ప్రే [illegible] ।
మణిచ్ఛాయా స్పష్ట త్రిదశ [illegible] విలస
త్కిరీటం శ్రీనాథం కవయత పునర్జన్మ న హి వ॥

మ. కవులారా జలబుద్బుదాస్థిరులు హా ♦ కాలుమ్మ భూయిష్ఠు ల
ధ్రువ విత్తానని మత్తచిత్తులు పర ♦ ద్రోహుల్ సరుల్వారి పై
గవిత ల్చెప్పి గడించు విత్తమది యె ♦ కాలంబు వర్తించునే
భవమం ద్యాఘ్రిసరోజు మాధవుని న ♦ ద్భక్తి న్నుతింపంగ మీ
భవము న్మాన్పియు సంగెను న్నవనమ తా ♦ భాగ్యంబు తుష్టాత్ము డై.

5. [illegible]

శ్లో॥ కిం సంవర్ధితసంకరాఘసదృశై స్సంపాదితై ర్వా ధనై
స్స్వం వాగ్బ్రహ్మ విదూష్య కుత్సితనృపస్తోత్రై ర్లపోద్యైరిహ।

దాయం దాయ మనూన సైవ భవనిధిం వాంఛాధికార్థప్రదం
దేవం శక్రమణిప్రభం కవయితుం ప్రీత్యై స్సనూగన్యతామ్॥

చ. పెరిగెడు పెంటకుప్పవలె ♦ వృద్ధివహించు ధనంబు గూర్చ మీ
కరయగ లాభమేమి ధని ♦ కాళి నుతింప భవత్ప్రయుక్తి వా
గ్భర మమృతాత్మకంబగును ♦ గావున సత్కవులార వాంఛితో
త్తరముగ నక్షయంబుగను ♦ దక్షకృపచేత నొసంగు వాని శ్రీ
వరుని భవత్కవిత్వముల ♦ వర్ణన సేయుడు మాని యన్యమున్.

6. వమ్మిన్పలసిగ్.

శ్లో॥ ప్రీతీనాఃప్రీణయాత్రాంగమయుతకవయో మాదురీశప్రణుత్యా
దృష్టో న క్వాపి లోకే విభవపరిగతాః స్థూలలక్షా ఇదానీం।
సుశ్లోకైః శ్రీ స్సువీథ త్వదభిమతిసురా స్సద్మభూశంకరాదీ
నేతద్వస్త్రస్తజాలం సకలసురమయం ప్రాప్నుయాచ్ఛ్రీనికేతమ్॥

ఉ. చేయుడు జీవనంబు కపి ♦ శేఖరులాగ శరీరవృత్తిచే
నీయొడ ధాత్రిపై ధనికు ♦ లెవ్వరు లేరది నేనెఱుంగుదున్
మీ యిలువేల్పుల స్సతము ♦ మేలు కవిత్వముచే నుతించినన్
శ్రీయుతుఁడైన మాహరికి ♦ జేరును నిక్కము నే వచించెదన్.

7. శేరుంకోడై.

శ్లో॥ విఖ్యాతాఖ్యాసహస్రం నిరవధికమహోదారకీర్తిం వినాస్యం
క్షోదిష్ఠం మర్త్యకీటం ఘనవితరణవాన్ త్వత్సమో నాస్తి లోకే।
రూపే ప్రద్యుమ్నతుల్య స్త్వమసి తవ భుజౌ భోగిభోగోపమౌ వి
త్యేవం మిథ్యావచోభి స్సహిమమరసనా స్తౌతు మీహేత భూపాన్॥

మ. నిరతాభీష్ట వరప్రదాన వికస ♦ న్నిస్తామ్య కీర్తిచ్ఛటా
స్ఫురణున్ శ్రీశసహస్రనాముని హరిన్ ♦ బోఁద్రోచి విశ్రాణనో
ద్ధరదీక్షాకలనాబ్జినీసఖసువు ♦ త్వం ధీవ యంచున్ మృషా
పరవాక్సంతతిచే నిహీనుల నుతిం ♦ పన్ జిహ్వ లెట్లాడునో.

8. శే .. న్మతి స్తు .. తో తి.

శ్లో॥ నీలోత్తుంగ [illegible] స్వయము [illegible] ప్రియుంభావ్రుత్
దార్ఘిష్ఠోరు భుజా స్తరిస్య సిరవరాం సంకీర్త్య కీర్తిం ముహుః।
కాయంచాపి జహాసతో నాహు పదం విస్తో ర్వ్యవస్థో దురితం
మానావీత్ క్షితిపా న్మదీయ మరసనా కంపు [illegible] నిధూంతరయే॥

ఉ. కోమల బాహువల్లియుగు ♦ కోమలి నీళకు వల్లభుండు న
సామమిది గాభుజా విధు న♦సంఖ్యగుణాంబుధి [illegible] చున్
బాముసు బుచ్చి నాసి పద ♦ పంకజ యుగ్మము జేరగోరు నే
నీ మనుజే ఘుసు న్పొగడ ♦ నెన్నను నేరను నాదు జిహ్వతోన్.

9. వా యో కో ం చం.

శ్లో॥ త్రియుక్తమాంగ పరిగీత గుణాంబురాశే
భుక్తించ ముక్తిమపి దాతరి చక్రహస్తే।
నారాయణే సతి సమాఖిలలోకనాథే
మజ్జిహ్వయా కథ మహం మనుజాన్స్తువీయే॥

ఉ. నారసన న్మనుష్యులను ♦ నాథులటంచు నుతించి కావ్యముల్
నేం రచియింప నొల్లను వి ♦ నిర్మల సద్గుణ వార్ధికే కవి
కారుణికుండు నైహికప్ర ♦ కామము లిచ్చుచు సూరిసేవ్య వి
స్తార పదంబు జూపుమని ♦ తద్దయు ముక్తి నొసంగు నాకికన్.

10. నిన్ను నిన్నే పలనాళ్.

శ్లో॥ నీత్వా దినాని సుబహూని శరీర మంతే
త్యక్త్వా పున ర్జనిమపి ప్రిణిహాత్య చాశు।
లక్ష్మీశ పాదసరసీజ యుగం ప్రిపిత్సో
నాహార్యంతి మే కవన మన్యజనాః పృథివ్యామ్॥

మ. చిరకాలం బతిమాత్రి బాధకముగా ♦ జేష్టించు నీ దేహమున్
బరివర్జించి జనున్మ్సరంపరను బా ♦ పన్ యత్నముల్ సేయు నే

నరవిందాక్షుని సత్కవీశ్వరుడనా ♦ కన్యుండు తుల్యుండె యా
పరమోదారుని దక్క నన్యనరులన్ ♦ బాడంగ నర్హుండనే.

11 ఏ ఱ్ఱు పె రుం పు గ ళ్.

శ్లో॥ లోకానీకాతిశాయి ప్రవిమలయశసం సూరివంద్యాంఘ్రిపద్మం
కృష్ణం తుష్టూషమాణ శ్శఠమథనముని ర్జ్ఞానభక్త్యాద్యుపేతః।
ప్రాస్త్రైషీ ద్వృద్ధి గాథాదశశతక మఘవ్రాతపల్లీలవిత్రం
తస్మిన్ శ్లోకాన్ దశైతా న్సుదృఢ మభిదధ త్పూరుషో నైతి జన్మ॥

శా. కల్యాణామిత కీర్తిశోభిత రమా ♦ కాంతాంఘ్రి సేవారతిన్
గల్యుండౌ శఠవైరి కూర్చిన లస ♦ త్కావ్యంబులో సత్సుధా
తుల్యస్పర్థుల నీ పదింటి జదువన్ ♦ గోవింద భక్తాఘుని
స్తుల్యు లాత్మనవు లెల్ల జన్మకృతమా ♦ దుఃఖంబులన్బాసెడున్.

శ్రీ మ తే శ ఠ కో పా య న మః.

శ్రీమతే రామానుజాయ నమః.

తృతీయ శతకము – పదియవ దశకము.

[శన్మం పలప్ల.]

అవతారిక :—అనుభావ్యుడగు సర్వేశ్వరుని అవతారఫలమైన విరోధి నిరసనమును, అవతారమునకు మూలమైన క్షీరార్ణవ శాయిత్వమును, అనవధికాతిశయమైన సర్వవిధ భోగ్యత్వమును, భోగప్రతిసంబంధియగు సమస్త విరోధి నివర్తకత్వమును, అర్థులు కోరిన పనిని జేయుటయు, అవతార దశయందును అతిమానుష చేష్టలు, అవతార నిర్వాహ్యమైన, లీలావిభూతి యోగమును, ఈదశయందుగూడ పరత్వసూచకమైనలక్ష్మీపతిత్వమును, సర్వప్రకార రక్షకత్వమును, సర్వాంతరాత్మత్వమును అనుసంధించి ఆళ్వార్లు ఇట్టి సర్వేశ్వరుని సర్వవిధముల ననుభవింప లభించిన నాకు వైకల్యము, విచ్ఛేదము, మనఃపీడ, క్లేశము, అప్రీతి, తల్లడబాటు, దుఃఖము మొదలగునవి యెంతమాత్రము లేవని మిక్కిలి సంతసిల్లి యీపదిపాశురములకు తదేకానుభవమే తాత్ప

శా. శ్వాసోర్మిశ్వసితము ద్గతరంగ ఫణిరా ♦ ట్పర్యంక నిద్రాసమా
శ్వాసుండై జలరాశి నుండెడు తురా ♦ షాష్ణీల దేహులన్ రిపు
త్రాసోత్పాదక చంచు శోభి పతగే ♦ ంద్రాహుత్తు దైత్యా స్తకున్
దాసీభూతసురోత్కరున్ సతతమున్ ♦ ధ్యానించు మన్నాథుచున్
వాసింజెందిన నాకికేమి కొఱత ♦ లేవెల్లు నిమ్మేదినిన్.

3. ముట్టిల్ పల్పొగత్తు.

శ్లో॥ అచ్ఛిన్నోజ్జ్వల భోగ భాజ మమలం త్రైలోక్యనాథం సుధా
క్షీరేక్షుద్రవ శర్కరాది మధురం మాల్యాంచితోరస్స్థలం।
కోటీరద్యుతి భాసితం నరహరిం స్వాంతే నిధాయాన్వహం
స్తావంస్తావ మహానుదం విరుజతో దుఃఖా న్యశేషాణ్యహమ్॥

శా. త్రైలోక్యేశుని దివ్యభోగనిరతున్ ♦ దైత్యాధిపోన్మూలనా
శీలున్ క్షౌద్రపయోగుడేక్షురసకతా ♦ పీయూషభోగ్యున్ రమా
లోలాత్మున్ దులసీస్రగంచితుని నే ♦ లుప్తాన్య సంగుండనై
ఖేలత్స్వాంతముతో భజింప నిక నే ♦ కీడుల్ నను న్బొందమున్.

4. పరివిన్ని వాణనై.

శ్లో॥ త్రాతా త్వాం సమితీతి బాణదనుజాయాశ్రుత్య సైన్యైస్సహా
యాతం సాగ్నిసుతం హరం జితవత స్సంగ్రామమూర్ధ్న్యంజసాత్।
కృష్ణస్యాద్భుతచేష్టితస్య దనుజవ్రాతాబ్జినీ దన్తినః
పాదాబ్జం సముపేత్య దుఃఖనికరం నిర్ధూతవా నస్మ్యహం॥

మ. తలపూవాడక బాణు గాతునని తా ♦ దత్తప్రతిజ్ఞుండునై
బలుపారం గుహ వహ్ని సైన్యములతో ♦ బోరాడి భూతేశు డే
బలిచేత న్సమరంబున న్విజితుడై ♦ పారె న్సురల్ నవ్వ నా
జలజాతాక్షు భజించి దుఃఖవిరతి ♦ న్సాధించితిన్ దత్కృపన్.

5. ఇడరిన్ని యేయొరునాళ్.

శ్లో॥ పూర్వం విప్రపురందరాత్మజయుతః క్రాంత్వోపరిష్టాన్బహూన్
లోకా న్స్వేన రథేన ధామ పరమం స్వీయం వగాహ్యాంజసా।

ఆదాయ ద్విజడింభకా న్నవపుష స్తస్మై పునర్దాఞ్ఛుషః
పాదాంభోజయుగం భజ న్ననుకలం నిర్ధూతదుఃఖోఽస్మ్యహం॥

ఉ॥ తొల్లి ధరామరు న్నరునిఁ ♦ దోడ్కొని పద్మభవాండ పంక్తికా
వెల్లల దాటగా రథము ♦ నే స్తరఁ దోలి నిజోరుధామమం
దెల్లెడ బర్వె సాంద్రమహా ♦ మిట్టల నై గనుపట్ట దానిలో
మెల్లన జొచ్చి యర్జునుఁడు ♦ మెచ్చగఁ దొల్లిటి రూపులోడవ
త్రిల్లెడు పుత్రులన్ ద్విజున ♦ కిచ్చిన మేటి ననారతంబు నా
యుల్లమున న్భజింప నిక ♦ నుండునె నాకు భవోత్థతాపముల్.

6. తు య రి ల్ శు డ రొ ళి.

శ్లో॥ నిత్యోజ్వల్య శుభాశ్రియం నిజవపుః కృత్వా యథావస్థితం
దుఃఖావిష్ట మనుష్య జన్మ గతవా న్సర్వస్య దృగ్గోచరః ।
కృత్వా లోకే మకంటకం విపులయ న్స్వస్యైశ్వరత్వం పరం
క్రీడ న్నందతి య స్తమేవ భజత శ్ఛిన్నాని దుఃఖాని మే॥

మ॥ నిరవద్యద్యుతిమత్స్వవిగ్రహము దా ♦ నిర్వికృయ స్థాని లని
ద్ధరపై దుఃఖపరీత మానవ వపు ♦ ర్ధారివ్రధ న్బొంది గో
చరుఁడై మర్త్యుల దృష్టికిన్ దనుజరా ♦ ట్సంహ ర్తయాచు న్ని జే
శ్వరతన్ లోకమునందుఁ జూపిన రమా ♦ ప్రాణేశు సత్కీర్తులన్
నిరతంబు న్నుతియించు నాజననము ♦ న్ని దుఃఖముం జేసితిన్.

7. తు న్బ ము మి న్బ ము మా గి య.

శ్లో॥ దుఃఖోత్పాదక పాపకర్మ సుకృతం సౌఖ్యైకసంధాయకం
స్వర్గం నిస్తుల నిర్వృతించ నరకం లోకాంశ్చ సప్రాణినః ।
యః సృష్ట్వా నిజమాయ యేదమఖిలం మోముద్యతే బాలవ
త్క్రీడం త్తస్య పదాంబుజం శ్రితవతో ధ్వస్తాని దుఃఖాని మే॥

మ. సుఖదుఃఖోద్భవ కారణంబులగుచున్ ♦ శోభిల్లు పుణ్యైనముల్
నిఖిలాజాండ గణంబులు న్నిరయము ♦ న్నిద్వంద్వనాకం బని
త్యఖ సౌఖ్యప్రవణాత్మచేతన తతుల్ ♦ తానై స్వలీలన్ రమా
సఖుఁడే క్రీడలసల్పుదద్భుజనము ♦ త్స్వాదించె నాదుఃఖముల్.

8. అ ల్ల లి లి స్బ మ్.

శ్లో॥ దుఃఖాసంపృక్త శశ్వ న్నిరవధిక మహానంద వారాం నిధి ర్య
శ్శ్రీకాంతాశ్లేష మోదీ రుచిర నిజవపు ర్ద్యోతితాశావకాశః॥
సంకల్ప జ్ఞానమాత్రా దృచయతి భువనం పాతి చాంతే చ్ఛినత్తి
ప్రాప్యాహంతస్యపాదాంబుజయుగమలునాం క్లేశ వర్గంభ వోత్థమ్॥

సీ. దుఃఖలేశామిశ్ర ♦ తుల్యశూన్యానంద ;
మందిరుండు సురౌఘ ♦ వందితుండు
పరమఖాస్పద పూర్ణ ♦ పరమ భాస్వర దివ్య ;
తేజస్సముజ్జ్వల ♦ ద్దేహయుతుఁడు
పద్మాలయాగాఢ ♦ పరిరంభ సంభూత ;
హర్షాతిశయ పూరి ♦ తాంతరాత్మ
జ్ఞానాబ్ధి మానస ♦ జ్ఞాన నిర్వర్తిత ;
విశ్వసృష్టిస్థితి ♦ విరమణుండు

తే, గీ. కనకకశిపూరః కవాట పా ♦ టన కఠోర
నిశిత శస్త్రీకృత నఖుండు ♦ నీరజాక్షుఁ
డదృష్టతావహ గుణచేష్టుఁ ♦ డై వెలుంగు
కృష్ణుఁ గొలిచెడు నాకిక ♦ కీడు లేదు.

9. తు క్క మి ల్.

శ్లో॥ శుద్ధజ్ఞాననిధి స్సపుష్పతులసీ వైకక్ష్యకాలంకృత
స్సర్వాశ్చర్యనిధానయాఽభిమతయారామామయ యేష్టంవపుః॥

ధృత్వా సృష్ట్యవనాదికంచ కురుతే సబ్రహ్మరుద్రా నిమాన్
లోకా నాత్మని లాలితం విభు మహం నిర్దుఃఖ ఏవాశ్రయన్॥

మ. అమితానంది విదీప్రకాయుడు తుల ◆ స్యాబద్ధ కోటీరుడున్
శమితాశేషసురారిసంఘుఁడు నిజే ◆ చ్ఛాత్తోరు దేహుండు సం
యమిచింత్యాఘ్రి గిరీశపంకజభవా ◆ ద్యస్వప్నులం దన్నివా
సములన్ చేతనులన్ నిజోదరమునన్ ◆ సంవర్తమందుంచి బ్రో
చు మహోదారుని పాద ముఁడగొని నే ◆ శోకంబుల న్వీడితిన్.

10. తశర్వ్యన్నిమే.

శ్లో॥ సర్వవ్యాపక నిశ్చలాఖిలజగద్ధేతు ప్రదీప్రామల
జ్ఞానం చేంద్రియ పంచకాతిపతితం సంవర్ధమానౌజసమ్ ।
భూమ్యాకాశ మరుజ్జలానల నిశానాథాది రూపం పరం
కృష్ణం శ్రీసఖ మాశ్రితోహ మధునా క్లేశోత్కరం సంస్మృతేః॥

సీ. సర్వకాలంబుల ◆ సర్వదేశంబుల ;
వ్యాపించి నిశ్చల ◆ త్వమున నుండు
పరిమిత గ్రాహ్యాళు ◆ పంచేంద్రియజ్ఞాన ;
బాహ్యుఁడై సూక్ష్మరూ ◆ పమున నుండు
ఇద్ధతేజఃపుంజ ◆ సిద్ధమంగళకాయుఁ ;
డఖిలలోకంబుల ◆ కాదికర్త
పంచభూతంబులు ◆ పద్మాప్తచంద్రులు ;
తానమైదీపించు ◆ మానవేద్యుఁ

తే, గీ. డద్భుతావహ గుణచేష్టుఁ ◆ డై వెలుంగు
శౌరి పాదాబ్జ యుగళంబు ◆ జేరి నేడు
వీతదుఃఖుఁడనైతి నీ ◆ పృథివియందు
సర్వ విధముల నాకింక ◆ సాటి యెవరు.


11. కేడిల్ విళుప్పాగల్.

శ్లో॥ నిర్దుష్టామలకీర్తిలిప్త సకలబ్రహ్మాండ మఙ్జోదరం
స్తుత్వా శ్రీశఠకోపమాని రకరోద్య త్పద్యసాహస్రకం।
తస్మిన్నేత దనూన పద్యదశకం భక్త్యా పఠంతః పరం
ధామావిశ్య జగత్త్రయైకవిభుతాం సంప్రాప్య హృష్టా స్సదా॥

మ. హరికల్యాణగుణోత్కరస్తుతి భవ ♦ ద్ధర్షావిల స్వాన్తుఁడౌ
కురుగానాథుడు శ్రీశఠారిముని వా ♦ గ్గుంభంబులోఁ గూర్చియి
ద్ధరణిన్నిల్పిన సత్ప్రబంధమున న ♦ ర్ఘ్యంబైన యీ పద్యముల్
పరమశ్రద్ధఁ బఠించువారు పరునిన్ ♦ బ్రాపించి విశ్వక్షమా
భరణైకాతపవారణప్రభుతలో ♦ భాసింతు రెల్లప్పుడున్.

శ్రీమతే శఠకోపాయ నమః.

తృతీయశతకము సమాప్తము.



శ్రీమతే రామానుజాయ నమః.

ఆంధ్ర గీర్వాణ శఠకోప సహస్రము.

—♦ చతుర్థశతకము. ♦—

మొదటి దశకము.

[ఒరు నాయకమాయ్.]

అవతారిక :—క్రింది మూడుశతకములచే ద్వయమునందలి పూర్వఖండార్థము వివరింపబడినది. ఇటుపైనున్న మూడుశతకములచే యుత్తరఖండార్థము వివరింపబోవు చున్నారు. క్రింది మూడుశతకములచే చెప్పబడిన పురుషార్థమును సాధించెడు నుపాయమును మొదటిశతకమునఁ దెలిపినారు. దీని తెలియనివారే ఈ సంసారులగుచు విషయ భోగమ్ములయందు పోవుచున్నారు. క్రిందితిరువాయ్మొళియందు శ్రీభగవదనుభవమున విరక్తి కలిగినది. తాము కోరినదానికి విరుద్ధముగ ... దీప్తి సంపన్నులై యున్నారు. సంసారిచేతనుల జూచి "మీరు గ్రహించిన విషయములు నీచములు గావున వానిని బరిత్యజించి శ్రియఃపతి నాశ్రయింపుఁడు" అని పరోపదేశప్రవృత్తులై నారు. "తీయుమిన్ ముత్తన్" అనుదానియందు "శొన్నాల్విరోదమ్" అనుదానియం దును పరోపదేశమునే చేసినారు. ఈ తిరువాయ్మొళియందు బరోపదేశప్రవృత్తియే. ఈయన్నింటియందు నన్నియర్థములు నున్నను నారోగ్యాదులయం దోషము యర్థము ప్రధానముగా బ్రతిపాదింపబడినవి. "తీయుమిన్ ముత్తన్" అనుదానియం దితరవిష యనైశ్వర్యపూర్వకముగా సర్వేశ్వరుని భజింపు డని చెప్పియున్నారు. "శొన్నాల్ విరోదమ్" అనుదానియందు భగవన్నతిరిక్తులైన యీశ్వరాభిమానులచే బరులను నుతింపక సర్వేశ్వరుని నుతింపుడని చెప్పియున్నారు. పూర్వోక్తమైన తిరువాయ్మొళి యం దీసంసారిచేతనులు ధనాదులకొఱకు నితరులను స్తుతించెదరు గాని వారిచ్చు దవ్య మల్పాస్థిరత్వాదిదోషబహుళమై యుండుటచే బరిత్యాజ్యమనియు నాత్మలాభ మత్యురుపాధకమనియు నిట్లు ఐశ్వర్యకైవల్యములు నీచములనియు నుపపాదించి సర్వేశ్వరుఁడు సమస్తకల్యాణగుణాత్మకుఁడు సర్వాపేక్షితప్రదుఁడును గావున క్షుద్రవిష యములను విడిచి భగవంతుని భజింపు డని భగవత్సమాశ్రయణమువలన గలుగు మంచి ని బ్రతిపాదించినారు. సంసారిచేతనులు దాంతులై తమయొద్దకు వచ్చి "అయ్యా!

మాకు హిత ముపదేశింపుడు !" అని వేడుకొనగా నిట్లాల్గ్వారు హిత ముపదేశించిన వారు కారు. పిదప, విభీషణాళ్వాను రావణునికి హిత ముపదేశించినట్లు నీరు నుప దేశించినారు. "న నశ్యంతి ముపేక్షేయం ప్రదీప్తం శరణం యథా" అన్నట్లు, కాలిపో వుచున్న యింటిలో నొకమూలనైన దరుక్కొనేమోయని యూర్పుబోవు వానివలె వినాశో న్ముఖుండవైన నిన్ను పేక్షింపలేను' అని విభీషణుడు చెప్పెను. దీనిలో మొదటి పాశురమే ముఖ్యగాథ. (శయిర్పాట్లు.)

1. ఒరునాయకమాయ్.

శ్లో॥ యే రాజానః పురేమా మవికలవిభుతాశాలినో ఒశాసు రుర్వీం
తే కాలాత్ క్షీణభాగ్యా బహుళి నిశితి మావ్యాప్తర ఖ్యాసుపుర్యాః।
భిక్షా మాటాట్యమానా శ్శకలితపిశరా నీలశున్యాచ దష్టా
లోకైర్దృష్టా స్త ఏతే ప్రకటమిహ తత శ్శ్రీశ మేవాశ్రయధ్వమ్॥

శా॥ సర్వోర్వీవలయంబు నేకధవళ ♦ చ్ఛత్రాధిపత్యంబుగా
గర్వోద్రిక్తత నేలినట్టి ధరణీ ♦ కాన్తాళ్ళు నీదష్టప
త్పర్వ ల్భగ్నకపాలు ల్లెల్లరు గనం ♦ దారమ్మయి న్భిక్షకై
పర్వ ల్వెట్టుటఁ గంటి మిమ్మహిని మీ ♦ భాగ్యేన్నతిన్నమ్మ కా
శర్వస్తుత్యు హరి న్భజించి కనుఁడీ ♦ సంసారదుఃఖాన్తమున్.

2. ఉయమిన్ తిరుక్కోణన్ను.

శ్లో॥ ప్రాప్తయోర్యాపాయనానిప్రభవ ఇతి జనైస్సేవితా శ్చైకదా యే
తే జీవన్తస్స్వదారా స్పరపురుషగృహీతాన్సమీక్ష్యాథహిత్వా।
గత్వాఽరణ్యాంశరణ్యాం సముపగతశుచ స్సంమ్రియేరన్నిగూఢం
తన్నాస్త్యల్పంచ సౌఖ్యంద్రుతమఖిలగురుం శ్రీశమేవాశ్రయధ్వమ్॥

మ॥ కరమర్పించి కృతార్థులై బ్రతుకుఁడీ ♦ త్వన్మజానులంచున్మదో
ద్ధురత న్భావలయంబు నేలిన సమి ♦ ద్దోర్వీక్రము ల్భూపతుల్
పరభూపుల్ నిజకాన్తల న్గొని రమిం ♦ పంజూచి నవ్రీడులై
ఖరరశ్మిద్యుతిదుస్సహాటవి మహా ♦ కష్టంబు పాలౌదు రా
నరహర్యత్ము భజింపుఁడీ సిరులకు ♦ న్నాశంబు చేకూరెడిన్.

3. అడిశేర్మడియన రాగి.

శ్లో॥ నమద్వసుమతీపతిప్రకరరత్నకోటీరస
గ్వలిప్తచరణాంబుజాః పటుహానాదిశాపాంగగాః ।
ధరాతలపరాగవత్క్వనవినేతు గత్రిమాత్రం
తతో భజత మాధవం కుసుమమాలయా భూషితమ్॥

మ. ధరణీనాథకిరీటరత్నసికమ ♦ త్పాదాననుల్పారికా
మురజాదిధ్వనితాంగణాల్ పఠనముల్ ♦ లోస్త్రితిపం గొన్నాళ్లకున్
ధర ధూళిసముల్లై నటించుటగనన్ ♦ స్థైర్యంబులే దేరికిన్
హరపాదాంబుజమాశ్రయింపుఁడిఁకమీ ♦ కద్దాని మోక్షంబగున్.

4. నినైప్పావ్వగిల్.

శ్లో॥ సంఖ్యాతీతయుగేషు సర్వధరణీచక్రం పరిశాసిత్వ త్రితా
రాజానస్సకలా ఇవ దధతి పే సంఖ్యాతిగాస్స్వర్గతాః ।
ఐశ్వర్యే క్షణభంగురే రుచిమతస్సంత్యజ్య మత్తద్విపా
స్వ్యచ్ఛేత్తుః పదపంకజం భజత వో భద్రేయది స్యాత్స్పృహా॥

మ. గతకల్పంబుల సర్వభూపులు మహా ♦ త్యంతర్యంబుతో నేలి స్వ
ర్గతులైనట్టి మహీశు లెన్నగ ననం ♦ ఖ్యాకుల్పయోరాశిసై
కతరేణుప్రకరంబుమాడ్కి నిలఁ ద ♦ త్కాలావ్యయస్థానసం
గతలింగంబులు సైతముం దెలియ ♦ క్యంబౌన దానన్మదా
తతమాతంగవిభేదిపాదయుగమున్ ♦ ధ్యానింపుఁ డెల్లప్పుడున్.

5 పణిమిన్ తిరువరుళ్.

శ్లో॥ శ్రీభిస్సాకం పుష్పశయ్యాసు పూర్వం
చికీర్షదుర్యే భూమిపాలాస్తవైవ ।
ధృత్వా చీరం పర్యటేయు నిరస్తా
స్తాభిస్తస్మాచ్ఛ్రిత మేవాశ్రిధ్వమ్॥

చ. నిరుపమసుందరాంగులగు ♦ నీరజనేత్రలతో సుమనస్స్రజా
స్తరణములందు బుష్పశర ♦ చాపలవశ్యమనస్కులై నిరం
తరమును గేళిసల్పు వసు ♦ ధాపతు లెందరో దీనవృత్తిఁ గ
చ్చరవసనంబులం దిరుగ ♦ సారెకు జూచెద మయ్యయో సిరుల్
స్థిరములుగావు గాన మది ♦ శ్రీవరు నామముల న్స్మరింపుఁడీ.

6. వా ర్బ ం దా ర గ ర్థ.

శ్లో॥ భోజంభోజం రాజ్యభోగా నసమృద్ధా
న్భ్రష్టా స్సర్వే బుద్బుదౌఘా ఇవాత్ర ।
నాస్త్యేవాస్మా చ్ఛాశ్వతీ నిర్వృతి ర్వో
దాసీభూతా శ్శ్రీశ మేవాశ్రయధ్వమ్॥

తే. గీ. సుఖులమనువారి సుఖముల ♦ జూచి యరయ
నీటిబుగ్గలవలె నవ్వి ♦ నిలువ వెపుడు
కాంక్ష గలదేని నిత్యసు ♦ ఖంబు బడయ
వార్ధిజేశుని దాసులై ♦ వర్తిలుండు.

7. అ మి న్ న వై.

శ్లో॥ ప్రియాణాం చాటూక్త్యా కనకకశిపౌ మద్రసయుతం
స్వదిత్వా మృష్టాన్నం యదయు రవనిపాః పూర్వ మిహ యే ।
తఏవ ప్రక్షీణప్రథితవిభవా భిక్షణపరా
భవేయు స్తస్మాద్వ స్సతతభజనీయో మురరిపుః॥

తే. గీ. ప్రియసఖులతోడ హేమపా ♦ త్రికలయందు
మృష్టభోజనపరులైన ♦ మేదినీశు
లొక్కకబళంబు బెట్టుమా ♦ యెక్కువనుగ
ననుచు భైక్షంబు జేకొందు ♦ రస్థిరములు
సిరు లటంచును గొలువుఁడు ♦ శ్రీశు నెపుడు.

8. కులాంగనా విరక్తి ప్రకటన.

శ్లో॥ కాంతాద్యైర్విషయై ర్మనోజ్ఞ మహితై ర్భోగై ర్విచిత్రై రపి
వ్యాప్తా యే క్షితిపా నరేంద్రసహితా స్సంప్రాప్తభోగా శ్చిరమ్।
శ్రీశాంఘ్రిద్వయభక్తిహీనమనసా క్షీణాః పరిభ్రష్టశ్రియ
స్సర్వే తే వ్యసనం గతా స్సమభవంస్తస్మాద్భజేచ్ఛ్రీహరిమ్॥

చ॥ వితరణశీలు లత్యధికు ♦ వి స్తృతకీర్తులు వెలింగినన్
శ్రితజనపాలకుల్ మహిని ♦ జేసి భుజించినవారు భోగముల్
క్షితిని నివృత్తినొందు నిన ♦ సిద్ధము నిత్యమహావిభూతి సం
మతముగ నేసి దేవపతి ♦ మాన్యుని నాగశయానుఁ గొల్వఁడే.

9. పడిమన్ను వల్లభన్.

శ్లో॥ భోగైశ్వర్యరుచిం సమానస మహో త్యక్త్వేంద్రియగ్రామకం వశే
నీత్వాఽరణ్య ముపేత్య యోగ్యరతయః కృత్వాఽపి తప్తం తపః।
ఆవృత్తిం పునరేవ తే యయు రనాశ్రిత్యాసురేన్ద్రాధిపం
తస్మాత్ శ్రీధరస్య పాదయుగళే సేవాభిలాషోఽస్తు వః॥

ఉ॥ కాలలనాటి భూములును ♦ దత్పదనామ్బరభూషణాదిస
ద్భాతిఁ బరిత్యజించి జిత ♦ భోగత సింద్రియముల్ జయించి ని
ర్వృతి నరణ్యమందు వన ♦ వృత్తినిఁ గృచ్ఛ్రతపంబు సల్పి నీ
చేతను లొందునాకమును ♦ శ్రీహరి మాయను గానఁ జిత్తభూ
తాతనుఁ గొల్వ నిత్యమగు ♦ ధామము మీఁదు లభించుఁ జెప్పెదన్.

10. కులగణగ.

శ్లో॥ పరిత్యజ్యాత్మమనశ్శైర్యపయుత స్తద్యోజయిత్వాఽత్మనా
సంత్యజ్యాఖిలవాసనా హ్యధిగతా స్వాత్మానుభూతిశ్చ యైః।
తేఽపి శ్రీశపదారవిందవిముఖాశ్చే న్నాప్నుయు స్తత్పదం
తల్లిప్సా ముపహాయ సన్తతనయం ధ్యాత స్తుపీతానిశమ్॥

సీ. అభ్యాసపాటవం ♦ బమరంగ మనమును
విషయవర్గమునుండి ♦ వేరుసేసి
జ్ఞానస్వరూపమై ♦ నద్వైన ల్వ్యాపించు
నాత్మతో స్వాప్తంబు ♦ నంటఁగలిపి
నిరతానుసన్ధాన ♦ నిష్ఠుఁడై సర్వంబు
బోనాడి యాత్మను ♦ భూతి యొనెడు
కైవల్యమున మోక్ష ♦ భావనజేసెడు
జ్ఞానికైనను కంజ ♦ నాభుపాద

తే. గీ. మాశ్రయింపక యుండిన ♦ నల్పవూరు
షార్థములఁ గల్గు రుచి గాన ♦ నబ్జనేత్రు
పాదకైంకర్యనిరతులై ♦ పరిఢవిల్ల
గ్రమ్మరని ముక్తి మీకగుఁ ♦ గరగతంబు.

11. అఃగదేయుద్యా.

శ్లో॥ సాధీయాన్ స్మృత్యుపాయ స్త్వయమితి హరిపాదార్చనాయోగ్య
పుష్పారామాంచచ్ఛ్రీనగర్యాః పతిరసురరిపోరుత్సహా
స్రం వ్యతానీత్ । తస్మిన్ శ్లోకాన్ దశైతా ననుదిన మిహా
మే శ్రద్ధయావర్తయేయు స్తే తీర్త్వా దుఃఖవార్ధిం నిరవ
ధిక సుఖార్ణోధిమగ్నా భవేయుః॥

మ. అగు నుజ్జీవనసాధనంబనుచు పు ♦ ష్పారామవాటీలస
న్నగరీశ్రీకురుకానివాసి శఠజి ♦ న్నాథుండు సద్భక్తితో
ఖగరాడ్వాహనుపై రచించిన మహా ♦ గాథాసహస్రంబులో
నగునీపద్యములంబదింటఁజదువన్ ♦ యాప్యంబులౌ దుఃఖముల్

శ్రీమతే శఠకోపాయ నమః.

శ్రీమతేరామానుజాయనమః.

చతుర్థశతకము - రెండవదశకము.

[పాలనాడై.]

అవతారిక :— రామవిశ్లేషసమయమున భరతాళ్వాను లెట్లు మొదలి
ట్టిరో అట్లులే యీయాళ్వార్లు "ముడియానే" అను తిరువాయిమొళ్లిలో గలుషీ
కృతకరణగ్రామములై సర్వేశ్వరుని దర్శనాపేక్షచే మొరయిడిరి. సంసారిచేతనులుక్షుద్ర
ప్రయోజనములకొఱకు మొఱలిడుచుండగా యీయాళ్వార్లు మిగుల పరితాపమునొంది
నేనట్లుగాక సర్వేశ్వరునికొఱకు తపనము గలవాడనై యోగ్యుడనై యున్నానని
సంతసిల్లిరి. అంతియకాక భగవద్విషయమునందు శైథిల్యమని "నోన్నాల్విరదం"
అను తిరువాయిమొళ్లిలో పాడియున్నారు. తక్కిన చేతనులందఱు తమతమ మన
స్సులను ఐశ్వర్యకైవల్యములందుంచి, లోకులెట్లు అనర్థములను బొందుచున్నారో జూచి
వాని అల్పాస్థిరత్వాది దోషములను, సర్వేశ్వరునందు పరమభోగ్యత్వాదియున్న ప్రకా
రమును, ఇంద్రాదిపురుషార్థములను విడిచి సర్వేశ్వరు నాశ్రయించుడనియును "ఒరు
నాయకం"మందు పాడియున్నారు. ఒకకాలమందు సంబిళ్ల గారు "తిరువొరునాయకము"
పాడించినవారే 'తొల్లైఅంబలమిముగిల్' కూడ పాడించినారు సుమండీ. శ్రీభట్టర
వులు దీనిని బాగుగా నాలోచింపవలయును" నని సెలవిచ్చుచున్నారు. కాగా నీమూడు
తిరువాయిమొళ్లులచే వీరు చేసిన పరోపదేశము చేతనులను దిద్దుట కుపయోగింపక వీరికి
భగవద్విషయమందున్న తృష్ణను మఱింత హెచ్చుచేసెను. అదియెట్లనగా నితరవిషయ
ములయందున్న దోషములను భగవద్విషయముయొక్క నైరత్యమును జూపించి "ఇత
రవిషయపరిత్యాగపూర్వకముగా సర్వేశ్వరు నాశ్రయించుడు" అని యుపదేశించినారు.
ఆయుపదేశము సంసారిచేతనులకు ఫలింపక వీరికి మఱింత భగవద్విషయమందు వైశద్య
మును బుట్టించుట కుపయోగించినది. విభీషణాళ్వాను రావణునకు, ప్రహ్లాదాళ్వాను
హిరణ్యకశిపునకుం జెప్పిన హితము వారి కుపయోగింపక విభీషణప్రహ్లాదుల కుపయోగిం
చినట్లు 'మిన్నిడైమడవార్', 'నోన్నాల్విరదం', 'ఒరునాయకమ్' అనునీ మూడుతిరు
వాయిమొళ్లులలోను పరులకు వీరుపదేశించిన హితము వారియందు కార్యకరము గాక
గాబుదీసిన చేను శతశాఖముగా పెరిగినట్లు వీరి భగవద్భక్తిని వృద్ధినొందించినది.
"ముడియానే" అనుతిరువాయిమొళ్లియందు వీరికిం గలిగిన తృష్ణ గసాంతరములచే నభి
భూతమైయుండెను. అది మరల దేశకాలములచే విప్రకృష్టమైన సర్వేశ్వరుని ప్రకా

రమును తత్తద్దేశకాలవిశిష్టముగా నిప్పు డిప్పుడే అనుభవింపవలయు నని కోరిక గలి గించుటచే అత్యంత శోకగలవారగుట. వీరమనోరథము వెంటనే ఫలింపక పోవుటచే నత్యాశ అవస్థాంతరమును బుట్టింపగా పర్యాయ్యయసితోఁ గలసి యుండవాడిన యుక్తి పిరాట్టి దశ నొంది సంభాతిమోహులై; వీరదశ ననుసంధించుచున్న తల్లి దేశకాలములచే విప్రకృష్టమైన వాని స్థితిని తద్దేశతత్కాలములచే విశిష్టములుగాఁ జేసి యిప్పుడే నాకు నవి వాని ననుభవింపవలయు నని కోరుచున్న దని తల్లి చెప్పినట్లు తిరుదశను వీరు పర లకఁ జెప్పుచున్నారు. ఓతఁడు శక్తిమంతుడని తెలిసినవాడు గావున భీమసేనుఁడు మారుతిని జూచి నీవు మునుపు సముద్రమును దాటిన గాధను నాకు సారిగ గనఁబరచుమని యడిగినట్లు ఈయాళ్వార్లనెడు నాయికయును భగవచ్ఛక్తి నెఱిఁగినది గావున తన చపల త్వముచేతను, తన ప్రేమ సౌశీల్యముచేతను గతకాలమున గున్న వాని నన్నిటి నిప్పుడే అనుభవింపవలెనని కోరుచున్నది. ఇటులా "పాలనాఁడు" అనునది ఈయిద్దాట్టు (ముఖ్యగాథ).

1. పా ల నా ఁడు.

శ్లో॥ డింభీభూయ నిగీర్య సర్వజగతీం న్యగ్రోధపత్రాంతరే
నిద్రాణస్య చిరం లయోదధిజలే ప్రోద్భూతకీర్తే ర్హరేః ।
చంచద్భృంగనిఘృష్టపాదతులసీ మేషా జిగృక్షత్యహో
ముంచంతీ ముహురశ్రుసంతతి మహో హా త్యక్తలజ్జా సఖీ॥

ఉ. బాలకుఁడై జగంబులను ♦ భక్షణసేసి నిరస్తఖేదుఁడై
బాలవటపత్రవాళమున ♦ బండిన శౌరి పదాంబుజద్వయిన్
దాలుచు గంధయుక్తతులసీ ♦ దామ మటంచుఁ గృతిప్రలాపయై
తాలిమిదూలిమూర్ఛఁగొను ♦ దద్దమదాత్మజ యేమిసేయుదున్.

2. వ ల్లి శే ర్ను ణ్ణి డై.

శ్లో॥ అభాగ్యాయాః పుత్రీ మమ వరతను గోపనిచయే
పురా రాసక్రీడాం పరికలయితుః కైటభరిపోః ।
పదాబ్జాతద్వంద్వే నిహితతులసీదామ సతతం
స్మరన్త్యాస్తే నాన్యన్మనసి కురుతే కిన్వద మహో॥

ఉ. గోపవధూకదంబములఁ ♦ గూడి విశృంఖలవృత్తి చిత్తభూ
చాపలము ల్ఘటించి రభ ♦ సంబుగ రాసము బన్నినట్టి యా
గోపకుమారు పాదములఁ ♦ గూర్చిన సత్తులసీస్రజంబు దు
ష్ప్రాపమటంచు నార్తిగొను ♦ పాపము నాటెనుజాత దీనతన్.

3. పాపియత్వేద.

శ్లో॥ వేదత్రయీవిమలసూక్తకదంబముచ్చై
రుచ్చార్య దేవమునిభిః పరిణూయతే యః ।
తస్యాంఘ్రియుగ్మతులసీ మియమాప్తకామా
విక్రోశతి ప్రతికలం దుహితా మదీయా ॥

తే. గీ. విబుధమునిపుంగవులు గూడి ♦ వేదసూక్త
విస్తరంబుల వినుతించు ♦ వేదవేద్యు
నగుణపంకజసదృశాంఘ్రి ♦ నలరుచున్న
తులసిఁ గోరుచునుండె నా ♦ తోయజాక్షి.

4. కోదిలవణ్స్వగళ.

శ్లో॥ యస్యానన్తగుణార్ణవే గుణలవం భక్త్యైకమాదాయ తం
ధ్యాయన్తస్సముపాసకా విదధతే వాదాన్ గుణోత్కర్షతః ।
తస్యాశేషసురార్చితపదామ్భోజస్య పాదద్వయీ
విన్యస్తాం తులసీం మదీయదుహితా లాలస్తి నక్తందివమ్ ॥

తే. గీ. కోరి యెవ్వాని కల్యాణ ♦ గుణములందు
నొక్కొకగుణంబు నుతియించి ♦ యెక్కుడిదియె
యనుచు భక్తులు వివదింతు ♦ రట్టిహరిని
పాదతులసిని గోరు నా ♦ పడతిమిన్న.

5. తొళిశేర్పినై.

శ్లో॥ నీళాకరగ్రహణకౌతుకసన్నచేతా
యస్సప్తశాక్వరగణం ప్రమమాథ దోర్భ్యామ్ ।

తస్యాంఘ్రియుగ్మతులసీ మధిగన్తుకామా
మత్పుత్రికేయ మనిశం కృశతా ముపైతి॥
తే, గీ. మృదుమృణాళభుజద్వయ ♦ మీననేత్రి
నీలఁ బెండ్లాడ శాక్వరి ♦ నివహ మొక్క,
పరినడంచిన శ్రీకృష్ణు ♦ పాదతులసిఁ
గోరి శైథిల్యమొందు నా ♦ కోమలాంగి.

6. మూ ద ర్శా మ ణ్కా సం దై.

శ్లో॥ ప్రళయజలధిమగ్నాం యో మహీ ముద్ధిధీషుః
స్స్ఫురదురుకిటికాయః ప్రాదురాసీ త్ప్రయోధా।
పరిమళభరితాయై తస్య పాదార్పితాయై
ప్రజతి మతివిమోహం శ్రీతులస్యై సుమేయమ్॥
తే, గీ. ప్రళయపాథోధిజలమగ్న ♦ వసుధఁ ద్రొల్లి
పోత్రియై దంష్ట్రఁ దాలిచి ♦ పూర్వపు గతి
బొందుపఱచిన శ్రీకృష్ణు ♦ నందమైన
పాదతులసినిఁ గాంక్షించి ♦ పంకజాక్షి
పలవరించుచు నుండె నా ♦ పాప మేమొ.

7. మ డ ం దై మై.

శ్లో॥ పద్మాలయాకుసుమదామవిరాజితోరు
వక్షస్స్థలస్య వికచాంబుజలోచనస్య।
పాదద్వయార్పణలసత్తులసీస్రజం మే
పుత్రీయ మాప్తు మభివాంఛతి కిం కరోమి॥
తే, గీ. సుందరాంగిసరోజాత ♦ మందిరయగు
తరుణి మాలిక గల యుర ♦ స్స్థలమునందు
వెలుగు పద్మాక్షు పాదాబ్జ ♦ విధృతమైన
తులసిపై వాంఛ నాపుత్రి ♦ కలిగియుండు.

8. కొమ్ముపోల్కి దై.

శ్లో॥ పంక్తిగ్రీవపురీం మహాభాగ్రనిశిఖావ్రిగ్భరన్నై శ్వానర
జ్వాలాయాం జుహావాంబభూవ జనకి స్వాత్మసుతాం యః పురా।
తస్యాంఘ్రిద్వయమండనాం మధురిపోః కీలుబ్ధాళిసన్నాదితాం
మాలాం శ్రీతులసీమయీం మమ సుతా లబ్ధుం సదాకాంక్షతి॥

తే, గీ. కూర్రిరనారాచపాతకి ♦ స్ఫారకీల
సుహుతరావణనగరుని ♦ శోభమాన
పాదతులసీస్రజంబుపై ♦ బంగిజాత్కి
యాంశగాన నేమి సేయుదు ♦ నతివలార.

9. సంగై మీసీఅరుమ్.

శ్లో॥ ఆర్యా మే భవతీభిరప్యధిగతాః పుత్రోఽస్య న క్వాఽపి కిం
మత్పుత్రీసదృశీ సదా మురరిపోః కేశాను చక్రం దరం।
తత్పాదాబ్జనివేశితాం సుమమయీం మాలాం లపంత్యన్వహం
కావా మే ప్రతిపత్తిరత్ర భవతీ రభ్యర్థయే భణ్యతామ్

తే, గీ. అమ్మపిల్లల మీరలో ♦ యమ్మలార !
కన్నవారలు గారటే ♦ కలదె యిట్టి
చింత లెందైన నాపుత్రి ♦ విష్ణుదేవు
శంఖచక్రంబులనియును ♦ శార్ఙ్గమనియు
దులసిదామం బటంచు వా ♦ పలముఁబూని
పలవరించుచు నున్నది ♦ పగలురాత్రి.

10. ఎన్ శేయ్ గే నన్నై.

శ్లో॥ నైవ స్థితా వచసి మత్తనుజా కిమత్ర
కుర్యా మహం వదత మే ప్రియదారికా స్స।
శ్రీకృష్ణపాదతులసీం స్తనమండలే స్వే
ధర్తుం వహాత్యతితరా మభిలాష మేషా॥

తే, గీ. ఏమి సెప్పుదు నాముగ్ధ ♦ కోమలాంగి
వశము దప్పెను నాకిఁక ♦ వనితలార
జలజనేత్రుని యురమున ♦ నలరుతులసి
మాలఁ జన్గవపై నిడ ♦ మనసు జెందె.

11. మెలియునోయ్ తీర్పుమ్.

శ్లో॥ స్వాంఘ్రి శ్రితార్తిహరణస్య హరే గుణౌఘం
స్తుత్వాఽమలం య దశరోచ్ఛ్రతజిత్సహస్రమ్ ।
తస్మిన్నిదం దశక మాదరతః పఠేద్య
స్తైనైవ సూరిపరిషత్పద మాప్యతే హి॥

మ. నిజవిశ్లేషరుజాపనోదనపరు ♦ న్నీరేజపత్రాక్షు స్వా
మజనంత్రాతను సన్నుతించిన యశో ♦ మాన్యుండు సత్కేసరి
స్రజముం దాల్చిన శ్రీశఠారిమునిచే ♦ సంగృబ్ధమౌ వేయి నీ
వృజినచ్ఛిద్దశకంబుఁ బాడ దివిష ♦ ద్బృందాప్తి చేకూరెడిన్.

శ్రీమతే శఠకోపాయ నమః.

శ్రీమతేరామానుజాయనమః.

చతుర్థ శతకము - మూఁడవ దశకము.

[కోవైవాయాళ్.]

అవతారిక :—సర్వదేశసర్వకాలములయందు జరిగిన తనచరిత్రముల నన్నింటి నిక్కాలమందే కని యనుభవింపవలయునని గాఢతృష్ణ నొందిన యీయాళ్వార్లు తనకు లభించుటచే సర్వేశ్వరుఁడు వీరిసత్తయే తనకు ధారకమగునట్లు వర్తించి తన పత్నిణియు త్వగుణమును గనఁబర్చగాఁ జూచి తాము మనోరథించిన దంతయు లభించెనని సంతసిల్లి యనుభవించిరి. దీనిని మనపూర్వులు మూఁడు విధములుగా నిర్వహించిరి. ఎట్లనగా—
1. "చందమామను దెచ్చి తనచేతిలోఁ బెట్టుమని యేడ్చు బాలునికి టెంకాయ నిచ్చి

వానియొద్దకు పోవ్వునవాఁ[illegible] పర్యాప్యానుఁడును [illegible] కొంచనాఁడి నెట్టి గుణాంతరము [illegible] సంతసిల్లి[illegible]." అని ఎంబారు నిర్వహించిరి. 2. "[illegible] యుతిగించి వచుగించుచి నవాఁ [illegible] తిరునాళ వాఁడు [illegible] అట్టులే [illegible] కౌసల్య, స్వామి యెర న్యాయునకు [illegible] ! [illegible] గయుండిఁజా అను. [illegible] స్వామి— తల్లీ! నీవు [illegible] చూచి [illegible] మాటలు [illegible] కౌసల్య [illegible] చేసి మరలివచ్చినది. కృష్ణుడు [illegible] గతసందేహా,' అని [illegible] వరయ్యను." అని తిరుమలనం బిగారు సాదించిరి. 3. "కాలత్రయమున [illegible] తత్త్వత్రయము నిప్పుడే అనుభవింపవలెనని అళ్వార్లు [illegible] నిశ్చయించుకొని [illegible] కాలానుభవమునకు [illegible] వచ్చిరి" అని భట్టరువారి నిర్వాహము. ఈ దశకమునకు [illegible] "[illegible]" అనునది తయిర్పొట్టు (ముఖ్యగాథ).

1. కో వై నా యో న్.

శ్లో॥ నిఖాపాణిసరోజపీడనరత స్సప్తోక్ష కాన్ యోఽవధీ
ద్వ్యః కాలానలసన్నిభై శ్శిగిశితై స్త్రైర్లంకా మధాక్షీత్త్రిధా।
యోఽభాంక్షీ ద్దనుజాంశసమ్భవ మిభం తస్యాహ మర్చావిధా
నాపేక్ష్యో వ్యతిసీసుమాభవపుష స్స్వ్య చ్ఛందనం మే మనః॥

సీ. బింబోష్ఠినీలను ♦ బౌద్ధాను ప్రీతితో
సప్తవృషంబుల ♦ జక్కుఁజేసి
సాలశోభితలంక ♦ బాలించు రావణు
బాణాగ్నిశిఖల ని ♦ ష్ప్రాణుఁ జేసి
దుష్టరాజన్యసం ♦ దోహదుస్సహభరా
క్రాంతమా పృథ్వీభా ♦ రంబు నుడిపి

భద్రజాతిసముల్లో • భద్రసామజదన్త
ముసలబాహులబలమున • బెరికినైచి

తే, గీ. తేజరిల్లెడు నిను మున్ను • బూజసేయ
సుకృతలేశంబు లేదని • సుగ్రుక్క నాదు
మనము నల్లగిసెనన్వ సి • తనుపునసుమ
బూయు చందన మగు మహా • పురుషవర్య.

2. పూ శం శాం ద స్తం జ మే.

శ్లో॥ ఈశస్య ప్రియమే నిగీర్య పృథక్సం భూయోపి నిష్ఠీవత
శ్రీమన్మూర్తిముతో భవే న్మమ మనః పాటీరపంకః పరం।
సూక్తి ర్మద్గ్రథితైవ తస్య సుమనోమాల్యం తథైవామలం
కౌశేయం మణిభూషణాని రచిత స్త్వేషా మదీయాంజలిః॥

చ. ఒకపరి కుక్షిలో నిడి మ • ఱొక్కపరి న్వెలిపెట్ట యీజగ
త్ప్రకరముఁ గాచు నీశునికి • బాగగు గంధము నామనంబు మా
లికయు మదీయసూక్తితతి • లెస్సగు పీతపటంబు సద్ధియే
ముకుళితమత్కరద్వయము • ముగ్ధవిభూషణసంచయుంబగున్.

3. ఏ గ మూ ర్తి.

శ్లో॥ మూలాయాః ప్రకృతే స్సమ స్తచిదచిద్వర్గస్య విశ్వంభరా
పాథఃపావకమారుతాదినికర స్యాత్మన్ పరాత్మన్ హరే।
మధ్యేవార్ధి భుజంగరాజశయనే నిద్రాణ విద్రావితో
ద్వైతత్తారివ్రజతే పదాశ్రయణత స్సంత్యక్తదుఃఖోఽస్మ్యహమ్॥

వ. ఒకరూపంబున రెండురూపములతో • నొప్పారు మూర్తిత్రయిన్
ప్రకటంబైన యనేకరూపములతో • భాసించుచు న్భూతపం
చకసూర్యాదులు నీవయై జలధిలోఁ • జత్తుశ్శ్రీవశ్శయ్య ని
ద్రాకృతిన్బండెడు నిన్ను గొల్చి భవదు • ఃఖముక్తి నేఁ గాంచితిన్.

4. మాలాసమర్పణము.

శ్లో॥ త్వాం హాస్త్యం నిపటీరయోస్తన ముదా త్వాం పూతనా తే ముఖే
తస్యాః ప్రాణమరుత్ప్రచూషణపటో న్యాప్త్రిలోక్యమాత హారే।
త్వత్పాదాబ్జయుగార్పనాహిత వసనాన్యైః స్వస్య పానస్య మే
ప్రాణ ప్రత్యర్పణమండితస్య భవతో మాలే భవే ద్దామకమ్॥

ఉ. చంపకదలంపుతో విషము ♦ చన్గును నోటను గుడ్డి పూతనన్
చంపిన మాయ మాధవ ని ♦ జప్రియమౌతిలోకి నిన్ను నే
చంపకపుష్పదామముల ♦ నారక భూజలోనన్ప్రపన్నసం
త్సంపద లేక యుండినను ♦ దాసుధ వస్మరుటాగ్రసిటుకున్
సొంపుఘటింప జొట్టదు ప్ర ♦ సూనపు మాలిక నాదు ప్రాణముల్.

5. వస్త్రసమర్పణము.

శ్లో॥ ఆత్మా మే స్తుమదాను చక్రివిలసత్త్వాస్తే గ్రకుందస్య ను
త్త్రైకు స్వర్ణకిరీటహారకటకగ్రైవేయకాది ర్విభోః।
కౌశేయం వసనం తదేవ భువనప్రీకేద్యమానం కర
చ్ఛందాంనేకసహస్రవాంసురయోశఃపుంజం తదేవ స్మృతమ్॥

మ. వసుదేవాత్మజుఁ డస్మదీషణను వీడి ♦ వ్యక్తప్రహ్స్తుండునౌ
బిసజాతాక్షునకు స్వదాత్మ కుసుమా ♦ పీఠంబు మత్ప్రియ ర
త్న సమూహాంచిత హేమమండనములౌ ♦ తద్దివ్యచేలంబు కై
వసమై లోకము బోసు వాని యశమే ♦ లాభింప మత్ప్రీతియే.

6. కాలశిక్షాగర్వము.

శ్లో॥ చక్రాబ్జహస్త భువనం వినిగీర్య భూయో
నిష్ఠ్యూతవన్నితి ముహుర్ముహు రాహ్వాయే త్వామ్।
నో హైవ్యథాపి భవదంఘ్రిసరోజయుగ్మం
భూషా భవత్యమరవంద్య మదీయమూర్ధ్నః॥

మ. అరిచక్రాస్త్రక శంఖచాపపిలస ♦ ద్ధస్తాంబుజాతా వసుం
ధరఁగల్పాంతమునందుఁ గుక్షినిడియు ♦ ద్ధాని న్వెలిన్బుచ్చు శ్రీ
ధరయంచు న్బలుమారుకుయ్యిడి నినున్ ♦ దారిద్ర్యని న్బిల్వ నా
దరికిం జేరవు నాశిగన్న నభవ ♦ త్పాదంబుఁ గ్రైసెయుమా.

7. కు రై క ఱ ల్ల ళ్ సి ట్టి.

శ్లో॥ పాదం ప్రసార్య మితపద్మభవాండ శౌరే
స్వాంఘ్రిశ్రిత ప్రియజనాయ విముక్తిదాయిన్ ।
త్వత్పూజనానభినివిష్టహృదో మమాత్మ
న్యాభాతి మంగళవపు స్తవ దేవ నిత్యమ్॥

మ. కటకాలంకృత పాదపద్మమిత లో ♦ కవ్రాత యోగామనా
కటకాంచద్భవదంఘ్రిసేవకులకు ♦ న్నారుణ్య మేపార దు
ర్ఘటసాయుజ్య మొసంగువాఁడ సజల ♦ సన్నిచ్ఛన్నాద్యర్పణో
త్కటపూజ ల్పచరింపకున్నను లస ♦ ద్ధామంబు నీకాయ మా
దట నాయాత్మవసించు నెల్లపుడు మ ♦ ద్భాగ్యాశ్రయంబై తగున్.

8. ఎ న్న దా వి ష్ణు లై యా య్.

శ్లో॥ స్థాస్నో మదాత్మని సదా జగదంతరాత్మన్
జ్ఞానస్వరూప సరసీరుహ పత్రనేత్ర ।
ఆత్మా మమైవ భవదీయ ఇతి ధ్రువం త్వ
దాత్మా చ మామక ఇతి ప్రథితం త్వయైవ॥

ఉ. ప్రీతి మదాత్మయందుఁ గడు ♦ బెంచినవాఁడ జగంబు నిండి బో
ధాతతమూర్తివై వెలుఁగు ♦ నబ్జదళాక్ష మదాత్మ భోగ్యతా
స్ఫీతికరంబు నీకు నవి ♦ శేషముగా భవదాత్మ నాకు వా
చాతిగమైన నీప్రణయ ♦ మజ్ఞులకుం దెలియంగ శక్యమే.

9. ఉ[illegible]న.

శ్లో॥ నాథ [illegible] స్తోత్రం కథం శక్నుయాం
ముద్వేల [illegible] కదా ప్రాప్నుయామ్ ।
ప్రాప్తా [illegible] నిస్సీమతేజోనిధే
ప్రాప్తే చ [illegible] మనుజం భక్తానువిధ్వంసక ! ॥

మ॥ భవదంఘ్రి [illegible] నే ♦ వటిం పగా [illegible]
[illegible] ♦ మాన్యా భవన్నిర్మల
ధురిన [illegible] గనన్ ♦ ధుర్యుండ నంభోజభూ
భవముఖ్యుల్ [illegible] గడంగ నేనును నుతిం ♦ పన్యాని తిం గేశవా.

10. యోగనమస్తుతి.

శ్లో॥ లక్ష్మీనాథ భవద్గుణాబ్ధికణికాలోకే రతోహి స్వయం
సర్వజ్ఞేనమయా చ[illegible]మతినా సంస్తూయమానాన్వహామ్ ।
నాన్తం యాతి కదాపి సారఘుసితాక్షీ [illegible] గ్యతా
భూమిం త్వా మనఘం ప్రణౌమి సతతం ప్రాజ్ఞేవనాప్త్యైవ మే॥

ఉ॥ నేను నుతింప లోకములు ♦ నిర్మలభక్తి నుతింప సర్వవి
జ్ఞానని కేతనుండని ఘ ♦ నత్వము గాంచిన తాను స్థైతమున్
మానవిహార మాత్మమహి ♦ మంబు నుతించిన నంతమెన్నడున్
గానగ శక్యమే గుడవి ♦ కాని ము [illegible] లును తేనె భంగి నా
కానవలి నాయ [illegible] ♦ డతిహారి రుచింపగ నే నుతించితిన్.

11. ఉభయప్రసాద [illegible] స్తుతి [illegible].

శ్లో॥ ఏతత్తుల్యవిముక్తి హేతు రపరో నాస్తీతి నిశ్చిత్య సం
ఫుల్లాబ్జాతతటాక శోభితరుకానాథ శ్రీశారి ర్మనిః ।
యద్గ్రంథ సహాసపద్యనివహాం స్తుత్వా హరిం భక్తిత
స్తత్రేదం దశకం పఠన్ హి మనుజః ప్రాప్నోతి విష్ణోః పదమ్॥

శా. ఉజ్జీవించు నుపాయ మింక నికలే దంచుం గృపాంఘ్రిని
ర్మజ్జన్మానసుఁ డంబుజాతిసరసి ♦ రాజత్కురుంగాపురీ
సజ్జన్మంబు శఠారి కూర్చిన సహ ♦ స్రస్తోకి లో సీపదిన్
సజ్జంబై పఠియించువాఁడు ధరఁ బూ ♦ జంబొందు నాకస్థుఁడై.

శ్రీ మ తే శ ఠ కో పా య న మః.

౧

శ్రీమతే రామానుజాయ నమః.

చతుర్థ శతకము - నాల్గవ దశకము.

[మ ణ్ణై యి రు ం దు]

అవతారిక :—ఈయాళ్వార్లు సర్వేశ్వరుని ప్రణయిత్వగుణము ననుసంధించి క్రిందతిరువాయ్‌మొళిలో వెగ్రత్తిపోయినాగు వీరికి క్రిందబుట్టిన విరహబాధ పెరిగి వీరి దేహమునుపశింపజేయునేమో అన్నంత హెచ్చెను. అట్టి దశను సంకోచింపజేయుటకై యీశ్వరుడు కొంచెము విశ్లేషించెను. అయినను విశ్లేషించినవాఁ డీశ్వరుడుగావున వీరికాకార్యమును చేయక మానలేదు. ధనలుబ్ధుడు తన ధనగ్రంధి చోరులపహరింపగా గానవచ్చినవారి మూటలనన్నింటిని విప్పించి పరీక్షించినట్లు వీరును ఆశపడుచున్నారు. వీరికి సర్వేశ్వరుడు వైత్తమానిధిగదా (నిక్షేపవిత్తము) అనుచే వానితో సంబంధించిన పదార్థములను వానితో సదృశమైన పదార్థములను వాడనిభ్రమించి వానిదగ్గిరికిబోయి వాడుకాదని తెలిసికొన్నను సంతాపమును జెందుచున్నారు. "క్వచిదుద్భ్రమతే వేగాత్క్వచిద్విభ్రమతే బలాత్। క్వచిన్మత్తఇవాభాతి కాన్తాన్వేషణతత్పరః" అన్నట్లు పిరాట్టి విశ్లేషించినపిదప నుత్కంఠ నాపలేక పెరుమాళ్లు ఒక వృక్షమునుండి వృక్షాంతరమునకు బోవుచు నో వృక్షమా "సీతనుజూచితివా హరిణమా సీతనుజూచితివా యని యడుగుచు వెదుకుచు బాధపడినట్లీ యాళ్వార్లు నాయికయై బాధపడెను. ఇట్లు దుఃఖపడుచున్న యీమె దశననుసంధించిన తిరుత్తాయార్ (యీమె తల్లిగారు) యీమె పడుచున్న పాట్లును ఈమె పలుకుచున్న పలుకులు విని సహింపలేక యేమియు జేయనేరక దుఃఖించుచుండగా నింతలో స్వామివచ్చి దర్శనమిచ్చి [illegible] నూరట జెందెను. ఇందు "పిరమ్పుపగవర్కు కాణిల్" అన్నది ఈయిరాప్పాట్టు.

1. మన్నైయిరుందు.

శ్లో॥ పాణిభ్యాం సంస్పృశంతీ క్షితిమియ మనకృద్వామనీతి బ్రవీతి
వ్యోమాంగుళ్యాప్రదిశ్య ప్రణమతి గరుడాంకస్య వైకుంఠబుద్ధ్యా।
బాష్పాంభః పూరితాక్షీ జలధిజల ధరశ్యామదేహేత్యజస్రం
విక్రోశంతీ సుతామే వ్యతనుతసితరాం భ్రాంతచిత్తామిమాంనః॥

సీ. ధరణిపైఁ గూర్చుండి ♦ కరములఁ దడవుచు ;
నిది వామనునిదంచు ♦ నదరి పలుకు
నాకాశమునుఁ గాంచి ♦ యతిభక్తిఁ బ్రణమిల్లి ;
యతని వాసస్థాన ♦ మనుచుఁ జూపు
శారదాంభోజాత ♦ సన్నిభం బగుతన ;
కందోయి నశ్రువు ♦ ల్గార్చుచుండు
జూచువారల కెల్లఁ ♦ జూడ్కులు చల్లనౌ ;
జలధి వర్ణుఁడండని ♦ పలుకుచుండు

తే. గీ. ముద్దరాలైన మజ్జాత ♦ నద్దవిడిని
మరులు గొల్పి మతిభ్రమ ♦ కిరవుజేసి
కారియతఁ బొలుసేసిన ♦ కమలనయను
నేమనందును జెప్పుఁడో ♦ భామలార.

2. పెయ్వశై.

శ్లో॥ పాణిపరిస్ఫుట కంకణధ్వని నమస్కృత్యన్యభ్యాత ల్పమి
త్యంభోధిం మిహింరంజనార్దన తనూరిత్యాదరాద్భాషతే।
తామ్యంత్యస్ర జలావిలేక్షణముఖీ నారాయణేత్యాలప
త్యస్మద్బాలమృగీ దృశస్థితిరసౌ నజ్ఞాయతే కిం న్వితి॥

శా. చేతందాల్చిన కంకణాళి మొఱయం ♦ జేమోడ్చి మత్స్వామితా
జేతఃప్రీతి ఘటిల్లఁ, బందుజలగా ♦ శీయంచు బల్కున్సరో

కాంతా పుష్పని వాసి మూర్తి [illegible] ♦ [illegible] ప్రేక్షితా
భైతైణీ ద్భృశ సయు కృత్యములనే ♦ [illegible]

3. [illegible]

శ్లో॥ ఆశ్లిష్యాగ్నిమయం ముదా [illegible] బూర్తిజేశ [illegible]
గోవిందోయ మితి ప్రవర్తితమిదం [illegible] |
సర్వాంగీణ రమేశ పాదతులసీ సౌరభ్య [illegible]
మత్పుత్రీ కథ మీదృశీ సమభవ ద్వేషా [illegible]॥

మ. జ్వాలదగ్ని [illegible] ♦ [illegible]
తలవాతోత్కరమంటె గోగణ [illegible] ♦ [illegible] గోవిందుడం
చలరుం దత్తులసీసువాసనలు దే ♦ [illegible]
యెలనాగెంతయుఁ జేయుకృత్యములనే ♦ [illegible]

4. [illegible]

శ్లో॥ రాకాచంద్రమసం ప్రదర్శ్య గిరిభి న్నీలాభకాయోత్సవం
దృష్ట్వాఽయాహి రమాంగనాప్రియ [illegible] నాః |
ఆలోక్యా [illegible] కేశ ఇ
త్యాహైవం మమ దారికాం సముతనో దాస్య ముగ్ధ చిత్తాంగహారిః॥

సీ. నిండుచందురుఁ జూపి ♦ నిద్దంపు మణిబోలు
తనుకాన్తి గలవాడ ♦ యనుచుఁ బలుకు
నెదుటనున్న మహీధ్ర ♦ మింపార వీక్షించి
యాశ్రితమిత్ర ర ♦ క్షనుచు బిలుచు
వర్షుకాంభోవాహ ♦ పంక్తిఁ జూచిన యెడ
వనజనేత్రుఁడు వచ్చె ♦ ననుచునాడు
నళిబృందముల తీరు ♦ నవఘుళించెడు వేణి
బూవులఁ దుఱుముదు ♦ పూవుబోడి

తే. గీ. కుడువగట్టంగఁ జెప్పినఁ ♦ గోపగించు
ధ్యాన సంమీలితాక్షియై ♦ తలపదస్య
మిట్లు నాకోమలాంగికి ♦ నెదను మరులు
గొలిపి విభ్రాంతి జేసెనా ♦ కుహకుడిపుడు.

5. కో మ ళ వా క్య నై ష్కం.

శ్లో॥ పీనానం పరిరభ్య వత్సమసకృద్గోవింద సంరక్షితే
ప్యేకోయం భవతీతి వక్త్యనుసరన్కాకోదరం భీషణమ్ ।
దైత్యారే శ్శయనం బ్రువితి కిమిదం కింవా భవిష్యత్యహాం
నో జానే మమ పుత్రికాం సమతనోద్విభ్రాంత చిత్తాం హరిః॥

ఉ. కోమలవత్స వర్గమునుఁ ♦ గోరికనుం గొని యివ్వనం దజం
డోమినవంచుఁ బల్కు నవ ♦ మొప్పఁగఁ బవ్వడఁ జూచినాగువున్
వేసురు నెంటనంటి చను ♦ విష్ణువు శయ్యయటంచుఁ బల్కు నా
వామవిలోచనం గుహానఁ ♦ బన్ని విభుండలయించు నేత్రలిం
కేమగునో యెఱుంగనివి ♦ యోరికి శక్యము వానిమాయలన్.

6. కూ త్త ర్ కు డ మె దు త్తా డి.

శ్లో॥ ఘటన్నృత్య ప్రవణం సమీక్ష్య పురుషం గోవింద ఇత్యుత్సుకా
ధావత్యేవ మనోజ్ఞ వంశనినదం శ్రుత్వాఽగతో మాధవః ।
ఇత్యేవం మనుతే వినూత్న నవనీ తంవీక్ష్య తదోభ్యమి
త్యాహైవం మమపుత్రికామధుజితాహ్యస్మత్కృతాంప్రాపితా॥

మ. ఘటనృత్యం బొనరించు వారిగని యా ♦ కంజాక్షి గోవిందు డి
చ్చటకే తెంచె నటంచుఁ బల్కు మురళీ ♦ స్వానంబు విన్నంతనే
పటుమాయల్ప చరించు కృష్ణుడనుచు ♦ న్వాకుప్పి నావల్లవీ
చటలాక్షి ప్రియుడిట్లు మోహపరిచెం ♦ జందాకిసనన్మతుస్సతిన్.

7. ఏఱియ పిత్తినోడు.

శ్లో॥ ఉన్మత్తేయ మశేష లోకనివహానస్రష్టానఏవేతిచ
ప్రాహాహార్ణ్వస్థితపుండ్రమండితముఖాన్సంసోవిలోక్యాగ్రతః॥
తద్దాసాఇతిధావతి ప్రకటసౌరభ్యస్రజం వీక్ష్యసా .
విష్ణోరిత్యభివక్తి మత్తను భవా కృష్ణేఽతి మోహంగతా॥

సీ. వలపు పిచ్చికివశం ♦ వదయైనయీలేమ
భువనమంతయుఁ దద్వి ♦ భూతి యనును
నిటలమందును భస్మ ♦ నిడువుగా నిడఁ జూచి
హరిభక్తులనివారి ♦ నా దరించు
విలసత్సుగంధమౌ ♦ తులసి మాలిక గాంచి
హరిదాల్చుమాలిక ♦ యనుచు నుడువు
సరసిజా తాలయా ♦ సదృశ సౌభాగ్య వి
రాజితయగు మత్త ♦ మూఢయౌకట.

తే. గీ. శ్రీశపాదాబ్జసంతత ♦ చింతనమున
మైమరచి యన్యమెఱుఁగక ♦ మలయు నెపుడు
స్వస్థ చిత్తంబుతో నున్న ♦ సమయమందు
కృష్ణగుణమోహితాత్మయై ♦ కేరుచుండు.

8. తిరువుడైమన్నరై.

శ్లో॥ దృష్ట్వైశ్వర్య విరాజితాన్నరపతీ నదాశ్రీశమ జ్ఞాతుమి
త్యానీలాంబుధరాది వస్తునివహం నిర్వర్ణ్యమత్పుత్రికా
మాతాసాభు వనస్య వామనఇతి ప్రోల్లాసి తాన్యాత్యతి
క్షుద్రామర్త్య నికేతనం మురజితో ధామేతి వక్తిస్ఫుటమ్॥

సీ. శ్రీమంతులగు నృప ♦ శ్రేష్ఠులఁ బొడగాంచి
యంబుజోదరుఁ గంటి ♦ ననుచు నుడువు

సురుచిర రూపోప ♦ శోభిత వస్తువు
లనిమురారి యటంచు ♦ గంతులిడును
వ్రీతిమానసనాథమా ♦ భవనంబు నీక్షించి
వనధివర్ణుని కోయి ♦ లనుచుఁ బలుకు
మోహిత చిత్తయై ♦ ముద మేదియున్నప్డు
తెలివొంది చెలులతో ♦ బలుకు నపుడు

తే, గీ. గళిత వేద్యాంతరంబుగా ♦ గములనయను
దివ్య లీలావతారముల్ ♦ తీవ్రభక్తి
మానసంబునఁ దలపోయు ♦ వాని నామ
వితతిఁ గీర్తించుఁ బాడును ♦ వేయిగతుల.

9. విరహవిభ్రమ గవరైక్యానిల్.

శ్లో॥ భిక్షూన్స్వీక్ష్య నిగీర్ణ సర్వభువనే త్యాఘోషయత్యాదరా
త్పశ్యత్తి నవనీలనీరదగణం కృష్ణోయ మిత్యాలపేత్ ।
గోబృందం ప్రసమీక్ష్య దైత్యరిపురస్యేత్యతినిశ్చిన్వతీ
మత్పుత్రీయ మధోక్షజేనగమితా వ్యామోహ మత్యల్పణమ్॥

ఉ॥ జ్ఞానులఁజూచికృంత్స్న భువ ♦ నంబునులోఁగొనురక్షకాయనున్
వానకొనంగు నీలఘన ♦ పంక్తినిఁ గన్గొని కృష్ణుఁడన్భ్రమ
న్పూని ముదంబుఁ జెందివడిఁ ♦ బోయెద నెక్కగనంచుఁబర్విడున్
పీనపశు ప్రజంబుఁ గని ♦ విష్ణునిఁ జూచెద నంచు నేగునా
చానను మోహపెట్టియిటు ♦ చాలగలంచెడు గృష్ణునేమనన్.

10. అయర్కాంశుతప్తంపర్త్తి.

శ్లో॥ ముహ్యాస్తి ప్రతిబుధ్యసోత్ర భవతీ త్యుస్మిల్యచక్షుర్దిశః
పశ్యంతీ తమనాప్య బాష్పసలిలా సార్ద్రార్ద్ర వక్షోరుహా ।
పంచాస్త్రి ప్రసవేషు విహ్వాలతనుః కృష్ణేతి సంబోధయా
త్యేషావాగతి వృత్తచిత్త వికృతిం నీతాచమే కాగతిః॥

సీ. మోహాంబునిధిలోన ♦ మునిగి తేలుచునుండు
పరికించి నల్దెసల్ ♦ దిరిగిచూచు
దవ్వులనున్నట్లు ♦ తలచివానినిఁ గన
దీర్ఘదృష్టినిఁ గొను ♦ దెసలయందు
ఘర్మాంబుకణ ఝరీ ♦ కలిత శరీరయౌ
గళదశ్రులోచన ♦ జలజ యుగళ
వేడి నిట్టూర్పుల ♦ వేమారు నిగుడించు
మ్లానాంగలతికయై ♦ మ్రానుపడును

తే. గీ. కృష్ణతృష్ణార్తయై కృష్ణ ♦ కృష్ణ యనను
సామి రమ్మనిపిలుచును ♦ చైచ్చస్వరంబు
మీరవిరహవ్యథోన్మాద ♦ భారమూని
పొగులుచున్నది నాపట్టి ♦ ప్రోవరాదు.

11. వల్వి నైతిర్యుంకణ్ణై నై.

శ్లో॥ పాపాహర్త్య విపాటనైకకులిశే కృష్ణేఽతి భక్త్యా మునిః
కారేరాత్మ భవస్సహస్రమకరో ద్వద్గాన సంయోజితమ్ ।
తత్త్రేదం దశకంపఠన్ హి పురుషస్సంత్యక్త పాపః పరం
ధామోపేత్య సునిష్ఠితస్సురగణై స్సంభావితో మోదతే॥

చ. శ్రితజన సర్వపాపముల ♦ జిమ్ముడు కృష్ణుని సన్నుతించి స
న్మతి శఠవైరి కూర్చిన స ♦ మాధురి పద్య-సహస్రమందుని
యతులిత పద్యములప్పదియు ♦ నాదర బుద్ధిఁ జదించువారు నా
శితభవులై వికుంఠపురి ♦ జేరి సుఖాసిక గాంతురెప్పుడున్.

శ్రీమతే శఠకోపాయ నమః.

శ్రీమతేరామానుజాయనమః.

చతుర్థశతకము – ఐదవ దశకము.

[వీ ట్రి రు ం దు]

అవతారిక :—క్రింది తిరువాయ్మొళిలో నారీతిగా సర్వేశ్వరునివిషయమై బహుతృష్ణగల యీ యాళ్వారు "ఏడుజన్మములవరకు నిక నాకేమికొఱత ఎట్టి అలభ్యలాభమును పొందితిని" అని పలికిరి. "సాయినిన్ఱ ఇరాన్" అనునది మొదలుకొని దానిక్రిందనున్న పంక్తియును "మక్కళయుగంపుక్కెరావి" అను తిరువాయ్మొళియందు వీరికిఁ బుట్టిన తృష్ణకు కృషియయి యున్నది. అట్టి తృష్ణకుచేసిన కృషియొక్క ఫలము దీనిలోఁ జెప్పబడుచున్నది. ఈ ప్రసాదనమునకు పైగా మఱిచెప్పవలసినది లేదు. "ఊర్లివ్వ కుంబణియుగిల్" అనుతిరువాయ్మొళి తరువాత జెప్పదగిన ప్రాశస్త్యము గలది. యీతిరువాయిమొళియేయని జీయరు సాధించువారట.

పెరుమాళ్లు ఇళైయ పెరుమాళ్లుకలిసియున్నరొుడ పిరాట్టికి విశ్లేషముకలుగగా సుగ్రీవాని వానర పరివారమును వెంటకూర్చుకొని విరోధివర్గమునున్మూలించి స్వామి పిరాట్టితోగూడినట్లు సమస్త పదార్థములను జూచి సర్వేశ్వరుఁడని భ్రమించిన వీరి భ్రాంతినంతయు నివారించి ఉభయ విభూతులతో గూడికొనిన తనస్థితినంతయు గనపఱ్చి ఆళ్వార్ మాస్థితిని జూచితిగా? ఈ విభూతియంతయు నొక్కటియేసుమండీ మీరు దీనిని ఏలింపుడని ఆజ్ఞాపించి చేతికి తాళములం నియ్య నాసర్వేశ్వరునికి మంగళాశాసన మొనరించి ఉభయవిభూతులయందు నాకుసాటి మరియొవ్వరులేరని సంతసిల్లినారు.

(నిన్నఱన్న తిరైనోక్కి) (ఎదుటనున్న పర్వతమునుజూచి) అన్నందుకు వానమామలయైన తిరను గనవచ్చును. "నీఱు శెవ్వెయిడ క్కాణిల్ నెడుమాలడియారెన్రోడుమ్" (భస్మమును దిన్నగా (నుదుట) నుంచుటను జూచి సర్వేశ్వరుని భక్తులనిపరుగిడును) అన్నదానికి నిత్యసిద్ధపురుషులను గనవచ్చును. "శెల్వ్యాదోర్ నాయిత్తైకాట్టి శిరీధరన్మూర్త్తియీదెన్నుమ్. (ఎట్టినిమూర్త్యనిజూపి యిది శ్రీధరుని మూర్తియనిపలుకును) "మైయకణ్ణాళ్ మలర్మేలుఱైవాళ్ ఉఱై మార్బినన్" (కాటుకకన్నులుగలది పద్మవాసినియగు పెరియపిరాట్టి నివసించు వక్షస్థలముగలవాడు) అన్నందుకు తాను పిరాట్టి కలిసియున్న చేత్తిష్ఠ గనవచ్చును. "తిరువుడై మన్నరై క్కాణిల్" (సంపన్ను

లైన రాజులను జూచినయెడ (శ్రియఃపతీ గమ్మని పిలుచును) అన్నందుకు ఊర్ధ్వయవి రూతియుక్తుడైన తన ఐశ్వర్యమును గనపర్చెను. ఈయాళ్వార్ నాయికయొక్క తిరుత్తాయారు "ఇట్టిస్థితిలోనున్న యీ నాపుత్రికవిషయమై నేనేమిచేయుదను" అనుమాటలు పోయి "ఏడుతిరములవగకు నాకిఁక యేమిలోపము" అనునట్లుచేసెను "ఏళుమ్బిఱగవర్కై క్కాణిల్" (అదరించిజ్ఞానులనుజూచి) అన్నందుకు ఆనందమయుడై యున్న తనయునికిని గనపర్చెను ఇందులో మొదటిపాశురమే ఉయిర్పాట్టు.

1. నీ త్తి రు ం దు.

శ్లో॥ స్వాజ్ఞాయత్తసమస్తలోకనివహాంవ్యాప్నోతియస్తంపరే
నాథంసద్గుణసంతతేర్గనిపదం శ్రీశం తితీక్షాస్పదమ్ ।
నత్వాత్వామని శంప్రణమ్యసువచో గుమ్ఫిత్రికామాలికా
దత్వానన్దముపేయుషోముమభవే త్కావాతితిఃకథ్యతామ్॥

సీ. సప్తలోకంబుల ♦ సాకెడు తనయాజ్ఞ
యవ్యాహతంబొచు ♦ సతిశయిల్ల
దనయిచ్చవచ్చిన ♦ తనువుల ధరియించి
ధర్మసంస్థితిఁగాచు ♦ ధన్యమతిని
గేశి పాథోధర ♦ క్షేపచండానిలు
నస్మదీశునిభక్తి ♦ నభినుతించి
చేతులారఁగఁ బూజఁ ♦ జేసి సరిస్తుతిరూప
మాల్యంబు లర్పించి ♦ మనసుదీర

తే, గీ. వానిభక్తులతోఁగూడి ♦ పాడియాడి
వానిలీలలఁ జెరొక్కని ♦ వానికథల
నుడిచి కాలంబుఁగడపంగ ♦ నోచినట్టి
నాకులేదిఁకఁ గొఱంత మ ♦ న్నాథుకృపను.

2. మై య క ణ్ణా ళ్.

శ్లో॥ నీరేజాతనికేతనాతిసుభగా వాసీభవద్వక్షసం
సూరివ్రాతనిషేవితాంఘ్రికమలం వాత్సల్య పూర్ణేక్షణమ్ ।

మత్ క్లేశానఖిలాన్ జహీతిసువచ స్సందర్భమాలోత్కరం
దత్వాసంస్తువతో ముమేహ సదృశః కోఽస్యోఽస్తిపృథ్వీతలే॥

మ. వనజాతాలయుఁ గజ్జలాక్తనయు న ♦ న్యాకున్సలిందాల్చు వా
నినతాశేష సుకేశు రక్తనయను ♦ న్నిత్యవ్రజాధీశునిన్
వినరమ్యంబగు గీతిరూప నుతుల ♦ న్వేమారు గీర్తించు భా
గ్యనిధానంబు లభించెనాకఖిల దుః ♦ ఖాంతంబు సిద్ధింపగన్.

3. పీ వి లి స్బ మ్.

శ్లో॥ నిస్సీమానన్దవార్ధేర పరతటగతం శ్రీశమజ్ఞాయతాత్మం
కళ్యాణానాం గుణానాం నిలయమఘునుదం నిత్యసూరివ్రజేడ్యమ్।
సర్వంకాలం సుగీత్వాకలితమృదుపదస్తోత్రజాలం ప్రియుంజన్
స్తోతుం మే భాగ్యమాసీన్నిర వధిక మహానందవార్ధౌ నిమగ్నః॥

చ. నిరవధికాప్రమేయ గుణ ♦ నీరనిధిం గమలాయతాక్షునం
బరచర నిత్యసూరులకుఁ ♦ బ్రాపగు దేవుని సద్యశోనిధిన్
నిరతము సూక్తి మాలికల ♦ నింపినుతించెడు భాగ్యముబ్బెనే
నిరుపమహర్షవార్ధిని ము ♦ నింగిసుఖించితి వానిసత్కృపన్.

4. మే వి ని న్ను తో ఉ వా ర్.

శ్లో॥ వాజీభూతపతత్రిరాజమరిభి చ్చక్రోజ్జ్వలంమద్విభుం
త్యక్త్వాన్యధ్వజతామఘా ఘునిపినచ్ఛేదేకుఠారాయితమ్।
గేయైస్సాధ్వువచః ప్రబంధరచనైః స్తుత్వాపరాంధన్యతాం
ప్రాప్తవంమామ కరోన్ని షీన్న మతు లానంధాస్పదం కింన్విదమ్॥

చ. ఇతరము సర్వమున్విడచి ♦ యేమరకెప్డు తన్నునృజించునా
శ్రితులభవోత్థతాపముల ♦ శీఘ్రము బాపెడితాక్ష్యవాహనున్
దితిసుతకంఠకర్తన సు ♦ తీక్ష్ణసుదర్శనహస్తపద్మునా
న్నుతుల భజింపు సంపదకు ♦ నోచిననా యెడ వానిమంచి వా
క్కృతి బాగడంగఙ్ఞాలుదునె ♦ తద్ద జడుండ నికృష్టుడన్నువిన్

5. అ త్తి న ల్ల వ గ్గై కా ట్టు మ్.

శ్లో॥ సూరీణామనుభావ్యమబ్జనయనం స్వప్రాప్త్యుపాయాన్తర
జ్ఞానాదీన్నిజసంశ్రితాయదదతం మత్వాత్వమునం శ్రీసఖమ్ ।
స్వాదిష్టార్థవచోనిబద్ధనుతిభి స్సూత్వాఽనుసంప్రదాం
ప్రాపం నిర్వృతి మాశుమద్భవరుజా పుంజోపనాశంగతః॥

చ. దురితములు న్మనోవ్యథలు ♦ దుష్టశరీర గతోప తాపముల్
వరువడి నాశమొంద సిత ♦ పద్మవిలోచను సన్మనీషుసిన్
సురనికరార్చితున్ సుగుణ ♦ శోభితుసూక్తి విశేషమాలికో
త్కరముల సన్నుతించి యతి ♦ గాఢముదంబుధి నోలలాడితిన్.

6. శ రి య మే ని మి శై.

శ్లో॥ నీలాంబుజాతనిభనేత్రమమర్త్యసేవ్యం
తం ప్రావృషేణ్యజలదాభమనంతకీర్తిమ్ ।
గేద్యైస్సుపేశ లవచోగ్రథితై స్తవాఖ్యైః
కిందుర్లభంనుతవతో మమభూతలేస్యాత్॥

శా. నీలాంభోజ దళాయతాక్షు దివిష ♦ న్నేతస్సురద్విట్కిరో
జాలోత్కర్తన లోహితాక్త భయు ♦ కృచ్ఛక్రాంకితు స్సితికో
స్త్రైలచ్ఛాప్రియనుతిప్రకాండముల స ♦ మ్యక్ప్రీతాత్ముగావించితిన్
మేలయ్యెంగద నాకు దుర్లభము భూ ♦ మిన్గానరాదెద్దియున్.

7. ఎ న్ను మో న్నా గి.

శ్లో॥ నిస్తుల్యాభ్యధికం సదైకవిధయా ఽకృత్యాస్ఫురన్తం ప్రభుం
లోకేశం జగతోఽస్య సర్గవిలయ స్థిత్యాది హేతుం పరమ్ ।
ఛత్రీకృత్య మహీధరం వవృషే తస్త్రాణతుష్టుం గోత్రతేః
స్తోతుం లబ్ధవతో మమేహ కృతినో జాయేత కావాఽతుతిః॥

చ. సముద్ధతిరుంపులేని ఘనునా ♦ సర్వజగన్మయు నేకరూపున
శ్రీమముగ భూధరించు భుజ ♦ సారముగా బెకలించి మొత్తి వ
షణమునట మా ప్రపన్నగణము ♦ సాకిన దేవుని న్మూర్తిమూలలన్
బ్రియమదమ్ము నొందఁ జేసిన శు ♦ భంబొనరింగ్గోర తేము నాకికన్.

8. సముత్కృంపూవిన్మై.

శ్లో॥ పద్మాయా మనుజ పరప్రమోద హేతుం
మర్త్యానాం పరమసుఖావాసినాం చ నాథమ్।
పద్మాక్షం మధురవచస్స్వవైర్నితాన్తం
సంస్తుత్య ప్రియవదమితోఽస్మి కస్సమో మే॥

మ. మనకుం బంకజగేహకున్ప్రియుని సో ♦ మబ్రహ్మసేవ్యస్మహీ
జనసందోహము నిత్యసూరిజనముల్ ♦ శ్లాఘించు దేవున్ ఘనా
ఘనసంకాశ శరీరుఁ గోమల పద ♦ గ్రామస్తుతి న్ప్రీతుఁ జే
సిన నాకెవ్వరు సాటిలేరిక మహా ♦ సింధ్వావృతక్షోణిలోన్.

9. వామనత్వమ్.

శ్లో॥ నాకం చోపరి భోగసంక్తిభువనం లోకాన్ సధో నిస్థితా
నాగానాం దిశకంచ సూక్ష్మవపుషా వ్యాప్యస్థితం మాధవమ్।
శంఖాలంకృతపాణి మంబుదనిభం కుంభప్రవృత్త్యుత్తమం
స్తోత్రైరర్చయతో మమేహ సదృశః కోఽన్యోఽస్తి పృథ్వీతలే॥

మ. సురసద్మంబు దశార్ధ్వ లోకవితతిన్ ♦ శుంభద్ధరామండలిన్
ధరకుం గ్రిందను లోకపంక్తిని దిశా ♦ స్థానంబులం దానయై
పరిపూర్ణంబుగ నిండియున్న విభుని ♦ న్నాశ్వద్ధరాంచత్కరున్
వరమస్తోత్రావళి న్నుతించు నను బో ♦ ల్వారెవ్వరీధాత్రిలోన్.

10. ఉండుముమిళింపుమ్

శ్లో॥ యో భూమిం ప్రవిశ్య మనిగీర్య పునరప్యుద్గీర్య సంత్రాయతే
యో బద్ధుం జలధిం తటే శయితవాన్ హత్వా చ యో రావణమ్

సామ్రాజ్యం సమవాప్య మండితవపు ర్భద్రాద్రినే సుస్థిత
స్తంభక్తామృతవర్షిభిస్స్తుతిశతై స్స్తోతుం లభేసంపదమ్॥

సీ. కల్పాంతమునఁ గుక్షి ♦ గదియించి క్రమ్మర
వెలిఁబుచ్చి పరులచే ♦ వలయు నెడను
గుజ్జువేషంబున ♦ గుహనా వటస్థుఁడై
యుజ్జ్వలఁదనదని ♦ యాక్రమించి
ప్రళయాంబునిధి వీచి ♦ కలమగ్న యావేళఁ
దనతీక్ష్ణదంష్ట్రాగ్ర ♦ మునను దాల్చి
యీరీతి పలుమారు ♦ హేలాళి నుగుకృప
ధాత్రి రక్షించెడు ♦ ధన్యమతిని

తే. గీ. చూచినంతనె లోకంబు ♦ సొబగుమీరఁ
తనది యనునట్లు తోఁపించు ♦ వనజనేత్రు
సున్నుతింపఁగఁ బీయూష ♦ సదృశ సూన
పద్యనిచయంబుఁ గూర్చితి ♦ భక్తులలర.

11. మా ర మా రా ద.

శ్లో॥ అశ్రాన్తామితవృష్టిశీతలఘనశ్యామభృన్నిలింబే స్థితం
నత్వా పుష్పవనీపరీతకురుకానాథే శ్రితారిఘ్ననిః ।
పద్యానాం ప్రణినాయయాం దశశతీం తస్యాం దత్తైస్తాఃపర
న్నాథాః పంకజవాసినీకరుణయా సంత్యక్తపాపో భవేత్॥

శా. ధారాశీకర శీతలాహి కుధరేంద్రస్థాయి లక్ష్మీశు వాః
పూరాశ్రాంత నిషేకవర్ధితవనీ ♦ పూగోల్ల సచ్ఛ్రీపురీ
రారాజచ్ఛతవైరి కూర్చిన సహ ♦ స్రశ్లోకిలో నీపదిన్
గారా మొప్పఁబఠించువారి ఘుఘముల్ ♦ ఖండించుశ్రీప్రీతితోన్

శ్రీ మ హే శ త కో పా య న ము ః.

శ్రీమతే రామానుజాయనమః.

చతుర్థశతకము — ఆఱవ దశకము.

[తీర్పారై]

అవతారిక :— క్రిందను "మీ ట్టిరుందు" అయినది. తరువాత "తీర్పారై" వచ్చినది. ఒకకాలమందు "ఎమ్మార్గు" యీ రెండు తిరువాయిమొళ్ళల ననుసంధించి "మారుళ్ల దస్తై యుం కోరరో" (మాకున్నంత వరకు సాదమేనా) యన్నట్లు మీ ట్టి రుందులో యీ యాళ్వారు నిరవధిక ప్రీతిగలవారై యుండిరి. ఈ తీర్పారైలో నిరీతిగా మోహితులై యుండిరి. ఈ రెండు తిరువాయిమొళ్లులకు సంగతి యెట్లు సమర్థించుట. దీని కి సంగతియే సంగతి యని నుడివిరట.

భరతాళ్వాను మేనమామగారి యింటనుండగా తనను బిలువవచ్చినవారిని స్వామివారి పట్టాభిషేకమునకుఁ బిలువవచ్చినవారినిగాఁ దలంచి పట్టాభిషేకము కాగా సర్వవిధ కైంకర్యములను స్వామికిఁ జేసెదనని ఆశపడి అయోధ్యకు రాగా కైకేయి యూతనితో "నీవు మహారాజవైతివి" యని పలికినమాటను విని మొదలునరికబడిన చెట్టువలె నేలమీద గొంతవడికిఁ బడియుండి "నేను వారిదాసుడను కానా? ఇప్పుడే వారి సన్నిధికిఁబోయి తీసికొనివచ్చి పట్టాభిషేకము గావించెద" నని పలికి అయోధ్యనుండి చిత్రకూటమునకు బోవువాడు గలిగియున్న దైన్యమువలెనే యీ యాళ్వారును "తాయ్ నిన్నరూపనే" యనుదానిలో బ్రకృతివోవను ననుసంధించి భయపడి తిరువాళిరియు మందు నీగుము తెచ్చుకొన్నదైన్యము. తరువాత పదునాలుగేండ్లయిన తరువాత మరల స్వామిని సేవింపఁగలనని ఆశచే ప్రాణము ధరించియున్నట్లు "తిరువందాది" యందు వీరును ఆశగలిగి సరి ... "ఎన్నెంజినాళ్ తా మేయుపొకక్కుగాయచ్చార్ నెందొత్తిర్ద్దార్" "నాయు ...శమ... ఉడ" యన్నట్లు వీరును ఆశచేఁ బెంచిరి. పెరుమాళ్లు అయోధ్యకు మరల వచ్చేసి పట్టాభిషిక్తులై భరతునిమనోరథమును సఫలము జేసినటు తిరువాయిమొళియందు వీరును సఫలమనోరథులై సర్వేశ్వరుని యనుభవించిరి.

దిగువను మీ ట్టిరుందులో వీరికి బుట్టిన నిరవధిక ప్రీతి కేవల మానసానుభవమాత్రమై అతిబాహ్యకరణయోగ్యము కాకపోవుటచే మిక్కిలి యెత్తైన ప్రదేశమందున్నవాడు క్రిందఁబడుటకు వీలైనట్లు అది మోహమునకుపయోగించినది. సర్వేశ్వరునితో సంశ్లేషించి యెడఁబాసిన యొక పిరాట్టి ఉత్కంఠితచిత్తురాలై మోహమునొంది పడి యుండగా నామె యవస్థ నూహించి యీమెతో సమదుఃఖసుఖులైన యీమె బంధువు

లను మతిచెడి దుఃఖించుచుండగా నీమెకుగలిగిన యీవ్యాధి దేవతాంతరములచే గలిగినదని నిశ్చయించి దేవతాంతరస్పర్శము గల వారిని బెట్టి పరిహారము చేయించుచుండగా నీమెపరిస్థితి బాగుగా నెఱింగిన యొక చెలిమాని “మీరిప్పుడు చేయుచున్నవి యీమెవ్యాధికిఁ బ్రతీకారములు కావు. ఇవి యీమెను నశింపఁజేయునవి. కావున భగవన్నామసంకీర్తన మొనరించుచు భాగవతాంఘ్రిరేణువు నీమెశరీరమున నలదినచో నీవ్యాధి కుదురు” నని చెప్పిన యీచెలిమాటలచే వీరు తమదశను పరులకు దెలియఁజేయుచున్నారు. వీరు “నచలితాత్మయోహీనా” అనియును “కుర్వన్నుమానుషచరన్” అనియును వలిపిత ఇళయపెరుమాళ్లతో సమానులు. సర్వేశ్వరుఁడుండుమని నియోగించినచోటనుండి గుణానుసంధానముచే జీవించియుండుటకు భరతాళ్వానుతో సదృశులు. తమకుఁ దత్ప్రాప్తి త్వర యంతి మెండుగా నున్నను పురుషార్థలాభము వానిద్వారానే కలుగవలెనని వానిదయకు వేచియుండుటకు పిరాట్టితో సములు.

వీరు మొదటి తిరువాయిమొళియైన “ఉయర్వర” లో శేషిత్వమును స్వామియందే యుపపాదించిరి. పిదప నవతార సౌలభ్యము ననుసంధించి మోహించియున్నను “అంజిఱైయమడనారాయ్” లో దూతలఁ బంపుటకుఁ దగిన తెలివిగలవారై యుండిరి. “వీత్తిరుందు” లో పరత్వము ననుసంధించిన తరువాత తామే మోహాంగితులై తమదశఁజూచిన బంధువర్గము మోహమునొంది దేవతాంతరస్పర్శము గలవారిని రావించి చికిత్స చేయింప నొడఁగినప్పుడును వీరు తెలిపి చెప్పలేదు. భగవల్లాభమునకుఁ దెలివిగలిగి యుండుట భగవల్లాభాభావమందు మోహమును జెందియుండుట వీరికొక్కరికే గాని మరియెవ్వరికి నిట్లు లేదు. జ్ఞానాధికుడై భగవద్విషయమందు గాఢాభినివేశముగల వారిలో నొకడైన వసిష్ఠుడు పుత్రవియోగమందు సముద్రములోఁ బడెను. కొండ నెక్కి క్రిందికురికెను. వేదవ్యాసుడును పుత్రుడైన శుకుని వియోగమును సహింపలేక ఛాయాశుకుని బెట్టుకొని జీవించెను. భగవద్విషయమందు లాభాలాభములే తమ లాభనష్టములని యెన్నుకొనియుండు వారు వీరొక్కరే.

ఇట్లీయాళ్వారు నాయిక మూర్ఛతోఁ బడియుండగా నీమెనుజూచిన బంధువులలో నాగపాశబద్ధులైన చక్రవర్తితిరుమగనారును ఇళైయపెరుమాళ్లను చూచి మతిపోయి దుఃఖించుచున్న సుగ్రీవ జాంబవదాదులవలె మోహము బాపుటకు ప్రతీకారము చేయుటకు నెవ్వరును లేకపోయిరి. ఈమెను పెట్టుకొని జీవింపవలెనని కోరుచున్న బంధువులు కలతనొంది మంత్రములు, పిళ్లు, ఔషధములు మొదలగువాని నెఱింగిన వారినందరినిఁ బిలిపించిరి. క్షుద్రదేవతలఁ గొలిచెడువారు దండదుగ వచ్చి యున్నారు

శ్రీవైష్ణవగృహమును నీచపదార్థములచే దూషించుట కవకాశము లభించినదని సం
తసిల్లిరి. గాయమువ్యాధిగాయెను. దీనికిప్రతీకారమిది" అని తెలియక యొకశివాలువేయు
దానిని (కట్టుమాచివ్వి) గావించి దానిమాటలు విని అదిచెప్పినట్లు బాహ్యాగమముల వల
లంబించి వింధ్యములైన మద్యమాంసములను యీమెనురక్షించుద్రవ్యములని గ్రహించి
దేవతాంతర స్పర్శముగలవారి నాచార్యులుగా స్వీకరించి తమకీమెయందుండు ప్రేమా
తిశయముచే నెట్టిదనీమెను స్వస్థతగలదానినిగా జేయవలెనని నిశ్చయించి యపమార్గ
మందుం బ్రవర్తింపసాగిరి. "సర్వాన్ దేవాన్నమస్యంతి రామస్యార్థే యశస్వినః"
అన్నట్లు స్నేహముట్టి అకార్యములైన జేయుంచును గదా? ఇట్లీమె బంధువులందరు
జేయుచున్న అకార్యములను జూచి సహింపలేక స్వరూపజ్ఞానముగల యొక భాగవ
తోత్తముగారలు "ఇట్టి అకృత్యములను మీరింక జేయుచున్న గొడల నీమెసత్తకూడ
నశించును. మీరు యీమెయున్న వ్యాధ నెఱుంగరు. దీనికి గారణ మెఱుంగరు. చికిత్స
బొత్తిగా నెఱుగరు. మీరిందుకు పరిహారముగాం జేయు కృత్యములన్నియును చంపక
పుష్పదామమును నిప్పులో బెట్టినట్లు వినాశమునకు హేతువులగును. కావున నిట్టిపనులను
విడిచి యుక్తమైన నీమెలయందు శాస్త్రీయముగా జేయబడుచున్న పరిహారములనే చేయం
బూనుడు? సర్వేశ్వరుని తిరువడియందలంకరింపబడిన తిరుత్తుళాయమాలిక నీమెకుం
జుట్టుడు. గాయమెయొద్ద భగవన్నామసంకీర్తనము జేయుడు. భాగవతపాదధూళి యీమె
శరీరమందు రాయుడు?" అని చెప్పి వారు చేయుచున్న అకృత్యములను మాన్పించెను.
దీనికి "తిణియమాయుదిస్సె" అనునది ఉయుర్ప్పాట్టు.

1. శ్రీ గ్రాహై.

శ్లో॥ అన్విష్యామ రుజాపనోదనకరం కుత్రాపిదృష్ట్వాంతరః
జ్ఞాతో ఽస్యా బహుళాధి హేతురధునా పూర్ణేందుముఖ్యా మయా।
సంగ్రామోచితసంవిధాననిపుణః పాండోస్సుతేభ్యో జయం
దాతుం యుంగెర వాన వీరయమభూద్దాసత్త భిత్త్వా దృఢమ్॥

శా. ఏతద్వ్యాధినివారణైకచతురుం ♦ డెచ్చోటలభ్యుండు కం
జాతాక్షీమణులార యీ శశిముఖి ♦ సంక్రాంతరోగంబు మద్
జ్ఞాంతబయ్యెనుసంయుగాహవముగ స ♦ న్నాహంబుండాజేసి సం
ప్రీతిన్భాండుసుతుల్గ బుంవ నరులన్ ♦ బీభత్సుసారథ్యమున్
ఖ్యాతిన్బూనినవానిం జూచి వలసెన్ ♦ గంజాక్షి గాఢంబుగాన్.

2. తి శై క్క న్న దే.

శ్లో॥ ఉత్క్రామ్యత్యనిశం రుజాచ పరమాద్దైవాత్ప్రజాతానతు
క్షుద్రాదేవతద మోఘభేషజమితి శ్రద్ధాళవోఽస్యాశ్రితా ।
శంఖం చక్రమితీరయంతు మిళితా స్సర్వా లతాంగ్య స్తతో
జీవేన్నూనమియం తదేవసుభగం స్యాత్సాధనం నేతరత్॥

ఉ. ఈమెం గలంచునోవు మది ♦ నెన్నగ మీరు భ్రమించుచద్దిశా
దాముర జిత్కృతంబితర ♦ మైనదికాదని నమ్ముడందరున్
బ్రామిక మాని శంఖమని ♦ వల్మరు చక్రమటంచు బల్కుడీ
భామినియొద్ద నందుననె ♦ బాగగు నీసుదతీజనునోరుజల్.

3 ఇ దు క్కా ణ్మి న న్నై మీ ర.

శ్లో॥ అంబా మానయతే ధ్రువం మమ న చో విస్రశ్నికామద్గిరో
విశ్వస్యక్షివతాత్ర మామదిరయా స్రవ్యం విశుద్ధేగృహే ।
ధారాస్యందిమరందపూర్ణతులసీ స్రగ్బద్ధమాళిం హరిం
స్తోత్రైః ప్రీణయతప్రకామమియమప్యుల్లాఘుతాం ప్రాప్స్యతాత్॥

శా. తల్లీ నానుడిఁ జేసి చూడు మతిసం ♦ ధానాద్యవిస్రష్టికా
క్షుల్లాలాపముఁ విశ్వసించి మదిలో ♦ క్షుద్రంబులౌ వస్తువుల్
కల్లునాస్నానము జల్లఁబోకు మిక నా ♦ కంజాక్షు పాదద్వయం
బుల్లాసంబున సన్నుతింపు మది మే ♦ లుయుక్త ప్రతీకారమౌ.

4. మ రు ం దా గు మె న్ను.

శ్లో॥ జల్పాన్నాన్య వచనప్రపంచమతిసంధత్తే స్వనీశ మాగద
భ్రాన్త్యార క్తవినీల మోదనచయం క్షోదిష్టదైవాన్తికే ।
క్షిప్త్వా కిం యుగపన్నిగీర్య భువనాన్యుద్గీర్య సంరక్షత
శ్రీనాథస్య గృణీత నామ నిగతం స్వస్థా భవేదాశ్రియమ్॥

ఉ. మందని యెంచి యీబహుళ ♦ మాయనిమాటల నమ్మిమీరు ధీ
మందత నీచదేవతకు ♦ మన్ననసేయఁ జత్ప్రపథంబులన్

జెందగ నేల యున్నములు ♦ శ్రీశుని గీర్వాణమ స్తలోకునిన్
గ్రిందుగ నన్నగింపుడిది ♦ కర్జముపొందగ నీసతీమణిన్.

5. ఇ వ శై ప్ప రు మ్వ రి శు.

శ్లో॥ భూతావిష్టముపానమస్య లాణ్డవమిమాం లబ్ధుం ననత్వాధనం
నష్టానీలసరోజలోచనరుచి బింబాధరే పాండిమా।
మాద్యన్త్యగ్నిగిరిప్రభేదనవవే గ్నామాని సంకీర్త్య త
ద్భక్తానాం పదధూళి ముంచమువదనాఘాతే నిధత్తే దురితమ్॥

ఉ. ఈమెనుఁ బొందగోరు విధ ♦ మీగతి భూతము సోకియున్నయా
భామనటింపగా దకట ♦ భానురబింబఫలాధరోష్ఠముం
దామరనవ్వు కన్నుగవ ♦ తద్దయుఁ గాంతి విహీనమయ్యె నో
కోమలులార కంసగజ ♦ కుంభవిదారణదక్షు దైత్యజి
న్నామము లుచ్చరించి వెస ♦ నాతిశరీరమునం దదీయప
త్తామరసద్వయీరజము ♦ దండిగఁ బూసిన శాంతినొందెడిన్.

6. త ణి యు ం పొ ఖ ది న్ని.

శ్లో॥ భూతావిష్టఇవ ప్రనృత్యథభృశం వ్యాధిస్తు తస్యాః పరాం
వృద్ధింయాతిన జాతుశామ్యతిగుణో నేయంచికిత్స్యా భవేత్।
సుత్రామోపలనీలసుందరతనో భక్తప్రజస్యాంఘ్రిగం
రేణుం తద్వపుషి ప్రలింపత తతో నాన్యా చికిత్సోచితా॥

చ. అనవరతంబు మీగు శివ ♦ మ్మాడుట నీవరవర్ణినీవ్యథల్
ఘనమగుచుండె తగ్గుదల ♦ గానము నీలఘనాభభక్తప
ద్వనజపరాగమీ కలికి ♦ వాడిన మేనునఁ బూసిరేని యీ
వనటుశమించు లేదొకయు ♦ పాయము దీనికిఁ దుల్యమిద్ధరన్.

7. అ ణ ం గు క్క రు మ అు ం డు.

శ్లో॥ అస్యా రూపజితాదితేయసుదృశో వ్యాధేః ప్రతీకార ఇ
త్యజ్ఞానాదజయా క్షితీర్య మదిరాం క్షుద్రామరేభ్యో ముదా।
స్తుత్వా నృత్యథవశ్రీమాయహిభవేద్వ్రిహ్యత్కరంఖాదతో

బాలేయస్యవికంపితోష్ఠపుటపంక్తిత్రాసనం కర్మవ
త్తస్మాద్భాగవతాం స్త్రయీపథజుషో భక్త్యా భజధ్వం సదా॥

సీ. తనుకాంతిజితదివ్య ♦ తరుణీలలామున్గాను
తేజరిల్లెడు నీవ ♦ రాజముఖికి
సహజమా భేషజం ♦ బనియెంచి యాజమును
మద్యంబు గొనుమని ♦ మాటిమాటి
కథనుద్దైవంబుల ♦ కర్పించి వినుతించి
హస్తతాళధ్వను ♦ లతిశయిల్ల
మీభుజంబులుహీన ♦ శోభంబులై కంప
మొందంగ స్వాత్యంబు ♦ లానరజేయు

తే. గీ. మగువలార యిదేమి క ♦ ర్మంబు చెప్ప
పండబోసిన ధాన్యంబు ♦ సంపుమీగ
దినెడుగాడిద పెదవుల ♦ తీరు జూచి
సంతసిల్లిన భంగి మీ ♦ నరణి యొప్పె

8. వేదం వల్లార్గై.

శ్లో॥ వేదాభ్యాసపరాన్ హరింత్రిశివతో భక్త్యా న్వసత్ప్రోక్త స
ద్భక్త్యాసూరిపతేరిమాంసువదనాం పాదాబ్జయోః పాతసు।
ఏతద్వ్యాధ్యపనోదనక్షమమిదం సాన్యద్వినింద్యాసు నా
మాకీన్య వ్రీడిగాయ గీతనివహం యస్త్ర్రైనం తద్ధిక్॥

ఉ. వేదములెల్ల నేర్చి కడు ♦ విప్రతికెక్కిన వారిఁబట్టి దా
మోదరుపాదపద్మములు ♦ ముద్దియచేతను ముక్కజేయు నీ
బాధదొలంగునద్దియె యు ♦ పాయము గాని నిషిద్ధకృత్యసం
పాదనలాంబనాత్ములయి ♦ పాటువడంగ నికేమి మేలగున్.

9. కత్త్రయినాలంగోర్.

శ్లో॥ ఉమాపతిగ్రపవిహాస్యమానపటహాభ్యాసానుసారం ముహు
స్వాత్యంతిర్వ్యతధైర్యచోభిరసురాన్ క్షుద్రాంస్తువంతీభ్యోకమ్।

యుస్మాన్నోత్సహతే విలోకయితుమప్యాత్మామమాయంహరేః
పాదాబ్జం నుతభేషజంపి పరమం తన్వార్వ రుజోబాధితుమ్॥
ఉ. తప్పెటఁగొట్ట పుల్కసుఁడు ♦ దానికిలోఁగి నిహీనదేవతన్
నిప్పగ మీనుతించు నుతి ♦ వీనులనే వినజాల నీపనుల్
తప్పనిమీఁదఁ దోఁచదిఁకఁ ♦ దండిగవలె స్మరనలందయాళువై
నుస్పవఁ గాచుమాధవుని ♦ మోదముతోనుతియింప నీమెతన్
దప్పు మనోజవేదనలు ♦ తథ్యముగానిదియే చికిత్సయా.

10. ఉన్మత్తమత్తగం.

శ్లో॥ శ్రీకృష్ణంపరివిహాయ దైవమపరం నైషా హ్యదాభావమే
త్స్వప్నః క్షుదగిసురార్చనాత్కిముఫలం న్వత్యేనవా తత్పరః।
లక్ష్మీశం నిగమాస్తవాక్పరిషదామీడ్యం పతిం ద్వారకా
వాస్తవ్యం నుతి సంభ్రమాత్సపులకాహ్లాసకాన్నృత్యతి॥
ఉ. నెన్నునిఁదక్క యీనెలత ♦ వేరొకవేల్పు భజింపఁబోదు మీ
సన్నుపుబోహిన్పుల్గదే ♦ సారెకునృత్యము సల్పనేల యా
పన్నులఁగాచువాని శరీతి ♦ వాక్యతతిపరితిపాద్య ద్వారకా
సన్నిహితు స్వరేఖాధర ♦ సాగిలిమ్రొక్కినుతించిపాడుఁడీ.

11. తోఖపాడి.

శ్లో॥ నత్వానర్తనమాచరయ్య సురరాణ్నీలాభగాత్రంహరిం
స్వస్తిభూయవిశుద్ధకీర్తికలితశ్శీమాన్ శతారిః పురా।
యజ్జగ్రన్థసహస్రమస్తకలుమం తస్మిన్దశైతాన్పఠ
న్వృక్షానముక్తసమస్తదుఃఖనివహా స్స్యాల్లోకపూజాపదమ్॥
మ. పురుహూతోపలసుందరాంగునిపదాం ♦ భోజంబు హృత్ప్రీతిను
స్థిరభక్తిన్నుతియించి కీర్తిఖనియా ♦ శ్రీపుర్యధీశుండు కే
సరమాల్యాంచితమౌని కూర్చిన సహ ♦ స్రశ్లోకిలో నీపదిన్
కరమావృత్తినొనర్చువారి పటుదుః ♦ ఖంబు ల్వినష్టంబులౌ.

శ్రీమతే శఠకోపాయ నమః.

శ్రీమతే రామానుజాయ నమః.

చతుర్థశతకము - ఏడవ దశకము.

[శీలమిల్లాచ్చిరియనేలుం]

అవతారిక :— ఈయాళ్వారు తెలివినొందినవారు నాతి సహింపశక్యముగాని యీ శ్వాసాలాభ క్లేశము ననుసంధించి సర్వేశ్వరుడు తన ఆపన్నులనుపయోగించు స్వభావము గలవాడై యున్నాడనియు ఆపన్నులను నెఱింగి తొలగింపశక్తుడనియు, ఆపన్నులు నష్టపడకుండదగిన ప్రాప్తిగలవాడనియు, విశ్లేషించినను ఉపేక్షింపదగని దివ్యమంగళ విగ్రహ సౌందర్యము గలవాడనియు, ఆపన్నులకుండుకుండిన శక్తియు పరికరమును గలిగియున్నవాడనియు, నీవు నాకు అనుకూలచేతనులను గల్పించు సమర్థుడనియు తలచియున్నాను తను ఉపేక్షించినయెడ వుపయోగింపనెప్పుడుచే సగమపద మందున్నను ఆ పయుఁగ్గేలంబి ఈయాళ్వారుడు తననెదుట సేవ సాధించునట్లు సనిమర్తి నొందియుండక బహుగ్రము సహింపనట్లు చిన్నవాండ్లు నేడ్చునట్లు "హా రామ హాలక్ష్మణ హా సుమిత్రే హాగాముమాతస్సహా మైథిలినాథ! ఏవం విలాపహూహమల్ప భాగ్యా మహార్ణవే నౌరివమూపసనా॥" అనునట్టు మొఱబెట్టినట్లును, తద్విధపినూ తేనను యుక్తవాదిననివాక్యమాదా సుతనోకిని॥ నన్నైవదేవీ వినగాదనితాత్స్రి గమేఱ పుత్రిని రాఘవ పేరిని" అన్నట్లు స్వామి అరణ్యమునకు బోవునపుడు కౌసల్య మొఱబెట్టినట్లును మొఱబెట్టినారు. ఇందులో "శీలమిల్లాచ్చిరియనేలుమ్" అను పాశుర మువుఱ్చారు.

1. శీలమిల్లాచ్చిరియనేలుమ్.

శ్లో॥ జ్ఞానస్వరూప వినిగీర్ణసమస్తలోక
నారాయణేత్యసకృదావ్హయత స్సశోకమ్ ।
నాయాసి మాం నయసి నో భవదంతికం వా
క్షుద్రోపి వ్యాహం బహుళ పాపరతః కుశీలః॥

ఉ. శీలము లేని నీచుఁడను ♦ చేసిన పాపములో యసంఖ్యముల్
పాలక బోధమూర్తి హరి ♦ పద్మదళాక్ష యటంచు నిన్ను నె
ల్లాలముఁ బిల్చుచుంటి నతి ♦ కమ్రశుభచ్ఛుభవిగ్రహంబు నే
నేలఁ గనంగరావిచటి ♦ కెప్పుడు బిల్చవు నన్ను నిచ్చనన్.

2. కోళ్ల మాళా.

శ్లో॥ త్వత్కల్యాణగుణానుభూతిజనితానందాంబుధిప్రాపణా
దార్యాంఘ్రిప్రమితత్రిలోక నిజదాసాపేక్షితార్థప్రద ।
ఇత్యాక్రోశపరస్య మేఽపి సవిధం నాయాసి మాయాచణ
త్వద్రూపంమమసంప్రదర్శనాయ సకృత్ జోతిర్మయం శ్రీఘఖ॥

మ. పదమూనాత్తసమస్తభూభువన ని ♦ స్ఫారప్రమోదాంబుధి
ప్రదము త్వన్నివాసయుంచుసుదివా ♦ రాత్రంబులుత్కంఠతో
వదరన్వంచనఁజేసి నాకడకు నో ♦ పద్మాక్ష రావేల నీ
కిదినాయందె యొసంగుదర్శనము నే ♦ నింకెద్దిఁ గోరన్మదిన్.

3. ఈ వి లా ద తీ వి న్నై గ ళ్.

శ్లో॥ ధామోద్ధరాంఘ్రిమితవిష్టప లోకనాథే
త్వత్కృత్యశీర్ణహృదయం ప్రవదశ్రునేత్రమ్ ।
మామేత్య పాపనిరతస్త్వమితి స్ఫుటంనో
బ్రూషేకియద్వృజినమాచరితంమ్మయేశ॥

ఉ. నాశములేని యెన్ని వృజి ♦ నంబులనే మును చేసియుంటినో
శ్రీశ ప్రసారితాంఘ్రినర ♦ సీజవశీకృతసర్వలోక యం
చాశనుఁజెంది మ్రొక్కులిడి ♦ యాత్మఁ గరంగి జలావిలేక్షణా
భ్యాశుడనౌచునున్న నను ♦ బాపివి నీవనిపల్కరాదె యో
కేశవ వచ్చినాయెడకు ♦ కృత్రిమమేలవహింప నీశ్వరా.

4. కా ణ వం దె న్క ణ్మ గ ప్పే.

శ్లో॥ మృత్స్నేయోనిజయత్నతస్సురగణైర్నిష్టప్తహేమద్యుతి
స్త్వంలక్ష్మీస్రశ విలోచనాబ్జయుగళీకాంత్యాసమేత్యాన్తికం।
తిష్ఠేకంక్షణమగ్రితోమయికృపాంకుర్వన్నితి ప్రత్యహం
విక్రోశామి నిరర్థకం తవపురః కింవాలభేఽహంఫలమ్॥

ఉ. సూరులుసైతమ్మాశపడి ♦ చూడఁగఁజాలని వాక్పథాతిగ
స్ఫారమహత్త్వశోభితుని ♦ భర్మనిభాంగుని నిన్నుఁజూడనే

గోరుచునుంటి నెక్కడపరి ♦ కుంభినికిందిగి నాకు నీలస
త్పారశతోపమాకృతిని ♦ జూపుము లంబు భృశోత్తినిన్నుఁ గై
వారముసేయు కెల్లగను ♦ వన్మునినాయకు దోచె నేటికిన.

5. అప్ప నేయు డలా ర్తి యూనే.

శ్లో॥ స్వామిన్ శతుర్విధోద్యతాంరవిలసత్స్వేన సుయోగానిని
గ్నాత్మసార్థ చతుర్భుజాంచిత భవన్మూర్తిం దిదృక్షుస్సదా।
అత్యున్నందసమాప్తతాక్షియుగళ స్సన్నాహనసూనుద్వహన్
శోచే దశాయితుంతవోజ్వలతనూ మాయూం మహన్ముఖమ్॥

మ. ఉపచారప్రసనాత్మశీల రసన్నై ♦ నాజ్ఞాననోద్యదశ్రధాం
గసమోధస్సుటమును సత్వమునభ ♦ తాకృలో సాబాపుణ్యాకృగం
చెప్పుడు చూడగలావ సంచు మదిలో ♦ నేస్పృద్ధు కంఠించుచున్
త్రిపిలపారి నుడైన నీ రహస్యటకు నే ♦ గాంచంగ నిస్సిత్వగా.

6. నొక్క నొక్కయు నైత్య ధ్యాన.

శ్లో॥ నిత్యం మద్వపుసీంద్రియేషుచ మయి స్థానస్య చస్వవస్తుష్వపి
తాంసర్వాధార మద్వితీయమనుచరస్యోమాశ్రితాంఘ్రిద్వయమ్।
సద్యస్సం పుటపాన శోధనలసత్స్వా గాంధమూర్తిం ముధా
దృష్టుం వాంఛతిమానసంమమ హా కే సిద్ధ్యేత్సదాశిః కదా॥

చ. అనవరతంబు మత్తనువు ♦ నందు మదాత్మను నింద్రియంబులం
దనుగతినెల్లవస్తువుల ♦ యందును జొచ్చి వెలుంగువాఁడనీ
యనయము బాగుగా నెఱిఁగి ♦ యక్షియుగంబున నిన్ను జూడ నా
మనుగోని వేడుకొంటి నొక ♦ సారి మదంతికమందు నిల్వుమా.

7. అ టెం ద టెం దు.

శ్లో॥ సౌగంధ్యకమ్రతులసీనవమాలికాఢ్యం
త్వాంజ్ఞానమూర్తిమవలోక్య నిధాయచిత్తే।
జ్ఞాత్వా త్వదీయగుణరూపవిభూతిముఖ్యాన్
జన్మామయాంలినిధనోత్థశుచా విముక్తః॥

సీ. [illegible] తాంగక[illegible] ని ♦ స్తుల్యాధికు న్గాంచి ని
[illegible] మదా ♦ [illegible]
[illegible] ♦ [illegible]ఘమున్
[illegible] సుమముల్ ♦ [illegible]దసీనతుల్యపన్.

8 [illegible]

శ్లో॥ [illegible]
[illegible] ।
[illegible]
[illegible] మామ్॥

[illegible] ♦ గంధ్యస్సురత్పుష్పముల్,
[illegible] ♦ [illegible]చ్చైనసంప్రీతితో
[illegible] ♦ [illegible](బూజించి సం
[illegible] ♦ [illegible](బాటలనాడి న్య
[illegible] ♦ [illegible]మేపారగన్.

9 [illegible]

శ్లో॥ [illegible] నోదకంవా పిపాసో
[illegible]శ్రమార్గానుసారీ।
[illegible] మలయుగం పాపినామగ్రణీస్త్వా
[illegible]దక్షిణంచక్రహా[illegible]॥

ఉ. [illegible] ♦ [illegible] జలమానసీయలే
[illegible] ♦ [illegible]డడంపదలంచ లేదు నే
[illegible] ♦ పూగము[illegible]ని తెచ్చి పూజనం
[illegible] ♦ [illegible] వానిజూడగా(
[illegible] ♦ [illegible] నేడ(బ[illegible] గాంచెదన్.

10. [illegible]

శ్లో॥ [illegible] చాప్రేక్ష్య తం
[illegible]ప్రేక్ష్య సర్వా దిశః।

భగ్నాశస్స్వచమేమి పాపకృవహో౦ లం వేదవేద్యం హరిం
సాక్షాల్లోకయితుం కథం హ్యుపలభే గుర్వీ దిదృక్షా మమ॥

చ. నిరవధికప్రబోధమయు ♦ నీరజనేత్రుని వేదవేద్యు మ
ద్గురుతరభక్తి దృష్టి గని ♦ ఘోరతరాఘుపయోధి దాటెదన్
దరద సుదర్శనోజ్జ్వల కృ ♦ పానిధియంచు నమస్కరించుచున్
వరదలుగార నశ్రువులు ♦ వానిఁ గనుంగొనఁ గోరునట్టి నేఁ
గరము కృశించి నల్లెనల ♦ గాంచెదఁగాని కనంగ శక్యమే.

11. తమువిన్నకాదల్.

శ్లో॥ గాథ ప్రేమరసానువిద్ధహృదయః కృష్ణే శఠారిర్మని
స్నాథవాత్రితవిరాజమానతురుకానాథ స్సుబోధోజ్జ్వలః।
గాథానాం ప్రణినాయ యాం దశశతీం తస్యాస్ దశైతాః పఠన్
గాయన్సంభ్రమనర్తనేన మనుజః ప్రాప్నోతి ధామేశితుః॥

మ. జలజాతాక్షుని పాదయుగ్మమున సం ♦ సక్తాంతరంగుండు శ్రీ
విలసచ్ఛ్రీపురవాసియైన శఠవి ♦ ద్వేష్యుని యింపారఁగా
నిలలోఁ గూర్చిన వేయిపద్యములలో ♦ నీపంచకద్వంద్వము
చ్ఛలభక్తిన్బఠియించి పాడుమనుజు ♦ ల్బంపాప్తి మోక్షముల్బ్రవిన్.

శ్రీమతే శఠకోపాయనమః.

శ్రీమతేరామానుజాయనమః.

చతుర్థశతకము - ఎనిమిదవ దశకము.

[ప్రారంభమిద్దరౌను మ్మ్]

అవతారిక :—ఈయాళ్వారు క్రిందటిరువాయ్మొళిలో విన్నవారందఱు, నీరైపోవునట్లు మొఱబెట్టినారు. ఇట్లు మొఱబెట్టినను సర్వేశ్వరుఁడు వచ్చి మనకు ముఖము కనఁబర్చకపోవుట మనయెడల నున్న ఉపేక్షచేత నని యాలోచించి "ప్రాప్తుఁడు, సుశీలుఁడు, విరోధినిరసనశీలుఁడునైయున్న సర్వేశ్వరుడు ఇది అక్క-

రలేక దన్నుడల నాకేనా యిది కాతలను" అని విడుచుటకు నిశ్చయించి "ఆయన ఉపేక్షించిన ఆత్మాత్మీయములు నాకును అక్కరలే"దని వానియందు వాంఛపోయిన ప్రకారమును అన్యాపదేశముఖముగా సాధించుచున్నారు. అతండాదరించిన ఆత్మవస్తువే వీరికి నాదరణీయమగుచున్నది. అతఁడాదరింపనపుడు దేహాత్మాభిమానములోఁ దుల్యముగా నీయాత్మయును పరిత్యాజ్యమే. ఈదశకమందు "ఉఱమ్బినాలుఱ్ఱవిల్లా" అనునది ముఖ్యగాథ.

1. ఏరాళుమిఱైయోనుమ్.

శ్లో॥ శ్రీపద్మసద్మప్రవరా వాశ్రిత దేహభాగో
దైత్యఘ్ననిర్దళనదృష్టమహాస్త్రసారః ।
యేనాద్రియేత తనుకాంతిమిమాం మదీయాం
కిం వా తయా మమ వినాశముపైతు శీఘ్రమ్॥

మ. తనుగాత్రించినఁ బద్మయోనిభవ ♦ ద్వాఃదేవులం దాల్చువాఁ
డనయోద్యద్ఘనుఁ దైత్యనిర్దళనదృ ♦ ష్టాస్త్రప్రభావుండు దే
వని కాయస్థితిఁ జాలఁ బ్రాతు నిసు రమా ♦ ప్రాణేశుఁ డింతైన నొ
ల్లని మద్దేహరుచిప్రతాన మదిగో ♦ లా నాకుఁ జింతింపఁగన్.

2. మణిమామైకుఱైవిల్లా.

శ్లో॥ విద్యుత్పుంజవిభావిశోభివపుషా లక్ష్మ్యాశ్రితోరస్థలో
భూషాలంకృతబాహుదండయుగళశ్చక్రాయుధోద్యత్కరః ।
కైంకర్యే వినియోజ్య దాసమనిశం మత్తో గృహీతాహరణా
శ్శ్రీశో యత్సముపేక్షతే కిముఫలం స్యాత్తేన తేనాద్య మే॥

చ. మణిరుచిరంజితాంగియగు ♦ మానిని కాపురముండు వక్షముగ్
ఫణిసతిభోగతుల్యమగు ♦ బాహువులు న్కరమందుఁ జక్రముగ్
గణనకుమీఱు కీర్తియును ♦ గల్గి వెలింగెడు నచ్యుతుండు దా
గణనకుఁ దేని నా మనము ♦ గల్గిననేమి నశింపనేమియహా.

3. మడనెంజాల్.

శ్లో॥ మాతుః ప్రీతిముదూహ్య తత్తనుమపి ప్రాప్యాగతాయాం విష
క్షీరం రక్షతయా నిపీయ హతవాన్ స్తాం పూతనాం శైశవే ।

నాగేంద్రే [illegible] స్సుప్త [illegible] [illegible]
మాలయా [illegible] [illegible] మమ॥

ఉ॰ మాంత్రసద్భక్తి వేషధ్వని ♦ [illegible] స్సగో
[illegible] ♦ [illegible]
స్ఫీత [illegible] ♦ [illegible]
[illegible] జూపి [illegible] ♦ శ్రీ [illegible] నాకుళ్

4. [illegible]

శ్లో॥ మార్గాం రమ్య [illegible]
[illegible] యః॥
[illegible]
[illegible] మమ॥

ఉ॰ [illegible] ♦ [illegible]
లీలగ బంపిన [illegible]
[illegible] ♦ [illegible]
గ్నేలం బూని [illegible] ♦ [illegible] నే.

5. [illegible]

శ్లో॥ సీతాం [illegible]
రక్షో [illegible] పురీం।
రామో [illegible]
ఉ. శ్రీపతిదివ్యమంగళశ ♦ రీరగుణంబు నెఱుంగనట్టి మీ
కోప మిదేల నాపయిని ♦ కోమలులార కురంగపూర్వర
త్నాస్త్రవతి గన్నమాత్రన మ ♦ సారసనేత్రము వానియంగము౯
తీపిగలట్టి మోవి కడు ♦ దీప్తివహించెడు శంఖచక్రముల్
తావమువచ్చి నామనము ♦ తద్వశవర్తిగఁ జేసె నెంతయు౯.

2. ఏ న్నిం టి నా ల్ నో క్కి క్కి తే గ.

శ్లో॥ రమ్యారామకురంగపూర్వరపతేరీశస్య సందర్శనా
ద్దారభ్యాస్య భుజాచతుష్టయమురశ్శ్రీవత్సచిహ్నం తథా।
దివ్యాన్యాభరణాని కుండలయుగం యజ్ఞోపవీతం సదా
చాగత్యాక్షి మమాన తే కథమిదం జానంతి భక్తేతరాః॥

మ. ననుఁ గోపింపక మీరు నామనముచే ♦ సాహసాటుఁ జట్పింపుడీ
వనతావు ల్వాదజల్లు శంబరపురీ ♦ నాథుని సారెం జూచినం
తనె తద్బాహుచతుష్టయంబుమణియు౯ ♦ తచ్ఛ్రీవత్సమాత్రంబుభూ
షణజాలంబునువచ్చి నాయెదుట౯ ♦ సమ్మోహముం జేసెను౯.

3. ని న్ని పు ం టి శై క్క మా.

శ్లో॥ సౌధాళీవిలసత్కురంగనగరీనాథస్య సందర్శనా
ద్దారభ్యాస్య గదాసుదర్శనదరేష్వాసాదిపంచాయుధీ।
మచ్చత్తుర్మమ మానసం త్యజతి మాం బాధతే సర్వదా
భ్రాంతేయం దృఢితమానసేతి జననీ మాముద్ధతం నిందతి॥

చ. మతిచెడె దీనికంచు నను ♦ మాటికి దిట్టగఁబోకుమమ్మ ప
ర్వతనిభవేశ్మసంకులకు ♦ రంగపురీశుని జూచినంతనే

వితతశరాసనాసిదర ♦ విస్ఫురితచక్రగదాదిహేతిసం
తతి నృపాదయంబు కన్నులను ♦ దప్పక పాయకయుండు నెప్పుడున్.

4. సింగనిల్లాకణ్ణనీర్గళ్.

శ్లో॥ నానారామఫలప్రదద్రుసరఘురీతిమ్యత్కురంగాఖ్యపు
ర్యాసీనస్య విభోర్విలోకనదినాదారభ్య మత్పార్శ్వయోః।
తన్మాల్యాని తదంగముజ్జ్వలతరం పీతేచ తద్వాససీ
తద్ధార్యం ముకుటం వసత్యవిరతం మాతూ రుపా కిం మమ॥

మ. గళదస్రోత్కర యంచు దల్లి నను నంకాలంబు గోపించు దే
నెలుచిప్పిల్లు ఫలావనీరుహముల ♦ న్నిండైన యేణీపురీ
జలజాక్షుం గనినంతమాత్రమున న ♦ త్స్వర్ణోజ్జ్వలన్మాళియున్
తులసీదామము పీతవస్త్రరశనా ♦ దోర్దండముల్ నాదు క
న్నుల మ్రోల నతతంబు నిల్చి మనము ♦ న్నొప్పించుచుండుం జెలీ.

5. పక్కం నోక్కి నిర్క్కమ్.

శ్లో॥ దిగ్వ్యాప్తాచ్ఛయశఃకురంగనగరీనాథస్య సంసేవనా
దారభ్యాస్య విలోచనాబ్జయుగళం బింబాధరో భ్రూయుగం।
మచ్చిత్తం నముపేత్య మామవిరతం ప్రక్షీణ్వతే మత్ప్రియాః
కుప్యన్త్యస్మహ్యమియం సదా తత ఇతస్సంప్రేక్ష్య శోచేదితి॥

ఉ. ప్రక్కలఁజూచి యీసుదతి ♦ పల్మరు దుఃఖము జెందునంచునా
యక్కలు కోపగించెదరు ♦ హారికురంగపురాధినాథునే
నక్కర జూచినంతనె యా ♦ హా మధురంబగు వాని మోవియున్
చక్కని భ్రూయుగంబు జల ♦ జాతసదృక్షవిలోచనద్వయం
బెక్కుడు పాపినైన నను ♦ నేచుచు జొచ్చెను నామనంబునన్.

6. మేలుం వస్త్రత్తినం కుడిక్క.

శ్లో॥ ఆరామాఘులసత్కురంగనగరీనాథస్య సందర్శనా
దారభ్యాస్య చతుర్భుజాంచితవపుర్మోవావిహారావమం తద్వపుః॥

నీరేజాతపళాశాయతేక్షణాయుగ్మం ప్రోత్తుంగఘోణంచ మే
స్వాంతం సప్రియహారి పశ్య కిమహం మాహాత్మ్యం నిందేత్సదా॥

ఉ. నిందకుఁ బ్రేమమొప్పఁ గను ♦ నిర్మలసూ మనసందు నుల్ల సి
సుందరిచేత నంచు నను ♦ జూడఁగ నిద్దపుదృక్ప్రసూనవాటికా
సుందరకృష్ణసారపుర ♦ శోభితుఁ జూచిన నాఁటఁగోరె న
ద్బృందవినీవ్య బాహువులు ♦ విస్తృతసన్నళిలోచనద్వయం
బందముగుల్కు నాసిక మ ♦ దంతరమంతయు నిండఁ గోమలీ.

7. ని త్తై ం ద వ న్న తీ స ం ఉ ఁ క్కు.

శ్లో॥ కీర్త్యాపూర్ణ కురంగపూర్వరసుఖాసీనస్య సందర్శనా
దారభ్యోజ్జ్వలకాంతిసంవళితయా సంతప్తసోమాభయా ।
తన్వా మామనువిశ్వ రాజతి సదా మాహాత్మ్యయం నః కులే
దుష్కృత్యం జనయేదితి ప్రతికలం నిందత్యహం కిం బ్రువే॥

ఉ. ఈమె మదీయవంశమున ♦ నెల్ల గళంకము దెచ్చె నంచు న
న్నేమరకుండ నాజనని ♦ సొంపుగఁ దిట్టు కురంగపత్తన
స్వామినిఁ జూచినట్టి దిన ♦ సంబు మొదల్కొని తద్ద్యుతిప్రవా
హామిళదంగయష్టి పోలు ♦ పారగ నిల్చెను నామనంబున౯.

8. కై యు ళ్ న మ్మ క ం నై క్కు మ.

శ్లో॥ ఉచ్చాభ్రియోజ్జ్వలసౌధశంబరపురీ నాథస్య సందర్శనా
దారభ్యాస్య సరోజనేత్రయుగళం హారిక్షమధ్యం వపుః ।
ఆజానుస్వంచితబాహావశ్చ జఘనం నిత్యం పురస్తాన్మమ
ప్రాదుర్భూయ హరస్తి మానసమనాపంబాను [illegible]స్తా మయి॥

శా. హా స్తన్య స్తబ్ధుఖాబ్జయై యునిశమీ ♦ యబ్జాక్షి దాసుఁడుచునం
చ స్తప్రీతి మెకంబ తిట్టును కులా ♦ హారోచ్చసౌధావళీ
విస్తారోజ్జ్వలకృష్ణసారపురసం ♦ విష్ణున్ హరిం జూడ ద
ద్విస్తీర్ణాంబగు వత్స ఘూయధర మా ♦ వేల్లద్భుజాదండముల్
మస్తాగ్రస్థితమౌళి నాయెదుట న ♦ ల్మాఱొప్పుతోఁ దోచెడున్.

9. మున్నిన్నాదెన్ను.

శ్లో॥ సౌధాగ్రే[illegible]కురంగనగరీనాథస్య సందర్శనా
దాదే[illegible]చ్ఛురా శ్రీపతిః ।
[illegible]విజహాత్యంతః ప్రవిష్టస్సదా
[illegible] బ్రూయుర్వ్యలజ్జేతి మాం॥

తే. గీ. నిలిచెఁ బెక్కుశోభలఁ గుటసి ◆ చెలులు తల్లి
కోపగింతురు నాఁ గొని ◆ కోమలాంగి
స్యందనపురనాథుఁ జూచిన ◆ నాటనుండి
దివ్యభూషాభూషిత ◆ దేహాయుక్తి
భోగులెల్లను గలిపిన ◆ భంగి భోగ్య
భోతుండై నిల్చె మానమునఁ ◆ బోదుము విడిచి.

10. క్షతియము మిక్కదోర్కావలళ్.

శ్లో॥ స్వచ్ఛాచ్ఛనలస్నేయమిత్రకురంగనగరీనాథస్య సందర్శనా
దారభ్యాస్య వినమ్రనిత్యపరిషత్సంసేవ్యమానం మహాః ।
లగ్నం మే హృదయే విభాతి నహి తజ్జానంత్యభక్తా హరా
వేషానక్తమనా ఇతి ప్రజనికా నో మాం బహిర్దర్శయేత్॥

చ. అతిశయితానురాగ ముదిత◆యుంచు మదంబు నుపన్యహించు నీ
త్స్వతసుమహోవిభూషితవి ◆ దీప్రకురంగపురీశుఁ జూడ వాఁ
డతులసమిద్ధకాంతిరుచిరా◆ హారిశరీరగుణుఁ దాల్చి సూరినం
తతిసుతుఁడై వెలుంగు మని ◆ దక్కినవార లెఱుంగ రీప్సితిన్.

11. అతివతియాపిరానై.

శ్లో॥ దుష్ప్రేక్షాయం పరచక్రమండితకరం లక్ష్మీస్త్రిధామాశ్రితా య
త్సాహాన్ని సముద్ధైరతనూచ్చ కురుకానాథ శ్శరద్వ్యేమణః ।
తస్మిన్నేవ కురంగనామకపురీగాథా దర్శితాః పర
న్పారావారపరీతభూమివలయే శక్తో భవేన్మాధవే॥

మ. తెలియన్ శక్యముగాని దివ్యమహిమన్ • దీప్రశ్రీహస్తిశైలో
జ్జ్వలితప్రేమము దీరఁ గుయ్యిడిన యా • శ్యాగ్రాప్తశై నట్టి ని
ర్మలసాహస్రమునందు నీదశకమున్ • మర్త్యుల్పఠింప న్సదా
జలధిప్రావృతభూమియందు జలధి•శ్యామాంఘ్రి చేకూరెడున్.

శ్రీ మ తే శ ఠ కో పా య న మః.

శ్రీమతేరామానుజాయనమః.

పంచమ శతకము – ఆఱవ దశకము.

[కడల్ ఞాలమ్.]

అవతారిక :—క్రిందటి తిరువాయ్మొళిలో నీయాళ్వార్ల నాయికకు ప్రీతియు నప్రీతియు సమముగా నడిచెను. ఈ రెండును కలిసినప్పుడు ప్రీతియే హెచ్చగును. కాని యీమె భాగ్యహానిచే నప్రీత్యంశమే హెచ్చెను. క్రింద తిరువాయ్మొళిలో రూపసాక్షాత్కారము కలుగుటచే వానిని స్మరించి ధరించియుండు అవస్థ పోయినది. ఇట్లు ప్రియుని విరహముచే కృశించియున్న యీమె వాని ననుకరించి కొంత సమాశ్వాసము నొందుటకు ఆలోచించెను. కొన్ని యర్థములే నుపన్యసించువారివలె జ్ఞానముద్రగలదియై గీతోపనిషదాచార్యునివలె నుండెను. ఈమెతల్లి యీమెస్థితిని జూచి యీవికార మీమెకు మణిమంత్రౌషధాదులచే గలిగెనా యని శంకించి అట్టిలక్షణము లీమెయందు గనబడకపోవుటచే నట్టిది కాదని తెలిసికొనెను. ప్రియునితో గలిగిన విరహముచే బుట్టిన యుత్కంఠ నపనయింపగోరి యీమె సర్వేశ్వరు ననుకరించి కొంత సమాశ్వాసము నొందుచున్నది యని తెలిసికొనజాలక కలతపడి "ఇదేమి నీకూతురిట్లనుచున్నది ?" అని బంధువు లడుగగా నీమెతల్లి సర్వేశ్వరవచనసాధర్మ్యముచేతను, జ్ఞానముద్రాదులచేతను యీమెకు సర్వేశ్వరుఁడావేశించియుండవచ్చునని చెప్పుచున్నది. అంతియకాని వాని ననుకరించి సమాశ్వస్త యగుచున్నదని తల్లి తెలిసికొనలేక పోయినది. "దుష్టకాళియ తిష్ఠాత్ర కృష్ణోఽహమితి చాపరా" అన్నట్లు తిరువాయ్ప్పాడియందున్న గోపికలు కృష్ణానుకారముచే తమవిరహవ్యథను శాంతింపజేసికొన్నారు. గోపిక లొకయవతారమందున్నవారగుటచే నాయవతారచేష్టితములనే అనుకరించినారు. ఈనాయిక భక్తిరూపాపన్నజ్ఞానమును బొందినదగుటచే నుభయవిభూతినాయకు ననుకరించుచున్నది. స్త్రీత్వమునకెల్లయైన యీమె పురుషోత్తముఁడు చెప్పు వార్తలను చెప్పుచున్నది. క్రింద తిరువాయ్మొళియం దీమెకు గలిగిన రూపసాక్షాత్కారముచే విగ్రహవైలక్షణ్యమే ననుభవించినది. ఇదియే శుభాశ్రయము. దేహాత్మాభిమానము హెచ్చగా మఱియేదియు తోచనట్లు ప్రకారియైన యాతనివరకు వెళ్లిన

తన్ను ననుసంధించిన భావనాప్రకర్షముచే అతఁడు తానైనట్లు పలుకుచున్నది. భావనాప్రకర్షముచే తాదాత్మ్యభావమొందిన స్వనాఽసోఽహమాత్మనా, భవత్యభేదభావశ్చ తత్సాత్త్వ్యాపదేశో వామదేవవత్ "తద్ధైతత్పశ్యన్ ఋషి ర్వామదేవః ప్రతిపేదే, అహం మనురభవం సూర్యశ్చ" "మత్త స్సర్వమహం సర్వమ్" అన్నట్లు తనను అతఁడని భావించినయువతి అతఁడు చెప్పు మాటలను తాను చెప్పవచ్చును. ఇందులో "ఉత్తార గోపిక్నోక్తి" అనువది ఉయిర్ప్పాట్టు.

1. కడల్ ఞాలమ్.

శ్లో॥ కర్తాఽహం జగతో బలేః కరతలాదాచ్ఛిన్నవానస్మి త
త్రాత్రింత్వావత్రీన్ గోపవధూనవిలే ముగ్నం తదుత్థాతవాన్ !
దుష్టాన్ తద్విలయో నివేశ్య సుచిరం గోప్తాఽహ మిత్యాలప
త్యావిష్టః కిమియం సారి ర్వ్రమసుతావాచః కథం వచ్మి వః॥

శా. నేనే సేసితి నబ్ధివేష్టితమహి ♦ న్నైనైతి నాస్వధ్వియుక్
నేనే గొంటి సముద్రవేష్టితమహి ♦ న్నైనెత్తితిన్ దంష్ట్రిచే
నేనే భూమిన్ని మ్రింగితిన్ లయదశన్ ♦ నేనే సమస్తంబటం
చునారీమణి పల్కుమాటలను నే ♦ నేరీతి వాక్రుత్తు నీ
చాన స్సృష్టి రమాసఁడంచు దలతు ♦ న్సాధ్వీమణు లెవ్వంటిరే.

2. కర్కుం కల్వి క్కే నాయిలనే.

శ్లో॥ విద్యానాం నిధిరస్మి తత్ప్రచయితా చాహం తదీయార్థవి
త్తేత్తా చాహ మశేషతత్ఫలమపి స్యాగ్ని సర్వవిద్యావిభుః |
విద్యాశ్చాప్యహమిత్యనారతమియం బ్రూతే మురారిస్త్వమా
మావిష్టః కిము మత్సుతాప్రలపితం కిం వచ్మి వో రోపితః॥

సీ. సర్వవేదాంతవా ♦ క్యార్థవాచ్యుఁడ నేను,
వేదవిద్యలకెల్ల ♦ విభుఁడ నేను
వేదవిద్యాకర్త ♦ వెలయంగ నేనౌదు
వేదతాత్పర్యార్థ ♦ వేత్త నేను
వేదవాఙ్నికురుంబ ♦ విహితకర్మవితాన
ఫలదాత నేనియు ♦ పాసకులకు

ననుచు నాప్రతిజ్ఞ • యుదాహృతమును బల్కు-
విదితమేమి చిత్రమో • నెఱుఁగరాదు

తే, గీ. సకలవిద్యాప్రవీణుఁడు • సకలలోక
సర్గపాలనసంహార • చతురుఁడైన
విస్తరశ్రీప్రదుఁడను గా • విష్ణుఁడనుచు
దలతు నామది తథ్యమో • తమ్ములార.

3. కా గ్గి న్న ని ల ను ల్లా సు.

శ్లో॥ పృథ్వీవాయునభోఽగ్నిజీవనముఖాన్యేతాని భూతాన్యహం
స్యామిత్యేవ వదత్యనారతమిదం స్థిత్వాపి నిస్సత్త్వతే ।
ఏనాం వస్తుతయా విరోధనయనేనాం క్షాంత్వా కిము నిష్ఠితా వాక్,
కిం బ్రూయాం మమ జల్పితాని ముహురేవాస్మిన్ జనాః శ్రోత్రియాః॥

చ. కనులకుఁ గానవచ్చు ధర • గాలి జలంబనలంబు నాకసం
బని చెలువొందు భూతములు • నైదిటిఁ జన్నికిఁ గ్రి సవనాక
వనధిసవర్ణుఁడే జీవనిత • పష్మ్యఁఁముసం దనిమానుఁడే యిత్యనో
యని తలతు స్మదీయ జలధి • హీనమయ్యెను మదీయప్రతిజ్ఞ తా
నొనరుచు చేష్టలేమనుచు • సుగ్గ్రులులార వచింతు నిమ్మెడన్.

4. కే యొ గి న్న క ర్మ యొ ల్లా సు.

శ్లో॥ భూతే భావిని వర్తమానసమయేఽనుష్ఠేయకర్మాణ్యహం
తత్తత్కర్మసు చోదకోఽస్మి చ స్వయం భోక్తా ఫలస్యాస్య హామ్।
ఇత్యేవం గదతీయ మదీబుజముఖే మేనాం కిమావిష్టవాన్
శోణాక్షాయతలోచనః కిమువదామ్యస్మత్ప్రతాయాం దశామ్॥

మ. ధరఁ గాలత్రయమందు జేయఁబడు స • ద్యాగాదికర్మంబులన్
బరిపాలించెడు వాఁడ నేను ఫలము • ల్త్యాగించు వాఁడేను త
త్పరిభోక్తృత్వము నాదియంచు బలుకున్ • బద్మాక్షి నాప్రజ్ఞికిన్
హరి యావిష్టుఁడటంచు నెంతు మదిలో • నాతన్వియాలాపముల్
ఎరుగన్ జాలని మీకు నేపగిది నే • నేర్పాటు గావించెదన్.

5. తిరంబా మల్లగ్గాక్కిన్నెన్.

శ్లో॥ ధాత్రీం రక్షితవానహం కుధరముత్స్యేకస్సముత్క్షిప్తవాన్
దైత్యాన్స్వర్గతవానహం రణముఖే పంచాపి సంతాపితవాన్ ।
క్షీరాంభోధిమహం పురా మథితవానిత్యాలపత్యేవ తా
మాశిష్టః కిము కంధనీలసుతనుః కింవచ్మి తద్వ్యాహృతీః॥

సీ. నిస్సహాయుఁడనై నే ♦ నిలిచి యీజగమెల్ల
వదలక లక్షించు ♦ వాఁడ నేను
నిశ్చలస్థితిఁబూన ♦ నిర్ఘాతవృష్టిని
ధరనెత్తి కాచిన ♦ దక్షుఁడేను
ధర్మనిష్ఠులఁ జేసి ♦ ధరణిఁ బీడించెడు
దానవాళిని జంపు ♦ దండి నేను
పిటియు సోతూపాయ ♦ వితతిని జూపించి
యాపస్త్రైడుగురఁ గాచి ♦ నట్టివాఁడ

తే. గీ. జలధి మథియించి పీయూష ♦ సారమసుర
చయము ద్రావంగఁ జేసిన ♦ సయువిదుండ
నేననుచు బల్కు నాపతి ♦ నీరజాక్షుఁ
డా సుతనుభ్రువ నాశిష్టుఁ ♦ డయ్యె నేమొ
చెప్పనేర్తుని యొలనాగ ♦ చెలిమిదములను.

6. ఇనవేయమత్రైయెందినేన్.

శ్లో॥ గోగోపవ్రజరక్షణాయ పృథులం శైలం సముత్క్షిప్తవా
నుక్షస్సప్తనికృత్తవాన్నృపగణాం బృందావనోఽపీపలమ్ ।
గోపానామహమేవ నాథ ఇతి సా లాలప్తి దేవోత్తమ
స్త్వద్వాపిష్ట ఇమాం మదీయతనుజాశీలం కథం వో బ్రువే॥

చ. కుధరము నెత్తితి వ్రమద ♦ గోవృషభంబులఁ గూల్చినాఁడ ని
రధిని కుథించినాఁడ పసు ♦ రాజని మేకిలి గోపజాతికే

నధికుఁడనంచు బల్కు హరి ♦ నాక్షికి సర్వసురేశుఁ డైన న
శ్రీధరుఁడు బట్టినేము కద ♦ కాంతలు మనస్సును చేయువెల్ల నే
విధమున మీకుఁ జెప్పెదను ♦ విస్తృతలోచనలార పల్కుఁడీ.

7. ఉ త్తా గ్గ ళ న క్కి న్గై.

శ్లో॥ నస్యాత్మోఽపి మమాత్ర బాన్ధవజన స్సర్వోఽపి మే బాన్ధవాః
కుర్యాం మచ్చరణాశ్రితాన్ కృతిచన స్యాద్భక్తి రన్యా జనాః
జహ్యాం తత్తదభీష్టమేవ ఘటయ న్నిత్యాలపన్త్యేవ తా
మావిష్టః కిమసౌ హరి ర్ఘనమతి ర్గోపస్త్రీ కథం వా బ్రువే॥

ఉ. ఎవ్వరు లేరు బంధుజను ♦ లెల్లరు నాకిట బంధువర్గమే
యెవ్వరినైనఁ జేయఁగల ♦ నిష్టము చుట్టలుగా ఫలాప్తికై
యెవ్వరునన్ను జేరుదురొ ♦ యోవను జూచెద నారివంశము నీ
జవ్వని పల్కు నీమె కల ♦ సారసనేత్రుఁడు పట్టినేమొ నే
నేవిధమంచు దెల్పఁగల ♦ నీ చెలిచేసెడు చేష్టలన్నియున్.

8. ఉ రై కి న్న ము క్క ణ్ణ రా న్.

శ్లో॥ రుద్రోఽహం జలజాతసంభవసునాసీరావహం నాకినాం
వర్గశ్చాప్యహమేవ దివ్యమునయో మన్వాదయశ్చాప్యహమ్।
ఇత్యేవం పరిజల్పతీయమనిశం పాథోధివర్ణా స్త్వియ
మావిష్టః కిము మత్స్యతాపరిలపితా న్యా వేద యేయం కథమ్॥

చ. గిరిశుఁడ నేను సృష్టయుని ♦ కీర్తితుఁడౌ కమలాసనుండ నే
సురలు సురాధినాథుఁడును ♦ సువ్రతులైన మునుల్ ప్రజాపతుల్
నరవిని నేనె యంచు జల ♦ జాతవిలోచన పల్కు నీమె కా
మురమథనుండు పట్టి యిటు ♦ మూర్ఛను జేసెనటంచు నెంచెదన్
వరతనులార నా దుహిత ♦ బాధలు నేమని విన్నవించెదన్.

9. కొ డి య వి నై యా ధు మి ల నే.

శ్లో॥ కర్మాయత్తనరాఘహృద్విదళనకూరాణి రూపాణి మే
నస్యుస్తాన్యహమేవ దుష్కృతికృతిభిః పుంభిస్సదా కారయే।

లంకాయాం అన్వేషిత సీతాయాః ఇతి ప్రోద్ఘోషితీయం వధూ
గాఢస్థా కిము విస్మృరధ్వః ఇమాం కిం వచ్మి తద్వ్యాహృతీః॥

సీ. కర్మ వశ్యులనొంచు ♦ కర్మసమూహముల్
నన్నంటఁగాఁజాల ♦ వెన్నటికిని
ఆశ్రితాళికిఁ బాప ♦ మంటకుండఁగఁ జేతు
నాశ్రితాగల కవి ♦ యంటఁ జేతు
కూర్రాత్ముఁడౌ దేవ ♦ తారాతిలంకను
బడఁగొట్టితంచు నీ ♦ వడతి పలుకు
ప్రతిష్ఠనిరసన ♦ ప్రభవిష్ణు నన్నగా
రాతివాహనుఁడైన ♦ రమణుఁడెలమి

తే. గీ. నీవు తావిష్టుఁడై యుండె ♦ ననుచు దలతు
పాపినా నాదు పుత్రిక ♦ పడెడు పాట్లు
చెప్పు చెప్పుమటంచు నన్ ♦ జేరియడుగు
మీకు నేమని చెప్పెద ♦ మ్రొలతలార.

10. కోలంగోళ్ శవర్ణముమ్.

శ్లో॥ సౌఖ్యార్థాయుక్ దైవతాలయమహం దుఃఖప్రదో నారక
శ్చాచ్ఛిన్నానిఃసీమప్రేధా పరమం మోక్షోస్యహం శాశ్వతః।
జీవాః కర్మవశానుగాః ప్రకృతిరప్యేషాఽహమిత్యాలప
త్యావిష్టః కిము వారిజాక్ష సుతనుః కింవా బ్రువేఽన్యాః స్థితిమ్॥

మ. అపరిచ్ఛిన్నసుఖప్రదాత్మక మను ♦ ర్వ్యావాసమున్నేను దుః
ఖపరీతంబగు నారకంబు నగుదున్ ♦ కాలాతిగంబైన య
య్యపవర్గంబును నేన యాద్యమగుజీ ♦ వాత్మౌఘమున్నేనె స
ర్వపదార్థాంబుల కాదియైన ప్రకృతి ♦ న్నాలింప నేనౌదు నం
చెపుడీతన్వి వచించు బట్టడుగదా ♦ యీమేన నబ్జాభుఁడో
చపలాక్షీమణులార యీ మెద్దశ నే ♦ చందాన నేఁ దెల్పెదన్.

11. కొం ద ల్క ల క్కొం గై క్కు డ్.

శ్లో॥ శ్రీభూనీళాహ్వాదీశం శ్రితజనవరదం సంస్తువన్భక్తితః ప్రాగ్
యత్తాసాహస్రిం వ్యతానీచ్ఛఠరిపుమునిరాడగ్రణీర్భక్తిభాజామ్।
తత్రైతత్పద్యజాతం నిరతమతి పఠన్నాశనవస్సంపదాఢ్యో
లక్ష్మీనాథాంఘ్రిభక్తప్రియతిపదయుగారాధకస్స్యాద్ధి లోకే॥

శా॰ శ్రీభూనీళలవల్లభున్ శ్రితజనా ♦ సేవ్యాంఘ్రియుగ్మున్ స్వరా
దాభు న్భక్తి నుతించి కారితనుజుం ♦ డాళ్వారసూనాథకా సం
శోభాయుక్తముగా రచించిన లస ♦ చ్ఛ్లోకాళిలో నీపదిన్
లాభంబంచు బఠించువారికి యశో ♦ లాభంబు సిద్ధించెడున్.

శ్రీ మ తే శ ఠ కో పా య న మః.

శ్రీమతేరామానుజాయనమః.

పంచమ శతకము - ఏడవ దశకము.

[నో త్త నో న్బు.]

అవతారిక :— క్రిందటి తిరువాయిమొళిలో నాళ్వార్లు సర్వేశ్వరు ననుసరించి ప్రాణముల నిలుపబెట్టుకొన్నారు. అనుకరించి ధరింపవలసివచ్చిన కలత పుట్టినప్పుడు కూడ సర్వేశ్వరుఁడు వచ్చి ముఖము కనబర్చలేదు. ఇందుకు మూల మేమనఁగా— తనయెడ నాశాలేశము గలవారివద్దకు వచ్చి తానే ముఖము కనబర్చు స్వభావముగల యీశ్వరుఁ డుపేక్షించియుండుటకు గారణ మేమని యాలోచించినారు. ఇక నిట్లు తే జరుగును. ఈశ్వరుని విడిచి యుండలేనంత యుత్కంఠ వీరికి స్వభావసిద్ధమై యుండెను. దానిని వీరు స్వరూపమని తెలిసికొనజాలక ఉపాయమని తలంచిరి. తమ యకించనత్వమును దెలియజేసి వాని తిరువడియందు శరణాగతిని జేసిరి. స్వామి సముద్ర తీరమందు లక్ష్మణసుగ్రీవాదులతోఁ గూడియుండగా విభీషణుఁడు "రావణో నామ దుర్వృత్తః" అని తనవిక[illegible]ను పురస్కరించుకొని వచ్చి పెరుమాళ్ల తిరువడుల యందు పడినట్లు వీరును పిరాట్టిమార్లతోను నిత్యపరికరములతోను శ్రీవరమంగళనగర మందు తిరువవందాళ్వారుపై వేంచేసియున్న వానమామలస్వామితిరువడులయందు మొదలునరికిన చెట్టువలె పడి శరణుజొచ్చిరి. ఈ తిరువాయిమొళియందు "ఆరా నక్కు నిన్పాదమే శరణాకత్ తందొళిందాయ్" అనునది ముఖ్యపాట్టు.

1. నోఁత్రి నోన్బి లేన్.

శ్లో॥ నధర్మస్సంచిక్యే వ్రతనురపి నజ్ఞానవిభవో
నవా భక్తిశ్శ్రద్ధా తవ మురరిపో పాదజలజే।
తథాపి త్వాం హిత్వా క్షణమపి నహే నాహమనితుం
దయాళో మద్రక్షా నభవతి భరస్తేఽఖిలభృతః॥

చ. వ్రతముల సల్పలేదు మెయి♦వాడఁగ జ్ఞానము సున్నయైన నీ
యతిహ్లాదయ ప్రచింత్యచర♦ణాంబుజుఁ బాసి సహింపఁ జాల నా
తతఫణిరాజభోగశయి♦తా వనశైలనివాస లోకర
క్షిత భరమౌనె నీకు ననుఁ♦జేకొని బ్రోవ భవార్తి వేఁడితిన్.

2. అంగుత్తేన నల్లేన్.

శ్లో॥ నిత్యం త్వత్సేవనైకప్రవణమతిరహం నోవృణే స్వర్గవాసం
నైవాస్మిన్ప్రీచతే మే జగతి నివసతిస్త్వాం వినా శేషశాయిన్।
ప్రాంశుప్రాసాదమాళిప్రతిహతశశభృత్స్యందమానామృతౌఘై
రార్ద్రీభూతే వనాద్రిస్థితకురుకరుణాం మయ్యనాథే పరాత్మన్॥

ఉ. నిత్యులమాడ్కి నీసవిధ♦నిమ్మజరించెడు వాఁడఁగాను సం
స్తుత్యచరిత్ర సంసృతిని♦దూలెడువారలఁ బోలనయ్య ని
న్నృత్యువిభేదిఁ జూడ మితి♦మీరిన రోఁశలతోడ నుంటి నో
దైత్యపురీవిభేది హేమ♦ధామకమన్మణిహర్మ్యరాజిసం
నుత్యవనాద్రినాథ నను♦నూల్కొని గావుము దీను నొక్కనిన్.

3. కరుశ స్వల్కొడి.

శ్లో॥ తాక్ష్యాంచద్ధ్వజ చక్రమండితకర ప్రావృట్పయోదాభ మా
మజ్ఞం జ్ఞానినమారచయ్య భవతః పాదాబ్జదాసం వ్యధాః।
త్రైవిద్యప్రవరైరనేకవసుధాబృందారకైస్సేవితే
వానాద్రౌ స్థితవాన్మదక్షివిషయః కా నిష్కృతిస్తే విభో॥

మ. గరుడాంచద్ధ్వజ చక్రమండితకరా ♦ కాదంబినీసచ్ఛవీ
పరమవ్యోమనివిష్ట లక్ష్మినివసా ♦ స్వాత్మార్థ సుజ్ఞానిగాఁ
గరుణం జేసితి దాస్యమందవడి సదా ♦ కర్మిష్ఠస్వాద్వైతాదికా
కరివానాద్రి వసించితీవు కృప న ♦ న్నాసంగ దేవోత్తమా.

4. మా రు శే ర్వ ట్ట.

శ్లో॥ శత్రూభూతనృశంసకౌరవశతం హంతుంచ కుంతీసుతాన్
భక్తాన్ పాలయితుంచ కూటకదనం నిర్మాయ నిర్దేహిథ।
అశ్రాంతద్విజతస్యమానసవనోద్భూతధ్వనిధ్వానితే
నానాగ్రాస్థిత కుత్ర శేత్వధిగమస్యన్యత్ర వదే త్యావ్యయ॥

ఉ. పాండుసుతాళి జయంబుఁగొన ♦ బాపరతుల్ ధృతరాష్ట్రపుత్రులా
ఖండలధామ మేగ నతి ♦ కర్కశసంయుగ మొంచు జిష్ణు భూ
ఖండభరంబుఁ దీర్చిన సు ♦ కల్యసముద్ధృతకల్పద్మజాండ వే
దండవరప్రదా ద్విజక ♦ దంబనిరంతరయజ్ఞపావనో
ద్దండవనాద్రివాస నిను ♦ దాసుఁడు పొందు నుపాయ మెద్దియో.

5. ఎ య్ద క్కా వ్ర ద లా న దే.

శ్లో॥ త్వదాహ్వానం ప్రాప్త్యై మమ కిముచితం దేవ పృచ్ఛ
పరిదిశ్య త్వం తేషాం నిమతమతనిష్ఠామజనయః।
అవిచ్ఛిన్నారాద్ధత్వదనులసద్వైభాడబవరే
నిషేవ్యం త్వాం పానక్షితిభృదధినాథం విదితవాన్.

మ. తగునా నాకు పుమర్థలాభమునకై ♦ దైత్యారిని న్విల్వశ
త్రుగణంబునీ జోరబారికై తపమునన్ ♦ దూలించు నీలాంగయా
జ్ఞగతోచ్చశ్రుతిపాఠనాదవిలస ♦ ద్యానాద్రివాసా నినున్
జగమెల్ల న్నుతియింపఁ గంటి నీ కనా ♦ జన్మంబు ధన్యంబుగాన్.

6. ఏనమాయ్నిలంకోండ

శ్లో॥ పోత్రీభూయ సముద్ధృతాచల విభో మన్నాథ రత్నోజ్జ్వల
ద్గేహేఽఽమ్రావనిజాంతశీతలవనత్సామ్రాభృన్నివాసప్రియైః।
త్రైవిద్యైర్ద్విపహేతాధ్వరైర్ద్విజవరైః సంసేవితాంఘ్రిద్వయం
త్వాం ద్రష్టుం నతతత్సరోఽస్మి కృపయా త్వద్దర్శనం దేహి మే॥

మ. కిటిరూపైన ధాత్రిని దంష్ట్రి నెత్తిన విభూ ♦ కృష్ణా సువర్ణాధిపా
చటులేందీవలనీలవర్ణ నరసీ ♦ జాతేక్ష మన్నాయకా
పటుమాకందవనీమరందరసభృ ♦ ద్వానాద్రిభూదేవసం
కటధిష్ణ్యాంగణ నాకు జూపుము భవ ♦ త్కల్యాణరూపంబిలన్॥

7. వందరుళియెన్నంజిడంకొండ.

శ్లో॥ వైకుంఠాద్ద్రుతమేత్య మామకమనః కుర్వన్నివాసస్థలం
స్థూరీణామనుభావ్య సర్వజగతాం మాతః పితశ్చాదితః।
కుక్షిన్యస్తసమస్తలోక వసుధాదేవౌఘసంసేవితే
వానాద్రిస్థిత మాజహీహి కృపణం దాసం త్వదంఘ్రిశ్రితమ్.

చ. పరమఖవాసమున్విడిచి ♦ వంచినసత్కృప నామనంబునన్
స్థిరముగ నిల్చినట్టి సుర ♦ సేవితపాద సమస్తభూతసం
భరణ సికీర్ణలోక నవ ♦ భాసురభూసురవానశైలవి
స్ఫురదురుకీర్తి పీడకుము ♦ భూరిదయామతి నన్నుబ్రోవుమీ.

8. అగత్తునీవైత్త.

శ్లో॥ దివ్యద్రత్నవినిర్మితోన్నతగృహే వానాచలే సుస్థిత
శ్రీంచాస్యప్రవిదారకాఙ్క్షజనతాదుష్ప్రాప లక్ష్మీపతే।
విశ్లేషాయ మమ త్వయా విరచితం పంచేంద్రియాఖ్యం మహా
నాయం సమ్యగవేదిమం విషయజంబాలే నిరాస్థశ్చ మాం॥

మ. జ్వలదత్యర్ఘ్యమణిప్రభామయమహా ♦ సౌధాళిరాజద్వనా
చలనిర్వాహక భక్తిహీనజనదు ♦ ష్ప్రాపా బకధ్వంసి స
చ్ఛల నీమాయ నెఱింగితిన్ విషయసం ♦ సక్తాత్ములన్ ద్రోతు వి

విలపంచేంద్రియఘోరగర్తనిపతిత ♦ హీనాత్ము నన్ను స్వా
జలజాతాంఘ్రిసవిష్ఠానం ♦ స్మృతిమహాజంబాలము దుంచితే.

9. పుళ్ళిన్యాయ పిళిందాయ్.

శ్లో॥ క్రౌంచారేఃశ్యానభూజభంజన మహాబాహాత్మధ్యాంగలేశంగా స్వస
ర్వాశ్చైశ్వర్యనిధాన శశ్రీమునిరుగ్ణప్రాంగయుక్షే హరే।
అభ్యస్తశ్రీతిసంచయైః ప్రవిమలజ్ఞానైస్సదా భూసురైః గా
ఢ్యాఢ్యే వనభూధరే స్థిత విభో మాం దాస ముజ్జీవయ.

మ. బకదైత్యాస్యవిదారణా నిపాతన ♦ ప్రాప్రాంగసుమహో స
జగాకభూజప్రవిభంజనా హరినాయకా ♦ శక్రప్రముఖ్యదేవాద్యుతీ
యుకలంక శ్రీతిసంచయానపరతా ♦ భాస్వప్రగల్భద్విజ
ప్రకరాసేవిత వానశైలనిరతా ♦ పాలింపు న న్నర్థ్యవా.

10. ఆఅనక్కు నిన్నాదమే.

శ్లో॥ జంబాలస్థలగోహాదిత్ఖువనవాటీసస్యబుద్ధిస్ఫుర
ద్వానాద్రిప్రియధిష్ణ్య శాళివిలసద్ధామామరాధీశ్వర।
సంసారార్ణవతారకైకతరణిం త్వత్పాదపద్మం మమ
ప్రాదాః ప్రత్యుపకారమస్య కిమహం కుర్యాం మహాత్మాపతే.

మ. పురుజంబాలవివర్ధమానరసన ♦ త్పుంజశ్రీక్షువాటీసమూ
హ రమాశోభితవానశైలనిగతా ♦ హరిప్రసూనౌఘసుం
దరమాలీ సురనాయకా భవశిఖి ♦ త్రిస్తుండనౌ నాకు నీ
యరవిందాంఘ్రినొసంగి ప్రోచితివి నాయందెన్ని సన్మానము.

11. తే,య్వనాయకన్నారణన్.

శ్లో॥ పాదాక్రాంతమహీతలస్య దివిషన్నాథస్య పాదాచల నా
యోగ్యైః పుష్పకుజైః స్సమృద్ధమరుకాపుర్యాశ్శ్రితాయాః పతిః।
గాథానాం ప్రణినాయ యాం దశశతీం తస్యాం వనాద్రీశితు
ర్భక్త్యైతద్దశకం పఠం స్తనుధర స్స్యాత్సౌరిభోగ్య స్సదా॥

మ. సురకోటీరమణిప్రభావితతినం ♦ శుంభత్పదాంభోజు శ్రీ
వరుఁ గీర్తించి శఠారికూర్చిన లస ♦ త్పద్యప్రబంధంబులో
వరవానాచలనాథుని న్బొగడు స ♦ త్పద్యంబులౌ నీపదిన్
నిరతంబు న్పఠియించువారు దివిజా ♦ నీకస్తవార్హుల్ భువిన్.

శ్రీమతే శఠకోపాయ నమః.

శ్రీమతే రామానుజాయ నమః.

పంచమ శతకము - ఎనిమిదవ దశకము.

[ఆరావముదే.]

అవతారిక :—శ్రీ నమ్మాళ్వార్లు శిరీవరమంగలనగరమందు వేంచేసియున్న వానమామలస్వామి తిరువడులమీద పడినారు. అయినను వీరింత ఆర్తితో శరణాగతి చేసినను సర్వేశ్వరుఁడు వచ్చి ముఖము కనబర్చలేదు. సముద్రములో మునిగిపోవుచున్నవాడు దైవయోగముచే దనకు దొరకిన యొక తెప్ప బట్టుకొని ప్రాణమును నిలువబెట్టుకొన్న శ్రీ నమ్మాళ్వార్లు యింతవఱకు మఱియొక దానిచే పురుషార్థము లభించునని గాని మఱియొకరి గుమ్మములోనికి బోయి మొఱ్ఱబెట్టుట కార్యకరమని గాని బుద్ధి తోఁపింపక సర్వేశ్వరుఁడు తనయందే సక్తచిత్తునిగాఁ జేసెనని కొంత యూరడిల్లి తిరుక్కుడందపురమును కాలినడకను పోయిరి. ఇచ్చట వీరు తమ యపేక్షితసిద్ధి గానక అచ్చటికిఁ బోవలెననగా నొకచోట జేసిన ప్రపత్తి ఫలింపలేదు. కాని అందువలన నాస్తికులై రుచివిశ్వాసములను విడుచుకొనలేదు. ఆశ్రితరక్షణముకొఱకు దివ్యదేశములయందు వేంచేసియున్న సర్వేశ్వరుఁడు మనకార్యమును జేయక మానడు. ఒకచోట చేసిన ప్రపత్తి ఫలింపకపోయినను మఱియొకచోట ఫలింపక మానదు. ఇచ్చట మనకార్యమును చేయకపోయినను మఱియొకచోట చేయునని నిశ్చయముతో నున్నారు. ఎట్లనగా—భరతాళ్వాను చతురంగబలసమేతులై చిత్రకూటమునకు బోయి "తిరువయోధ్యకు వేంచేసి పట్టాభిషేకము తిరువుళ్ళపట్టవలెనని స్వామిని ఎంత ప్రార్థించినను పిత్రాజ్ఞానుసారముగా నరణ్యమందు పదునాలుగేండ్లు నివసించియుండిగాని నేను రా"నని స్వామి సాధించియున్నారు. అట్లువలెనే వీరును సర్వేశ్వరుఁడు తమయొద్దకు వచ్చి వీరికి సేవసాధించి కటాక్షింపపోవుటచే నవసాదమును పొంది వాని సౌందర్యభోగ్యతాదులయందు మగ్నచిత్తులై పాలుత్రాగెడు పిల్ల తల్లి యుపేక్షించినయెడల తల్లడబాటు పొంది మొఱ్ఱబెట్టునట్లు వానిసన్నిధిని బడియుండి యింక నేనెందఱి గుమ్మములలోనికి బోదునని పరమార్తిని జెంది మొఱ్ఱబెట్టుచున్నారు. ఇందులో "కళైవాయ్ తున్బంకళై యాదొళివాయ్" అనునది ఉయిర్పాట్టు.

1. ఆ గా స ము దే.

శ్లో॥ సాహిత్యాజనకాత్మజాత ! ద్రవతి మత్కాఠియో జలీభూయ మ
ద్భక్త్యా భక్తజనాతివత్సల సురారాధ్యాంఘ్రిపంకేరుహ ।
సాకోద్భాసిత శాలిచాసురచనై స్సంనిజ్యమానే జలం
పూర్ణే శ్రీమతి కుంభఘోణనగరే సుస్నానమస్యాహం ద్రష్టవాన్॥

శా. సాహిత్యాజనకాత్మజా సురతటీ ♦ శాంతిగుణస్ఫీతి నా
దేహం బెల్లజలంబుమాడ్కి గరగన్ ♦ దేవా గజేంద్రావనా
వైరిహేయామృతకుంభఘోణనగరీ ♦ వాస్తవ్య పూర్ణ న్నినున్
స్నేహార్ద్రత సుమలర్చగాంచితి భవ ♦ చ్ఛేదంబుగావించితిన్.

2. ఎ మ్మా నే యి న్వై మూ ర్తి.

శ్లో॥ స్వేచ్ఛాపాత్త విసార కచ్ఛప వర క్రోడాది దేహ ! ప్రభో
శుద్ధాత్మన్నమ నాథ సద్గుణనిధే భక్తాఘవిధ్వంసక ।
ఫుల్లాంభోజరజస్సమాకులజలశ్రీకుంభఘోణే పురే
నిద్రాళో భవదంఘ్రిపంకజయుగ ప్రాప్తిః కథం మే భవేత్॥

శా. స్వామీ మత్పరిపాలకా శ్రితజన ♦ స్వాంతాశ్రితా తావకే
చ్ఛామాత్రప్రగృహీతమత్స్యకిటిసం ♦ చాస్యాదిదేహా సరో
జామోదప్రచురాంబుశీతలతటా ♦ శాభోగసంపోషితా
రామోద్దీపితకుంభఘోణశయ ధీ ♦ రా యెట్లు నిన్బొందెదన్.

3. ఎ న్నా న్ సె య్ గే న్.

శ్లో॥ కింకుర్యామహ మద్య మాం కరుణయా కోఽన్యః పరిత్రాస్యతే
యాచే త్వాం ప్రవిహాయ నాన్యమధమం యత్కించనాభీప్సితం ।
సాలప్రావృతకుంభఘోణనగరీవాస్తవ్య తే పాదయోః
కైంకర్యేణ యథా నయామి దివసాం స్త్వంమాం దయేథా స్తథా॥

శా. నాకెవ్వారిక రక్షకుల్ సునయనా ♦ నాకేర్కి లీడేర్పుమం
చేకాలంబును వేడబోను పరులన్ ♦ హీనాత్ముల న్నన్ను నీ
వే కామంబున ముంపజూతువో హరీ ♦ యీపట్టున న్గావుమీ

ప్రాకారావృతకుంభఘోణనివస ♦ త్పద్మాక్షు, నీప్రాప్తి నా
కీకాలంబున లేకపోయిన నిను ♦ హెచ్చైచ్చన సంప్రీతితో
శ్రీకామా భజియించునట్లు కరుణన్ ♦ జేయంగదే మాధవా.

4. శైలక్కాగ్నిర్పార్.

శ్లో॥ యాథార్థ్యజ్ఞానవద్భి స్సురమునినివహై రవ్యవిజ్ఞాతతత్త్వం
లోకస్యాస్య త్రిరత్నాప్రశయభవహ్యతి ర్లీలయా కల్పయంతమ్ ।
ఆత్మజ్ఞైర్విప్రవర్యైర్బహుభిరవతతే కుంభఘోణే శయాళుం
త్వాంద్రష్టుంవాంఛయాఖేప్రణిహితనయనోరోదిమిత్వాంప్రణమ్య॥

శా. జ్ఞానిజ్ఞానవిలంఘ్యమేయగుణర ♦ త్నాంభోధిసర్వేశ స్వా
ధీనాశేషజగత్కదంబ యుగవ ♦ ద్దీప్రాయుతార్కప్రభా
జ్ఞానిప్రాప్యకుంభఘోణనగరీ ♦ నాథా భవద్దర్శనం
బానంచున్ దివిజూచి మ్రొక్కులిడి నే ♦ నాక్రందముం జేసెదన్.

5. శ్రీయువన్‌తోయువన్.

శ్లో॥ ఆక్రిందామి నమస్కరోమి నటనం కృత్వా దిశోలోకితా
మచ్ఛిష్టాఘనియంత్రితశ్చ పరితస్త్వంపీత్య జిహ్రేమ్యహం ।
త్రిస్థామ్యానతకంధరో జలమయే శ్రీకుంభఘోణేశయ
త్వత్పాదాబ్జముపైతు మద్య కృపయోపాయం వదాలోచ్య మే॥

సీ. మ్రొక్కెద నేడ్చెద ♦ ముదముతో నాడెద
నీవు వచ్చెదవంచు ♦ నిక్కిచూతు
గీతాళిఁ బాడుదు ♦ పీతశోకుఁడనౌచు
నఱచెద బిగ్గర ♦ నావురనుచు
దృఢభక్తివశుఁడనై ♦ దెసలందు వెదకెద
గానక వెతలచేఁ ♦ గలఁతపడుదు
కాలకులచేనొవ్వ ♦ కుంభఘోణమునందు
భక్తులఁబ్రోవంగఁ ♦ బవ్వళించు

తే. గీ. రక్తి భవదీయ నామ [illegible] ♦ [illegible]
భవదవానల తాపార్తి ♦ విపులదేవ [illegible]
నన్ను దావరి [illegible] ♦ నళినముఖను
జేన్ను [illegible] చూపు ♦ శ్రీమనోజ్ఞ.

6. [illegible]

శ్లో॥ త్వద్భక్తి ప్రవణాత్మ [illegible] శ్రీకుంభఘోణే స్థితో
నిద్రోత్థిలో [illegible] విమలదీర్ఘికాభాగ్య [illegible] ।
జ్ఞానానందమయ [illegible] మమాత్మ [illegible]
జ్ఞాత్వాఽపి [illegible] మాం పాహి సమస్త [illegible]॥

సీ. వంతత భవదీయ ♦ సన్నిధాన
విమలయశో [illegible] ♦ విపులతటి
కూర్మితో వసియించు ♦ కుంభఘోణంబున
భక్తులం బ్రోవంగ ♦ బన్నిలించు
నిత్యసూరీశ్వర ♦ నీరజాయతనేత్ర
వల్లకీస్వనభాగ్య ♦ [illegible]
ఆనందమయరూప ♦ దయామృతసాగర
పురుషపుంగవ నాథ ♦ దురితదమన

తే. గీ. బాసి భవదంఘ్రిసేవను ♦ [illegible]
[illegible] ♦ [illegible]
ఘోరసంసృతి [illegible] ♦ [illegible]
నీదు [illegible] యుండి ♦ [illegible].

7. అ రి షో రే యా న్న ం.

శ్లో॥ భాస్వత్స్వర్ణ [illegible] పురుష శ్రేష్ఠాంబుజాపాద్యతే
శ్రీఘృష్టోరుభుజా చతుష్టయ భవన్ని [illegible] ।
మామచ్ఛిన్న భవత్పదాబ్జయుగళీదాస్యే స్వధా మజ్జని

సంశ్రితసన్తం పరితోష్య దర్శయ భవత్పాదాబ్జమాశు ప్రభో॥

మ. పురుషశ్రేష్ఠ సువర్ణవర్ణసజలాం ♦ భోజాహినీలాంగసుం
దర సద్విద్రుమభూధరేంద్రసదృశా ♦ దామోదరా గాఢపా
ద్ధరణీభృద్భగభుజా గ్రహించితివి నీ ♦ దాస్యంబున న్నన్ను నీ
చరణాంబే శరణం బొసంగి యిక సం ♦ సారంబు వారింపుమా.

8. శ శై నా య తు స్వ ం.

శ్లో॥ మద్దుఃఖాని నిశ్శ్యంత శీఘ్ర మధనా మాకృంత నానోళ్ళవితా
చక్రాలంకృత! కుంభఘోణనగరీవాస్తవ్య మాయాచణ!
శైథిల్యే పహాతే మదీయవపుషి ప్రాణేష్వియాసుష్వరం
త్వద్ధ్యానం సతతంమమాస్తు మనసి స్వస్థే తదానీమపి॥

శా. చక్రాలంకృతహస్త దుఃఖముల నా ♦ శంబొందగాఁజేయు ని
గ్రహశ్రీపక్షిత్రియు లేక మానుము పరుల్ ♦ రక్షింపగా లేరు వ
ద్వక్రాంతాఖిల కుంభఘోణశయితా ♦ దేహంబు జీర్ణించి రో
గాక్రాంతంబయి జీవుఁ డేగుతఱి నీ ♦ యంఘ్రిద్వయి న్నా మనో
వికారింతి స్మరియించునట్లు కరుణా ♦ విష్టుండవై చేయుమా.

9. ఇ శై వి త్తై నై౦.

శ్లో॥ సంసారప్రవణస్య మే త్వయి పరాం భక్తిం విరక్తిం భవే
చోత్పాద్యానుగృహీతవానసి సురాధీశాఖిలాత్మన్ హరే।
మాణిక్యచ్ఛవినిర్మితేంద్రధనుషి శ్రీకుంభఘోణే జన
వ్రాతాచార్చనిషయావతిష్ఠసి సదా త్వద్దర్శనం దేహి మే॥

మ. నను బాదాంబుజమందు జేర్చికొను మ ♦ న్నాథా త్రిలోకాదికా
రణభూతా సురనాథవందితపదా ♦ రాజీవనేత్రాశ్రిత యా
పణిరత్నాంచితకుంభఘోణనగరీ ♦ వాస్తవ్య నీరూపు నా
కనులం జూడఁగ రమ్ము నాకడకు నీ ♦ కారుణ్య మేపారఁగన్.

10. వా రా వ రు వా య్.

శ్లో॥ నేత్రాగోచర ఏవ దివ్యవపుషా మన్మానసాంతస్స్థితః
ప్రీయా సాధక భోగ్యతాముపగతో స్సంహ్లాదయస్యల్పణామ్।

మహాత్మ్యాపాని నిశర్త్య దానమకరోత్ శ్రీకుంభఘోణస్థిత
త్వద్ధ్యానం న భవే వినిక్షిప లఘు త్వత్సన్నిధిం ప్రాపయ॥

మ. తనులానందమునొందఁ గన్పడక నీ ♦ కన్నాదు హృత్పద్మమం
దనువై తోఁచెడు దివ్యమూర్తి భవదీ ♦ యామేయసౌందర్యసా
రనిధానంబగురూపుఁ జూపిన సుధా ♦ రస్య మదీయాఘభం
జన భక్తప్రియ కుంభఘోణనగరీ ♦ సంస్థాయ నీపాదముం
దనయంబస్థిరు స్థలంబుఁగనే ♦ యాభోగన త్రిష్ఠఁగా.

11. ఉఱలై యెన్బిన్ పేయ్చ్చి.

శ్లో॥ దానవ్యాః పయసా సహాసుమరుతాం పీతస్య కంసద్విషః
పాదాబ్జే హృదయం నివేశ్య కురుకాధీశ శ్శఠారిర్మునిః।
యద్విష్ణోర్మురళీనినాదమధురం జగ్రంథ సాహస్రకం
తత్రైతద్దశకం పఠన్ సారిణదృక్కామ్యో భవేత్పూరుషః॥

మ. దనుజస్త్రీకుచకుంభపానమిషత ♦ త్ప్రాణాపహారిన్ హరిన్
దననాథుండని కొల్చునట్టి కురుకా ♦ ధాత్రీశుఁడా మారనా
ఖ్యను జెన్నొందు శఠారి కూర్చిన లస ♦ ద్ద్రావిడసహస్రంబులో
ఘనమా నీపదిపద్యములఁ జదువ భ ♦ క్తప్రీతహృద్యుల్ భువిన్.

శ్రీమతే శఠకోపాయ నమః.

శ్రీమతేరామానుజాయనమః.

పంచమ శతకము - తొమ్మిదవ దశకము.

[మానేయ్ నోక్కు—]

అవతారిక:—తిరుక్కుడందకు బోయి ప్రవేశించినను తమ అపేక్షితము సిద్ధింపకపోవుటచే తిరువల్లవాళ్ళకు పోవుట కుద్యోగించి తమయభిమతము సిద్ధింపకపోవుటయే కాక యచ్చటికిఁ బోవుటకుఁగూడ దుర్లభ మనిపించునట్లు తమకు బుట్టిన యవసాదము నన్యాపదేశముగా సాగించుచున్నారు.

మాశరకోదియుం దీయాళ్వార్లు మట్టు లెక్కటకు నిశ్చయించి అది వాని కవద్యాకపాయమని మాని వేసినారు. ఈ తిరువాయ్ మొళిలో నులకొంత పొచ్చుకాగా

కంటికి గనబడు దివ్యదేశములయందెల్ల ప్రవేశించినారు. దీనికి మూలమేమో తెలియదు. మాశరుశోదిలో సర్వేశ్వరుని స్వరూపమును పరామర్శించినారు. ఇచ్చట తమ స్వరూపమును రక్షించుకొనుచున్నారు. మాశరుశోదిలో శరీరసంశ్లేషముకొఱకు కాంక్షించిరి. ఇంతవఱకు గాఁగా సంశ్లేషమువలన గలిగిన ఉత్కంఠ వృద్ధినొందగా "కొమ్మైములైగళ్ యిడర్ తీర క్కొవింద కోక్కుగ్గుక్కేనల్" అన్నట్లు వానికి కైంకర్యము చేయుట కాశించిరి. సంశ్లేషమనగా వీరి మానసానుభవమే యని మొదటనే చెప్పబడినది. ఇట్లుండగా తిరువల్లవాళునకు పోవుటయనగా నేమి? బంధువర్గము నివారించుట యనగా నేమి? అనగా నామానసానుభవమున కొక కలత వచ్చుటయే మొదట సర్వేశ్వరుని సంశ్లేషానందము ననుభవించి తరువాత విశ్లేషము నొంది విరహవేదనచే బాధనొందుచున్న యొకనాయిక తన ఆభిజాత్యాదులను లక్ష్యము సేయక తిరువల్లవాళను దివ్యదేశమునకు బోవుటకు సిద్ధముగా నుండగా నీవృత్తాంత మెఱింగిన యొక సఖి వచ్చి "చెలియా! ఇది కార్యము కాదు. మనవంశమున కవద్యావహము" అని హితము బోధించి మల్లింప దలంచగా ఆనాయిక "మీమాటలవల్లన నాకేమి లాభము? ఆగ్రామమందున్న ఆరామశోభయు, తదారామ కుసుమపరిమళ భరితదక్షిణవాయువు, మధుపానమత్తమధుప ఝంకారరావంబులు, అచ్చటి వైదికక్రియాకోలాహలము, తన్నగరసమృద్ధియు, మొదలగునవి యన్నియు మీరందరు నన్ను పోవలదని నివారించినట్లు ఆయూరికి రమ్ము రమ్మని పిలుచుచున్నవి. మీమాటలతో నేమి ప్రయోజనము" అని ఆస్త్రీతిశయమును వానికిఁ దెలియజేసి మీరు నాకు బోధింపరాదండీ అని తనచెలులను బ్రతిమాలుచు నేననుకొన్నట్లు తిరువల్లవాళునకు పోయి యాస్వామికి సకలవిధకైంకర్యములు చేయవలయునని తనవారికి చెప్పుచున్నదిగా యుండెను. ఇట్టి దశను నేననుభవించి యున్నానని జీయరు సాదించేనారు. ఎట్లనగా—నంజీయరొక కాలమందు మేల్నాడుకు వెంచేసి నంబెరుమాళ్ల తిరునాళ్లకు త్వరతో మరలి వచ్చుచుండగా ఆ త్రిమకోయిల్ రేవు దగ్గరికి వచ్చునరికి కావేరి కూలంకషముగా బ్రవహించుచుండెను. రాజాలక కావేరి అవతలియొడ్డున నుండిపోతిని. ఆనాటిరాత్రి యుత్సవసంభ్రమ మంతయు చెవిని పడుచుండెను. పోయి సేవించుటకు వీలు లేక మిక్కిలి మనోవ్యథ నొందితిని." బ్రహ్మమానసపుత్రులగు ఏకతుఁడు ద్వితుఁడు త్రితుఁడు అనువారు ముగ్గురు శ్వేతద్వీపమునకుఁ బోయి లోపల ప్రవేశించుటకు తగిన యోగ్యత లేక పైన నిలువబడి అచ్చట నున్నవారు సర్వేశ్వరుని సేవించి పొందు సంభ్రమమును చెవులతో వినిరి. అట్లే యీ యాళ్వారును తిరువల్లవాళ్ గ్రామములో

నున్న ఆరవారమును విని చూచుట లభింపక పోతివని మొఱ్ఱ పెట్టుచున్నారు. ఈ తిరువాయిమొళిలో "మానేయ్ నోక్కు నల్లీర్" అను మొదటిపాశురము ఉయిర్పాట్టు.

1. మా నే య్ నో క్కు న ల్లీ ర్.

శ్లో॥ అభ్రంకషక్రముకపూగనిషక్తమల్లీ
వల్లీసుమస్తబకసౌరభనిష్కుటౌఘామ్।
శ్రీశక్తనామకపురీమధితస్థుషోఽంఘ్రిం
ప్రాప్తాఽస్మి వామనయనా స్సుకృశా కదా మామ్॥

మ. హరిణాక్షీమణులార పుష్పనిచయ ♦ వ్యానమ్రమల్లీలతో
త్కరసంశ్లిష్టవిలీఢపుష్కరగువా ♦ కశ్రేణిసీమంతవి
స్ఫురదుద్యానపరీతశక్తపురభూ ♦ షున్గాఁడుభాగ్యంబు చే
కురుటెన్నండో సహింపఁజాల నిఁక నే ♦ కూర్మిరాంగజాస్త్రవ్యధన్.

2. ఎ న్ను గో ల్ తో ళి మీ ర్గా ళ్.

శ్లో॥ యశ్శ్రోత్రియోచ్చరితసామరవాభిభూత
వార్ధిధ్వనిం నవనఘూమజటావరీతామ్।
శ్రీశక్తనామకపురీవర మధ్యవాత్సీ
త్తస్యాంఘ్రి మబ్జనయనాః కలయామ నిత్యమ్॥

మ. చెలులారా మదనాస్త్రభిన్ననగుణన్ ♦ క్షేపింప మీ కేమగున్
విలసత్కేసరమాలతీవకుళసం ♦ వృక్తాతిసౌరభ్యశీ
తలమందానిలజుష్టశక్తనగరీ ♦ ధామాంఘ్రిపాంసువ్రజం
బలదం జూడుఁడు మచ్ఛరీరమున నీ ♦ వ్యాధిం జికిత్సింపగన్.

3. శూ డు మ లి ర్కు ళ లీ ర్.

శ్లో॥ పుష్పాలంకృతకేశపాశసుభగా స్సఖ్యో వ్యథాయై మమ
క్షుభ్యద్వార్ధిగభీరసామనిచయోద్గానప్రతిధ్వాని తే।
ప్రాంతోజ్జృంభితహోమధూమపటలీసౌగంధ్యసంవాసితే
శ్రీశక్తాఖ్యపురే స్థితస్య నృహరేః పశ్యామి పాదం సదా॥

చ. సుమశరచలార మారశర ♦ శూర్ణశరీరను నన్నలంప న
భ్రమబుధవేదపాఠరవ ♦ సంవృతవారిధిఘోషమై మఖో
ద్గమశిఖిధూమధూమ్రిమయి ♦ శాగ్రిలెడు శక్తిపురి న్వసించు శ్రీ
శమితుని పాదపద్మముల ♦ గన్నుల నిత్యమి కాంతుమో చెలీ.

4. నిచ్చలుంతో శ్రీ మీర్గాళ్.

శ్లో॥ బాధిత్వా కిమిహాద్య మాం ప్రియసఖి పోత్రిత్తుంగపూగద్రుమై
ర్మోచాభిః పనసావనీజతతిభి స్సల్లాంగలీపంక్తిభిః
ముష్టోష్ణాంశుఖరాతపైర్గృహాగతై స్సౌధాళిభి స్సంకటే
శ్రీశక్త్యాఖ్యపురే భుజంగశయనస్యాయత్త ఆత్మా మమ॥

మ. పనసామ్రక్రముకాదిభూజనివహ ♦ ప్రచ్ఛన్నసౌధాళిభూ
షణమై యొప్పెడు శక్తినామకపురి ♦ న్సర్వంబుపైఁబండు నా
వనజాతాక్షున కీ మనంబు వశమై ♦ వర్తించు నెల్లప్పుడున్
వినవొల్ల న్సఖులార మీవలుకుల ♦ న్వేయేల వాక్రుచ్చగన్.

5. నన్నలత్తో శ్రీ మీరాళ్.

శ్లో॥ సఖ్యా స్సద్విజతన్యమాసనవనప్రోద్భూతధూమావృత
శ్రీశక్త్యాఖ్యపురాధినాథ మమరవ్రాతార్చితాంఘ్రిద్వయమ్।
మన్మానద్రవిణస్య లుంటనపరం పీయూషధారాసితా
భోగ్యం దీప్రతనుం కదా మమ దృశా వాలోక్య సంతృప్యతే॥

మ. ద్విజసంఘప్రవితన్యమానసవనో ♦ ద్గీర్ణాగ్నిధూమావృతాం
డజమార్గాంబగు శక్తినామకపురి ♦ న్నాగంబున న్పండు దై
త్యజయోద్దామసుఘోషమున్సలగుడా ♦ త్యంతభోగ్యున్ హరిన్
వృజినధ్వంసకుఁ జూచుటెన్నఁడో చెలీ ♦ వేడ్కన్ మదీయాక్షులన్.

6. కాణ్బదెక్షాన్నుగ్గాలో.

శ్లో॥ బింబోష్ఠ్యో మధుపానమత్తమధుకృద్ఝుంకారసన్నాదితే
శ్రీశైత్యాక్షిణవాతపోతనివహై స్సంవీజితే సర్వతః।

శ్రీశక్త్యాఖ్యపురీవరే నివసతో మాయాపతేః శ్రీపతేః
ఫుల్లాంభోజసదృక్ష మంఘ్రియుగళం వీక్షే కదా పాపినీ॥

మ. వరపుష్పాసవపానమత్తమధుప ◆ వ్రాతస్వనోద్ఘుష్టభూ
మిరుహారామవిలోకనీయరమహో ◆ మైన శక్త్యాఖ్యపూ
ర్వరమందుండెడు నీలనీరదనిభు ◆ న్బాపాటవీపావకున్
హరి నెల్లప్పుడు చూచుభాగ్య మరయ ◆ దాసాళి కిఁకఁ గల్గునే

7. పాదంగళ్మలణిపూం.

శ్లో॥ నఖ్యః ప్రీతియుజ శ్శశాంకవదనా నేత్రాప్త్యవిద్యోతిభి
ర్నీలాంభోజసితాంబుజాతనివహైః కాన్త్యా సముల్లాసితైః
భాస్వద్భిర్వితతార్థిభి స్సుధజలోపేతై స్తటాకై ర్వృతే,
శ్రీశక్త్యాఖ్యపురే విభోః పదయుగం సంపూజయేయం కదా॥

మ. జలజాక్షీముఖలోచనద్వయపరి ◆ స్పర్ధాఘువద్మావళీ
కలితాంభోధిసదృక్తటాకవిచల ◆ త్కల్లోలమ్మాలానిలా
కులశక్త్యాఖ్యపురీనివాసరతుఁడౌ ◆ గోవిందు పాదంబు ని
చ్చలు బూతీవకుళాదిపుష్పములఁ బూ ◆ జల్సేయ నాకబ్బునే.

8. నాభ్యుంపీడిన్నిసం.

శ్లో॥ శాలేయేక్షువనావళీపరివృతే ఫుల్లోల్బణసౌరభ
వ్యాప్తైస్స్వచ్ఛగభీరశీతలజలాపూర్ణైః స్తటాకై శ్చితే।
శ్రీశక్త్యాఖ్యపురే చిరాన్నివసతః శ్రీశస్య పాదం భువో
మాతారం శశిఖండఫాలరుచిరా నిర్విఘ్న మీక్షామహే॥

చ. కమలతటాకవాయువులు ◆ గల్గి నిపీడ్యరసేక్షువాటికా
కమితఖరాంశుతాపమయి ◆ శాలివిపాకవిరాజితంబునై
రమణఁ దలిర్ప శక్తిపురి ◆ రాజయి లోకము గొల్చునట్టి యా
కమలదళాక్షు పాదములఁ ◆ గన్గొనఁ గల్గునె నాకు నిత్యమున్.

9. కళ్యాణపూరి ప్ప.

శ్లో॥ యస్యాః పుష్పవనేషు కౌసుమరసం పీత్వా ద్విరేఫావళిః
శ్రీభా గాయతి కాకలీస్వరభరం హృష్టా చరంతీ ముహుః।
తస్యాం శక్తిపురి స్థితం మధురిపుం చక్రాయుధాలంకృతం
హాహా హ్యానశరీరభిన్నవలయా శక్నోమి ద్రష్టుం కదా॥

మ. మధుపానోత్కటచంచరీకనికరుం ♦ మృపోచ్చగానోల్లస
న్మధురామ్రఘనివారితోన్ణకరస ♦ న్తాపంబునై భక్తసే
వధియా శక్తపురంబున న్వెలుగు దీ ♦ వ్యదత్నమాళి న్సదా
విధిరుద్రాదినిషేవితున్ శస్త్రిశిరో ♦ వేద్యు న్సరోజాక్షు నా
శిథిలంబైన శరీరముబ్బఁగనుల ♦ న్సేవించు టెన్నండొకో.

10. తొల్లరుళ్ నల్విన్యాలే.

శ్లో॥ దేవైర్మహీసురగణైశ్చ సమీడ్యమానే
శ్రీశక్తినామకపురే వసతో మురారేః।
నామ్నాం సహస్రమనుసందధతీ కదావా
దర్శ్యామి మత్సుకృతలేశవిపాకతోఽహమ్॥

ఉ. వేలకొలంది వైష్ణవులు ♦ వేదముల న్నుతియింప భూసుప
ర్వాలయుమర్త్యదేవతతు ♦ లానతులై నతులాచరింపఁగా
సాలపరీతమై వెలుగు ♦ శక్తపురి న్నివసించు సత్కృపా
శీలు సహస్రనామములఁ ♦ జెప్పి నుతించెదు భాగ్య మెన్నడో.

11. నామంగళాయిరముడైయం.

శ్లో॥ కృష్ణం నామసహస్రిణం మురరిపుం లక్ష్మీపతిం భక్తిత
స్స్మృత్వా శ్రీకురుకాపురీపతి రయం మానీ శఠద్వేషణః।
యజ్జగ్రంథ సహస్రమత్ర దశకం శ్రీశక్తపూర్నాఽవకం
చత్వారః పురుషా హరేస్సుతిపరా శ్లాఘ్యా భవేయుర్నృషు

ఉ. నాయకనమ్రస్థితమైన యోగి ♦ నాథుని సన్నుతి జేసి భక్తను
రాగ్రిమయిన శ్రీశఠారిముని ♦ తా రచియించిన వేయిగాథలన్
క్షేమమొసంగు శక్తపురిః ♦ చెప్పెడు నీపదిపద్యముల్ భక్తి
స్సేమ బఠించు మానవులు ♦ చెందుదురు న్నుచ్చపదంబు నుర్విలోన్.

శ్రీ మ తే శ ఠ కో పా య న మః.

శ్రీమతేరామానుజాయనమః.

పంచమ శతకము - పదవ దశకము.

[పి ఱ ం ద వా ఱు.]

అవతారిక :— [illegible] పోగొట్టుట మొదలగు [illegible] చేసియున్న సర్వేశ్వరునికి సకలవిధ [illegible] కైంకర్యముల నొనర్చుటకు మనోరథము గలవారై వెళ్లుట [illegible] సమయములకు [illegible] మరి [illegible] చున్నారు. ఇట్టిదశలో గూడ గుణానుభవము చేసి ప్రాణములను నిలువబెట్టుకొందమని చూడ నదియును పురుషార్థలాభముతో దుల్యముగా [illegible] మనస్సున్నత్యమును [illegible] సర్వావస్థలయందును నేను నిన్ను విడువని యున్నాను నీగుణానుభవముచే ప్రాణములు నిలుపుకొనుటకు సామర్థ్యము గలవానినిగా జేయుమని వాని తిరువడులయందు శరణాగతి చేయుచున్నారు. ఋషులు సంసారమునందలి భయమువలన [illegible] భయపడుదురు. వారు పురుషార్థసిద్ధికై కొన్ని ప్రయత్నములు చేయుదురు. వీరట్లు కాదు. అశోకవనమందున్న సీతాదేవివలె వీరు పురుషార్థము సర్వేశ్వరునివలనఁ గలుగవలెనను నిశ్చయముతో నున్నవారు. ఋషులు పురుషార్థప్రాప్తికి కొంత విలంబము కలిగినను సహించువారు. వీరు తొందరపడువారు. పురుషార్థము సర్వేశ్వరునివలననే సిద్ధించవలెనని యున్నవారి కేవిధమైన నష్టముండదు. “నచ సీతా త్వయాహీనా నచాహమపి రాఘవ” అన్నట్లు ఇళైయ పెరుమాళ్లు లాభాలాభములయందు సీతాదేవితోఁ దుల్యప్రవృత్తిగలవాడనని చెప్పియున్నారు. శ్రీకృష్ణ రామావతారములు దానియందే ఆసక్తిగలవారై యున్న ఆళ్వార్లు సర్వావతారములయందు కృష్ణావతారగుణచేష్టితములయం దాసక్తి గలవారై యుండువారు. అర్చావతారమందు తమ అపేక్షితమును పొందక పోవుటచే నవతారమునందభిలాషగలవారైరి. విభవమునకు సమకాలమందున్నవారికి గొంతవరకు కాపేక్షితము సిద్ధించియుండును. విభవమునకు వెనుక బడినవారి కోరికల దీర్చుటకు తగినస్థల మర్చావతారమై యుండగా దీనిని విడిచి “పురుషార్థము సిద్ధించును” అని విభవమున్న స్థలమును వెదకి పోవుట యేమనగా నర్చావతారమందు

అతీంద్రియుఁడైన తన్ను సంసారిచేతనుల కంటికి కనఁబడునట్లు చేసికొని సర్వాపేక్షితము
లను వారికొసంగుట తప్ప చల్లగా కంటితో జూచుట, క్షేమమడుగుట, ఆలింగనము
చేసికొనుట మొదలగువానిని చెయ్యకుండ నుండునట్లు సంకల్పించుకొని యుండుటచే
సత్యసంకల్పుని సంకల్పమునకు భంగము కలుగఁజేయఁగూడదని తలంచి తమ కాసన్న
ముగానున్న కృష్ణావతారమందు ప్రావణ్యము గలవారైరి. ఈయాళ్వారులందఱు
కృష్ణావతారమం దధికాసక్తిగలవారు. ఇందుకు కారణమేమని యొకనాడు నంజీయరు
భట్టరు నడుగఁగా "ఒకఁడు చిరకాలాతీతమైన ఆపదనుగుఱించి అంత దుఃఖించువాఁ
డఁడు. నూతనముగా సంభవిల్లిన కష్టమున వేఁగుచుండును. అట్లే తక్కిన అవతారముల
వలెగాక సమకాలమగుటచే వయస్యా ప్రాప్తమ్ముఁదసైన నేనొకవారము కృష్ణుని
కాలమునకు వెనుకఁబడితి మని దుఃఖించుచున్నారు." అని సెలవిచ్చిరి. రామావతార
మందు తండ్రియైన దశరథుఁడు శంబరాంతకుఁడు, మహావీరుడు. పిల్లలు పురుషవ్యా
ఘ్రులు. వంశము క్షత్రియవంశము. ఇవి యన్నియు నుండఁగా సర్వజగమును రక్షిం
చుటకు చక్రవర్తి తిరుమగనారి తిరుక్కల్యాణగుణములే చాలును. కాబట్టి శంకింపవన్న
శబ్దమే లేదు. కృష్ణావతారమం దన్ననో—తండ్రి సాధువైన నందగోపుఁడు. కం
సుని చెరసాలలో కృష్ణుని జన్మము. వానిని దుగింటిలో పెరుగుట, శ్రీబృందావనమందు
మునిగినను తప్పులన్నియు గాత్రములే. రక్షకులు వచ్చుట యొకనిమేష మాలస్యము
యినయెడ కాలసర్పమునోటిలో బడువాడు కృష్ణుడు. కావున నీవిషయమై కడుపు
మంట వీరికిగాక మరెవ్వరికి? ఆకాలమందు కృష్ణుని సేవించుట వీరికి ప్రాప్తించలే
దను కొరఁత కష్టమను దుఃఖముందుచున్నారు. ఈతిరువాయ్మొళిలో మొదటిపాశుర
మైన "పిఱందవాఱుం వళర్న్దవాఱుం" అనునది యీయుర్గాట్టు.

1. పిఱందవాఱు.

శ్లో॥ ప్రాసోష్ట త్వామిహైకా సుతనయమపరా చైధితత్వ్పత్రకామా
గాంధారేయాంశ్చ ఘోరాంసుఃప్రథనమతిమహాత్కల్పయిత్వాత్వమస్మిన్।
కాంతేయాన్ జావయిత్వా భరమివనితలస్యార్దితాద శ్చక్రపాణే
దివ్యాశ్చేష్టాస్తవైతాః ప్రసభ మపహరంత్యద్భుతం మానసం మే॥

సీ. ఒకనాతిగర్భమం । దుదయించి యింకొక
చానబిడ్డఁడవను । జాణతనము
వల్లవీగృహముల । నల్లన జోరబాఁడి
పాలువెన్నలు జుట్టి । పన్నుగడలు

భారతసమరాన ♦ పాండవేయులు గెల్వ
బన్నిన మాయాప్ర ♦ పంచములును
బకపూతనావత్స ♦ శకటాదిసురవైరి
సంహతి నడచిన ♦ శౌర్యగుణము
తే, గీ. విరహార్తశక్తమైన నాయాత్మ ♦ వివరమందు
జొచ్చి శైథిల్యమొందించి ♦ సుంతయైన
విడువకెప్పుడు వేధించు ♦ విమలచరిత
నిన్నుఁ జేరుట నాకిక ♦ నెన్నడగునో.

2. వ దు నై వా ర్తై యు ః.

శ్లో॥ సంహారో వృషభస్తకస్య భవతో కేళాపివాహాబాద్యస్తో
గోపీభిస్సహ రాసకుదంసకళా పాండిత్యసంపచ్చ తే ।
ఏతాన్యవ్యపరాణి యాని ఋషిభిర్గీతాని తే చేష్టితా
న్యాబధ్నంతి మనో మమాఖిలవిభో లక్ష్మీశ కంధా త్వత్పదమ్

సీ. నీలాభుజాశ్లేష ♦ లీలారతుండవై
సప్తోక్షములఁ జంపు ♦ సాహసంబు
కంసానుచరమాయి ♦ గంధర్వదానవ
లపనవిదారణ ♦ లాఘవంబు
గోపకాంతామణి ♦ గోష్ఠీవృతుండవై
రాసంబుఁ గూర్చిన ♦ రసికతయును
ఆధోరణవీర ♦ గాపతచ్ఛుండాల
గర్వభంజనమందుఁ ♦ కౌశలంబు
తే, గీ. నిదియు నదియు నటంచు నే ♦ నెన్ననేల
నీవుచేసిన లీలల ♦ న్నియున్ను దేవ
నన్ను బాధింపఁ దొడగెను ♦ నళిననాభ
సర్వలోకైకకారణ ♦ శర్వవంద్య
యెపుడు నీదరిఁ జేరుటో ♦ యెఱుఁగనయ్య.

3. పెయ్యుంపూంగుఴల్పేయ్.

శ్లో॥ క్షీరస్యన్నివ పూతనా స్తన మథా యచ్చైశవే త్వం హరే
యత్పాదేన బభంక్థ కూటశకటం క్రుధ్యన్స్వమాత్రే భృశమ్।
యన్మాత్రా పరిబధ్య దామని బలాద్బద్ధ స్త్వరోదీశ్చిరం
తత్సర్వం స్మృతమాత్రమేవ హృదయం మే ద్రావయత్యచ్యుత॥

మ. కుసుమాంచత్కబరీభరంబు వెలుగన్ ♦ క్రూరాత్మయై వేగ నీ
దెసకు న్వచ్చిన పూతనాదనుజపా ♦ లిస్తన్యంబుతోఁ ద్రావి యా
యసువు ల్మాపిన బాల్యశౌర్యమనిరా♦సాత్యర్థసామర్థ్య మ
క్కసునై బండినిఁ గాలదన్నిన భవ♦త్కార్కశ్యము న్వెన్నలన్
మెసవం జూచి యశోద గట్టిన కను ♦ న్మీలించి నీయేడ్పు వె
క్కసమున్నా స్మృతి బాయకెప్పుడుమది♦న్గాలుష్య మొందించెడున్.

4. కళ్లవేడత్తైక్కొండుపోయ్.

శ్లో॥ మాయావేషధరస్య తత్రభవతః క్రవ్యాత్పురీగాహనం
తత్రత్యాసుర వేదకర్మనిరతిప్రచ్యావనే నైపుణం।
తేభ్యో బాహ్యమతోపదేశ అగజాప్రాణేశ్వరస్యావనం
తత్సర్వం స్మృతిమేత్య లాయయతి మచ్చిత్తం విభో కిన్న్విదమ్॥

ఉ. మోసపురూపుఁ దాల్చిమును♦మూఁడుపురంబులుజొచ్చియచ్చటన్
వాసముసేయు దైత్యులకు ♦ వైదికకర్మరతిన్మరల్చి యు
జ్జాసన మొందజేసిన వి ♦ శంకటయత్నములు న్సురాపగన్
మోసెడు చంద్రశేఖరుని ♦ మోదముతో భవదంగసంస్థితున్
జేసినరీతి నేఁదలపఁ ♦ జేడ్పడు నామన మెప్పు డచ్యుతా.

5. ఉణ్ణహానరోక్కనుక్క.

శ్లో॥ యద్గోపైరాహారయే సమర్ప్యమఖిలం జగ్ధ్వాన్నమద్రిం జవా
దుద్ధృత్యైకభుజేన ఘోరమటచీం రుంధన్గవాం పాలనం।
నిర్మాణం జగతో లయే నిగిరణం సృష్టౌ తు నిష్ఠీవనం
దంష్ట్రాగ్రోద్ధృతిరంఘ్రిమానమితియత్సర్వం మనో ద్రావయేత్

సీ. గొల్లలెల్లరుఁగూడి ◆ కూర్మి నింద్రునికిడ్డ
యన్నంబులన్నిని ◆ వారగింపఁగ
కుపితుఁడై గోపతి ◆ ఘోరాశ్మవృష్టిని
గురిపించి గోగోప ◆ కులను నంచ
కులధరం బొకకేల ◆ గొడుగుగాఁ బైకెత్తి
వానిఁ గాచిన సీయు ◆ నూనకరుణ
మును భూమి సృజియించి ◆ ముంపగాఁ బ్రళయాంబు
నదరంబులోనిడి ◆ చెదరకుండ
తే, గీ. మూఁడుపాదంబులను గొల్చి ◆ మోదమలర
దాని బెండ్లాడినట్టి యు ◆ దారచేష్ట
లెన్నికొనునప్పుడెల్ల నా ◆ హృదయమగ్ని
సవిధమందున్న మైనంబు ◆ చాడ్పు నొందు.

6. ని న్న వా ఙు మ రుం ద నా ఙుం.

శ్లో॥ స్థానస్థిత్యా సనాదేః క్రమజిహా వచసో మానసస్యాపిదూరే
నానారూపాణ్యచింత్యాన్యనుభవసమతీతాని తే చేష్టితాని।
తాని ధ్యాయామ్యథాపి ప్రవరగుణ కథం చింతయేయాంభవతాం
బ్రూహిత్వంమామపాయంత్రిభువనముదరేన్యస్య పాతాऽసిభూమన్॥

సీ. వాలిని జంపి యు ◆ ద్వాసంబు చేకూని
నిలిచిన నీఠీవి ◆ నీరజాక్ష
వల్కలాజినజటా ◆ పటలంబు దీపింప
నటఁజీనఁ గాచుమన్న ◆ యొప్పిదంబు
భుజగభోగాభమౌ ◆ భుజము దిగ్గడఁ జేసి
యుదధిఁ బండిన నాటి ◆ యురుపుసోగు
బుద్ధ్యతీతంబులై ◆ పొడగాంచ శక్యము
గాని నీలీలలఁ ◆ గష్టముగను
తే, గీ. ధ్యానపథమందు నుంచెదఁ ◆ గాని సతత
మొట్టు తుదముట్ట నిన్ను నే ◆ నెన్నగలను

పాపినౌ నాకుఁ జెప్పు మ్మా పాయ మొకటి
లోకరక్షక యుజ్జ్వల శ్రీకదేవ.

7. ఒప్పిడరోడిరుఘమాన్.

శ్లో॥ భక్తానాం భవదీయతత్త్వవివృతిం కృత్వా పురా కోశకరో
ష్యాత్మానం తమసా స్త్రయోఽపి హృదయం భక్తేతరాణాం పునః।
మాణిక్యోజ్జ్వలరూప సూక్ష్మవపుషా గూఢస్య తే చేష్టితా
న్యాలోక్య ద్రవతాము పైతిచ మన స్తద్దర్శనం దేహి మే॥

ఉ॥ భక్తులకు స్వప్రకాశుఁడవు భక్తుల నాంధ్యమునందు దోయఁగా
కప్పుడ విందప్రీలమణి చారుతనుండవు కన్నుదోయి క
వ్వుకుఁడవై మదీయహృదయంబునఁ జొచ్చి కలంచుచుంటి వు
దిప్రక్తమహో నిధాన భవదీయశుభాంగముఁ గాంచు టెన్నడో.

8. తిరువురువుకిడందవారం.

శ్లో॥ అంభోధావహిరాజభోగశయనే సుప్తస్య తే చారుతా
నాభీపంకజసంభవేన కవినా సృష్ట్యాదియత్కారితం।
లోకాన్సిక్తపతిత్వమావలిహితం యుత్సర్వమన్యద్యదా
మచ్ఛ్రిత్రిం సముపైతిలాయయతి మచ్చిత్తం తదా మాధవ॥

ఉ॥ జలధి స్వ[illegible]నతీతు నాభికమల స్థానంబున న్బ్రహ్మజా
లోలి నిర్మించి[illegible]దంతరాత్మవగుచున్ స్థూలప్రపంచస్థితిన్
గలుగం[illegible] సృష్టినైపుణియు. నే కచ్ఛ్రతనేత్రత్వమున్
గలుషం బొందగఁ జేయు[illegible]మది వినక్క గ[illegible]దు చారిత్రముల్.

9. అడిమైమూర్త్యయిరందవారం.

శ్లో॥ మాచిత్వా చరణత్రయీమితధరామాత్రిం పురా త్వం బలిం
స్వస్థానస్థితపవ వాద్ధిఁ[illegible]సుధాకాశా స్మమ[illegible]ధేతి యత్।
తద్విష్ణై స్సముదీరితం త్రివిధం సంప్రాప్య మన్మానసం
లీనం త్వద్విషయే భవత్యఘురతం స్సంప్రాప్య యాంతే కదా॥

ఉ. వామనవేషధారివయి • వంచన సేయ బలి న్స్వదత్తమౌ
భూమిని వేడి లోకములమూఁడిటిఁ గొల్చిన నీమహత్త్వమున్
వేమరు చెప్పఁగా వినెడు • వేళ ద్రవించు మదీయమానసం
బో మహితాత్మ నీపదము • నొందుట నాకు లభించు టెన్నఁడో.

10. కూ డి నీ రై క్క దై ం ద వా రు ం.

శ్లో॥ దైతేయాదితిజందనైశ్చ సహిత స్త్వం శ్రీగవాధీశం జవా
దున్మథ్య త్రిదశౌఘమాశుకృపయా సంపాదయిత్వాఽమృతం।
దైత్యాన్వంచయితుం త్వయా విరచితా మాయా మదీయం మనో
విష్ట్వా మాం విశృణాతి భోగిశయన త్వత్ప్రాప్త్యుపాయం వద॥

మ. సుధకై వారినిధి న్సపర్వదనుజ • స్తోమంబుతో ద్రచ్చి యా
సుధఁ గైకొన్న విధంబు నద్ది సురల • స్తోకంబుగాఁ ద్రావి ని
ర్వ్యధులై యుండఁగ రాక్షసాళి కది దు • ష్ప్రాపంబుగాఁ జేయు నీ
యధికాశ్చర్యవిచేష్టితంబులు మదీ • యాత్మన్ గరంగించు ధ
న్యాధిరాట్తల్ప నినున్ లభించు నదుపా • యం బెద్దియో చెప్పవే.

11. నా గ రై మి రై న ం బి రా న్.

శ్లో॥ సర్వేశస్య పదాబ్జమేవ శరణం స్యాత్సర్వథాఽస్మాకమి
త్యాత్మన్యధ్యవసాయ సోఽత్ర కురుకావాసీ శఠారిర్మునిః।
యజ్జగ్రంథ సహస్రముక్తిమధురం తస్మిన్ దశైతాన్పఠ
న్వైకుంఠం సమవాప్య హర్షమతులం ప్రాప్నోతి నిత్యైస్సహ॥

ఉ. నాగశయానుపాదములె • నాకు శరణ్యమటంచు నమ్మి యా
వేగవిహీనుఁడైన శఠ • భిద్గమౌని రచించినట్టి స
ద్వాగమతుల్యమైన పది • వందలపద్యములందు నీపదిన్
రాగమున స్మరింప హరి • రమ్యపదంబు లభింత్రు మానవుల్.

శ్రీ మ తే శ ఠ కో పా య న మః.

పంచమశతకము సమాప్తము.

ఆంధ్రగీర్వాణ శఠకోప సహస్రమందు
పూర్వార్ధము సంపూర్ణము.